
మరవరాని మన చరిత్ర
రూ॥40/-
పేజీలు:40

నవచేతన పబ్లిషింగ్ హౌస్
గిరిప్రసాద్ భవన్, బండ్లగూడ (నాగోల్), హైదరాబాద్-68. ఫోన్: 040-29884453/54
E-mail: navachethanaph@gmail.com
నవచేతన బుక్ హౌస్
బ్యాంక్ స్ట్రీట్(ఆబిడ్స్),హిమాయత్‌నగర్, కొండాపూర్, బండ్లగూడ(నాగోల్)- హైదరాబాద్ హన్మకొండ.



www.prajapaksham.in

# ప్రజాపక్షం

ప్రతి అక్షరం ప్రజల కోసం

PRAJAPAKSHAM


త్యాగాలతో పునీతమైన భారత కమ్యూనిస్టు పార్టీ
‘తెలంగాణ తల్లి’ పరిణామక్రమం
‘జమిలి’ రాజ్యాంగానికి గొడ్డలిపెట్టు
లోపలి పేజీల్లో


సంపుటి 08, సంచిక: 19 | ఆదివారం | 15-12-2024 | మహబూబ్‌నగర్ Published from: Mahabubnagar, Hyderabad, Khammam, Karimnagar పేజీలు: 12 | వెల రూ. 5.00


## సావర్కర్ రాజ్యాంగాన్ని విమర్శిస్తే
# బిజెపి కాపాడుతుందా?

రాజ్యాంగంపై చర్చ సందర్భంగా లోక్‌సభలో నిలదీసిన రాహుల్ గాంధీ



ఇప్పుడు బిజెపి నాయకులు రాజ్యాంగాన్ని రక్షిస్తామని చెబుతున్నారు. చాలా బాగుంది, కానీ నేను మిమ్మల్ని ఒక ప్రశ్న అడగదలచుకు న్నాను, మీరు మీ సర్వోన్నత నాయకుడు సావర్కర్ చెప్పిన మాటలకు కట్టుబడి ఉంటారా? కానీ మరి మీరు ఇప్పుడు అందుకు భిన్నంగా రాజ్యాంగాన్ని రక్షి స్తామని చెబుతున్నారు, అంటే సావర్కర్‌ను మీరు ఎగతాళి చేస్తున్నారా? ఆయనను అపఖ్యాతిపాలు చేస్తున్నారా?
– రాహుల్‌గాంధీ

**న్యూఢిల్లీ :** రాజ్యాంగాన్ని రక్షిస్తామని చెబుతున్న బిజెపి తమ నాయకుడైన హిందుత్వ సిద్ధాంతకర్త వి.డి.సావర్కర్‌ను ఎగతాళిచేస్తూ ఆయనను అప్రదిష్టపాలు చేస్తోందని లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్‌గాంధీ అన్నారు. హిందుత్వ సిద్ధాంతకర్త వి.డి.సావర్కర్ భారత రాజ్యాంగాన్ని వ్యతిరేకించారని, రాజ్యాంగాన్ని విమర్శించారనీ, వారి సిద్ధాంతకర్తే రాజ్యాంగాన్ని విమర్శించినప్పుడు బిజెపి నాయకులు రాజ్యాంగాన్ని రక్షిస్తామని ఎలా చెబుతారని ఎద్దేవా చేశారు. 75 సంవత్సరాల భారత రాజ్యాంగ ప్రస్థానంపై పార్లమెంటులో చర్చ సందర్భంగా రెండోరోజు శనివారం నాడు రాహుల్‌గాంధీ రాజ్యాంగంపై చర్చలో పాల్గొన్నారు. “రాజ్యాంగంలో భారతీయుల గురించి ఎక్కడా లేదు, అది భారత్‌కు సంబంధించింది కాదు” అని బిజెపి సర్వోన్నత నాయకుడు వి.డి.సావర్కర్ విమర్శించారని, మరి అలాంటప్పుడు రాజ్యాంగాన్ని పరిరక్షిస్తామని బిజెపి పాలకులు ఎలా చెప్పగలరని రాహుల్‌గాంధీ ప్రశ్నించారు. “బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ రెండూ మనుస్మృతికి మద్దతు ఇస్తాయి, కానీ భారతదేశం మాత్రం భారత రాజ్యాంగం ప్రకారం నడుస్తుంది” అని రాహుల్‌గాంధీ గుర్తుచేశారు. ఈ సందర్భంగా ఆయన మహాభారతంలో ఉన్న ఏకలవ్యుడి కథను ప్రస్తావించారు. అర్జునుడి శస్త్రవిద్యాధిపత్యాన్ని రక్షించేందుకు, అతడిని కాపాడేందుకు గురువు ద్రోణాచార్యుడు గురుదక్షిణగా ఏకలవ్యుణ్ణి బొటనవ్రేలు కోసి ఇమ్మని అడిగిన కథను రాహుల్‌గాంధీ సభలో ఉటంకిస్తూ, ఆ కథలో తరహాలోనే కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అందరి నైపుణ్యాన్ని హరించి ఒక్కరికే అన్నీ కట్టబెట్టాలని చూస్తోందని విమర్శించారు. దేశంలో జీవన ప్రమాణాలను, దేశ యువత నైపుణ్యాన్ని ఏకలవ్యుడి బొటనవ్రేలుతో పోల్చి ప్రభుత్వ చర్యలను ఎండగట్టారు. ద్రోణాచార్యుడు ఏకలవ్యుడి బొటనవ్రేలిని కోసి బలితీసుకున్నట్లే ఈ ప్రభుత్వం దేశ నైపుణ్యం అనే బొటనవ్రేలును బలి తీసుకోవాలని చూస్తోందని విమర్శించారు. ఈ దేశంలో ఆస్తులను అదానీకి కట్టబెట్టడం అంటే దేశంలో ఉన్న చిన్న, పెద్ద పరిశ్రమలు, వ్యాపారవేత్తల తరువాయి 2లో

## నెహ్రూ–గాంధీ కుటుంబం
# రాజ్యాంగానికి తూట్లు!

రాజ్యాంగంపై చర్చకు సమాధానమిస్తూ కాంగ్రెస్‌పై ప్రధాని మోదీ విమర్శలు

కాంగ్రెస్ నాయకత్వానగల యుపిఎ ప్రభుత్వం అధికారంలో ఉండగా ఒక దురంహంకారంగల వ్యక్తి మంత్రివర్గ నిర్ణయం రాసి ఉన్న కాగితాన్ని చించిపారేశారు. ఆనాడు యుపిఎ ప్రభుత్వంలో మన్‌మోహన్‌సింగ్ ప్రధానమంత్రి బాధ్యతల్లో ఉన్నారు. యుపిఎ పరిపాలనాకాలంలో సోనియాగాంధీ నాయకత్వానగల జాతీయ సలహా మండలి మంత్రివర్గకంటే అత్యున్నతస్థానంలో ఉండి శాసించింది.
– నరేంద్రమోదీ



### గుజరాత్ సిఎంగా ఉన్నప్పుడు రాజ్యాంగాన్ని ఏనుగు అంబారీపై ఊరేగించానని వ్యాఖ్య

**న్యూఢిల్లీ:** రాజ్యాంగాన్ని తమ ప్రభుత్వం పటిష్టపరిస్తే, కాంగ్రెస్‌పార్టీ పదే పదే రాజ్యాంగానికి తూట్లు పొడిచిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ విమర్శించారు. దేశ భిన్నత్వంలో కాంగ్రెస్‌పాలన విషబీజాలు నాటిందని అన్నారు. “75 సంవత్సరాల రాజ్యాంగ ప్రస్థానం”పై లోక్‌సభలో రెండు రోజులపాటు జరిగిన చర్చకు శనివారం సాయంత్రం నరేంద్రమోదీ సమాధానం చెప్పారు. 75 సంవత్సరాలక్రితం నవంబరు 26న రాజ్యాంగానికి ఆమోదముద్ర పడింది. తర్వాత రెండు నెలలకు అమలులోకి వచ్చింది. 75వ రాజ్యాంగ వార్షికోత్సవం సందర్భంగా చర్చను ముగిస్తూ మోదీ కాంగ్రెస్‌పార్టీ పరిపాలనను విమర్శించారు. బిజెపి సారథ్యంలోని ఎన్‌డిఎ కూటమి 2014లో అధికారం చేపట్టినప్పటినుండీ భారతదేశాన్ని పటిష్టంచేసి, ఐక్యంగా ఉంచాలనే రాజ్యాంగ దార్శనిక లక్ష్యంతో ప్రభుత్వ విధానాలు, నిర్ణయాలు తీసుకుందనీ, కానీ అధికారం రుచి మరిగిన కాంగ్రెస్ పార్టీ మాత్రం పదే పదే రాజ్యాంగానికి తూట్లు పొడిచిందని విమర్శించారు. గతకాలపు కాంగ్రెస్ ప్రభుత్వాల పనితీరును మోదీ నిశితంగా విమర్శించారు. భారతదేశ వైవిధ్యంలో, భిన్నత్వంలో కాంగ్రెస్‌పార్టీ పరిపాలన విషబీజాలు నాటిందని, దేశంలో ఉన్న వైరుధ్యాలను మరింత తీవ్రతరం చేసి, ఐక్యతకు నష్టం కలిగించిందని ఆరోపించారు. భారత రాజ్యాంగానికి తూట్లు పొడిచేందుకు నెహ్రూ–గాంధీ కుటుంబం మడమతిప్పని కృషి చేసిందన్నారు. “ఈ కుటుంబం రాజ్యాంగాన్ని ప్రతిస్థాయిలోనూ సవాలు చేసింది, 55 సంవత్సరాలపాటు ఆ కుటుంబం నుండే ఎవరో ఒకరు అధికారంలో కొనసాగి దేశాన్ని పాలించారు. ఆ కుటుంబం అధికారం రుచి మరిగింది, పదే పదే రాజ్యాంగానికి తూట్లు పొడిచింది” అంటూ ప్రధానమంత్రుల హోదాలో జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ తీసుకున్న అనేక నిర్ణయాలను ఈ సందర్భంగా మోదీ ఉటంకించారు. వాని తర్వాత తరం వారు కూడా అదే బాటలో పయనిస్తున్నారు, అదే ఆట ఆడుతున్నారు అని తరువాయి 2లో

## రేపు లోక్‌సభ ముందు
# ‘ఒకే దేశం-ఒకే ఎన్నిక’ బిల్లు

129వ రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టనున్న కేంద్ర న్యాయశాఖ మంత్రి



**న్యూఢిల్లీ :** ఒకే దేశ ంఒకే ఎన్నిక (ఒఎన్‌ఒఇ) ప్రణాళిక అమలుకు ప్రతిపాదిత రాజ్యాంగ సవరణ బిల్లు సోమవారం (డిసెంబరు 16) లోక్‌సభ ముందుకు రానుంది. ఈ ప్రతిపాదిత బిల్లు ప్రకారం ఎన్నికలు ఖరీదైనవి, ఎక్కువ సమయం తీసుకునేవిగా మారిన నేపథ్యంలో వివిధ కారణాలతో ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించడం అనివార్యమైంది. సోమవారం లోక్‌సభలో ప్రవేశపెట్టడానికి జాబితా చేయబడిన రాజ్యాంగ సవరణ బిల్లు ప్రకారం ఎన్నికలకు కట్టుబడి దేశంలోని అనేక ప్రాంతాలలో మోడల్ ప్రవర్తనానియమావళిని అమలు చేయడం వల్ల మొత్తం అభివృద్ధి కార్యక్రమాలు నిలిచిపోయి, సాధారణ ప్రజా జీవనానికి అంతరాయం ఏర్పడుతోంది. తరచూ పోల్‌కోడ్ విధింపు సేవల పనితీరుపై ప్రభావం చూపుతున్నది. ఎన్నికల విధుల కోసం , సుదీర్ఘకాలం పాటు మోహరించడం కోసం వారి కీలక కార్యకలాపాల మానవ శక్తి తరువాయి 2లో

# గ్రూప్– 2కు సర్వం సిద్ధం

- అభ్యర్థులు అరగంట ముందే పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలి
- బయోమెట్రిక్ హాజరు తప్పనిసరి



ప్రజాపక్షం/హైదరాబాద్

‘గ్రూప్ 2’ పరీక్షలకు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిజిపిఎస్‌సి) సర్వం సిద్ధం చేసింది.ఈ నెల 15,16న పరీక్షలను నిర్వహించేందుకు పటిష్టమైన ఏర్పాట్లు పూర్తి చేసింది. అరగంట ముందే పరీక్ష కేంద్రాలకు అభ్యర్థులు చేరుకోవాలని,ఆ తర్వాత వచ్చే అభ్యర్థులకు పరీక్ష కేంద్రంలో అనుమతించబోమని టిజిపిఎస్‌సి స్పష్టం చేసింది.అభ్యర్థులకు బయోమెట్రిక్ హాజరును తప్పనిసరి చేసింది. ఒక వేళ బయోమెట్రిక్ హాజరు వేయని అభ్యర్థుల పరీక్ష పేపర్లను పరిగణనలోకి తీసుకోబోమని వెల్లడించింది. 15న (ఆదివారం ) ఉదయం10 గంటల నుంచి మధ్యాహ్నం 12: 30 గంటల వరకు పేపర్1, మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ 2 పరీక్ష జరగనుంది. ఆ మరుసటి 16వ తేదీన (సోమవారం) ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12: 30 గంటల వరకు పేపర్ 3,మధ్యాహ్నం 3 గంటల నుంచి 5:30 గంటల వరకు పేపర్ 4 పరీక్ష తరువాయి 2లో


## విద్యార్థులపై పెట్టేది
# ఖర్చుకాదు.. పెట్టుబడి

- గురుకుల విద్యార్థులకు సరికొత్త డైట్‌ప్లాన్
- ప్రతినెలా 10న గ్రీన్‌చానల్ ద్వారా గురుకులాలు, హాస్టల్ బకాయిల చెల్లింపు
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన
- రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ, గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో కామన్ డైట్ మెనూ ఆవిష్కరణ



ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి

విద్యార్థుల మీద ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు.. ఓ పెట్టుబడి మాత్రమే అని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిలుకూరులో స్కూళ్లు, హాస్టల్స్ లలో కామన్ డైట్‌ను ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, గురుకుల విద్య సెక్రటరీ శ్రీధర్ , మహిళా చైర్మన్ శోభారాణి, కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్‌లతో కలిసి సిఎం రేవంత్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ గురుకులాల్లో విద్యార్థులకు సరికొత్త డైట్ ప్లాన్ అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటివరకు ప్రైవేట్ స్కూల్స్‌లో చదివితేనే విద్యార్థులు రాణిస్తారనే అపోహ ఉండేదని, సంక్షేమ హాస్టల్స్‌లోని విద్యార్థుల్లో విశ్వాసం పెంచేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. భారత మాజీ ప్రధాని పివి నరసింహారావు తొలిసారి తరువాయి 12లో



## రైతుల ‘ఢిల్లీ చలో’
# మళ్లీ భగ్నం

- శంభు సరిహద్దు వద్ద 101మంది రైతుల పాదయాత్ర జాతాను అడ్డుకున్న పోలీసులు
- నిరసనతెలుపుతున్న రైతులపై హర్యానా భద్రతా సిబ్బంది భాష్పవాయు గోళాలు, నీటి ఫిరంగులు ప్రయోగం
- ఢిల్లీ పాదయాత్ర వాయిదా



**చండీగఢ్ :** తమది రైతు వ్యతిరేక ప్రభుత్వం అంటూ కేంద్రం, హర్యానా ప్రభుత్వాలు మరోసారి నిరూపించాయి. కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి)కు న్యాయమైన హామీ సహా పలు డిమాండ్లను పరిష్కరించాలంటూ దీర్ఘకాలంగా పోరాటం చేస్తున్న రైతులు మరోసారి చేపట్టిన ‘ఢిల్లీ చలో’ మార్చ్ పంజాబ్, హర్యానా రాష్ట్రాల శంభు సరిహద్దు ప్రాంతంవద్ద తీవ్ర ఉద్రిక్తంగా మారింది. శంభు నిరసన ప్రదేశం నుండి శనివారం మధ్యాహ్నం 12గంటల తర్వాత దేశరాజధాని ఢిల్లీకి తిరిగి పాదయాత్రను ప్రారంభించిన 101మందితో కూడిన రైతుల జాతా (సమూహం) మార్చ్ హర్యానా భద్రతా సిబ్బంది ఏర్పాటు చేసిన బారికేడ్ల వద్దకు చేరుకుంది. దీంతో నిరసనకారుల బృందాన్ని చెదరగొట్టడానికి భద్రతా బలగాలు వారిపైకి భాష్పవాయుగోళాలను, నీటి ఫిరంగులను ప్రయోగించాయి. అ సమయంలో శంభు సరిహద్దు ప్రాంతంలో భయానక వాతావరణం నెలకొంది. ఈ సంఘటనలో కొంతమంది రైతులు గాయపడ్డారు. వారిని అక్కడే ఉంచిన అంబులెన్స్‌లలో సమీప ప్రాంతాలలోని ఆసుపత్రులకు తరలించారు. పంటలకు కనీస మద్దతు ధరకు న్యాయపరమైన హామీతో పాటు పలు డిమాండ్ల కోసం రైతులు కేంద్రంపై ఒత్తిడి చేస్తున్న విషయం తెలిసిందే. కాగా నిరసన తెలుపుతున్న రైతులు తీవ్రంగా గాయపడటంతో ఈ కార్యక్రమాన్ని మరోసారికి వాయిదా వేసుకున్నారు. అంతకుముందు అంబాలా డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ పార్థ్ గుప్తా, అంబాలా పోలీస్ సూపరింటెండెంట్ ఎస్ఎస్.బోరియా దేశరాజధానికి వెళ్లడానికి ఢిల్లీ నుండి అనుమతి పొందాలని నిరసన తెలుపుతున్న రైతులను ఒప్పించడానికి అరగంట సమయానికి పైగా వారితో చర్చలు జరిపారు. పోలీస్ ఉన్నతాధికారుల తరువాయి 12లో

# అపస్మారక స్థితిలో శ్రీతేజ్

ప్రజాపక్షం/హైదరాబాద్



సంధ్య థియేటర్ లో జరిగిన తొక్కిసలాటలో చనిపోయిన రేవతి కుమారుడు శ్రీతేజ్.. అదే రోజు తల్లితోపాటు తొక్కిసలాటలో చిక్కుకుపోయి ఆసుపత్రి పాలై ప్రస్తుతం కిమ్స్ ఆసుపత్రిలో మృత్యువుతో పోరాడుతున్నాడు. అల్లు అర్జున్ అభిమాని శ్రీతేజ్ కోరిక మేరకు పుష్ప–2 సినిమా చూసేందుకు సంధ్య థియేటర్‌కు వెళ్ళారు. తొక్కిసలాటలో రేవతి మృతి చెందిన విషయం తెలిసిందే. ఆమె కుమారుడు శ్రీతేజ్ కూడా తీవ్రంగా గాయపడ్డాడు. ప్రస్తుతం అపస్మారక స్థితిలో ఉన్న శ్రీతేజ్‌కు తన తల్లి మృతి చెందిన విషయం ఇంతవరకు తెలియదు.

జైలునుంచి అల్లు అర్జున్ విడుదల 03

## సహకార బ్యాంకుల బలోపేతానికి
# ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలి

ప్రజాపక్షం/హైదరాబాద్




- ప్రభుత్వ శాఖలకు చెందిన నిధులను కొంత శాతం సహకార బ్యాంకులలో డిపాజిట్ చేసి కార్యకలాపాలు నిర్వహించాలి
- తెలంగాణ సహకార సెంట్రల్ బ్యాంక్ ఉద్యోగుల 4వ మహాసభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు
- రాజకీయాలకు అతీతంగా సహకార బ్యాంకింగ్ వ్యవస్థను మరింత బలోపేతం చేసుకోవాలని వక్తల ఉద్భోద

వ్యవసాయ రంగానికి, రైతుకు, ప్రభుత్వానికి వారధిగా ఉన్న సహకార బ్యాంకుల బలోపేతం కోసం ప్రభుత్వం తగిన నిర్ణయాలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎం ఎల్ ఎ కూనంనేని సాంబశివరావు కోరారు. వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన నిధులలో కొంత శాతం తప్పకుండా సహకార బ్యాంకులలో డిపాజిట్ చేసి కార్యకలాపాలు నిర్వహించడం ద్వారా సహకార బ్యాంకులు ఆర్థికంగా ఎదగడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. సహకార బ్యాంకుల ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని, ఇందు కోసం ఉద్యోగులు చేసే పోరాటాలకు సిపిఐ అండగా ఉంటుందని ఆయన అన్నారు. హైదరాబాద్ మ్యాడం అంజయ్యభవన్‌లో శనివారం జరిగిన తెలంగాణ సహకార తరువాయి 12లో

# అద్వానీకి అస్వస్థత



**న్యూఢిల్లీ :** బిజెపి అగ్రనేత, మాజీ ఉప ప్రధాని ఎల్‌కె అద్వానీ అస్వస్థతకు గురయ్యారు. చికిత్స నిమిత్తం ఆయనను ఢిల్లీలోని అపోలో ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఆయన వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. అద్వానీ ఆరోగ్యం క్షీణించడంతో రెండు రోజుల క్రితమే ఆయన్ను ఆసుపత్రిలో చేర్పించినట్లు సన్నిహిత వర్గాలు వెల్లడించాయి. 97 ఏళ్ల వయసులో ఉన్న ఆయన వృద్ధాప్య సమస్యలతో బాధ పడుతున్నారు. ఈ ఏడాది ఆగస్టులో కూడా అపోలోలో చికిత్స తీసుకున్నారు. 1927 నవంబరు 8న అవిభక్త భారత్‌లోని కరాచీ (ప్రస్తుతం పాకిస్థాన్‌లో ఉంది)లో జన్మించిన అద్వానీ సుదీర్ఘకాలం బిజెపిలో పనిచేసి వివిధ హోదాల్లో సేవలందించారు. ఈ ఏడాది కేంద్ర ప్రభుత్వం ఆయనను దేశ అత్యున్నత పౌర పురస్కారం భారతరత్నతో సత్కరించింది.

# 'జమిలి' రాజ్యాంగానికి గొడ్డలి పెట్టు

**● ఒకే దేశం ఒకే ఎన్నికతో రాష్ట్రాల్లో పరిపాలన కుదేలు అవుతుంది ● ఎన్నిక హామీల అమలులో ప్రభుత్వం విఫలం చెందింది ● సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి**



**ప్రజాపక్షం/ హుస్నాబాద్ :** దేశంలో జమిలి ఎన్నికలు జరపాలని అనుకోవడం భారతరాజ్యాంగానికి గొడ్డలి పెట్టులాంటిదని, ఒకే దేశం ఒకే ఎన్నికలతో రాష్ట్రాల్లో పరిపాలన కుదేలు అవుతుందని భారతక మ్యూనిస్టుపార్టీ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ సింగిరెడ్డి అమరుల భవనంలో జిల్లా కార్యదర్శి మంద పవన్‌తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చాడ వెంకటరెడ్డి మాట్లాడారు. ఒకే దేశంలో ఒకే ఎన్నిక అనే నినాదం కారణంగా దేశంలో నియంతృత్వ పాలన కొనసాగుతుందని అయన అన్నారు. దేశంలో వివిధ రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలకు ఆయా రాష్ట్రలకు సంబందించి నైతిక హక్కులకు భంగం కలిగే ప్రమాదం ఉందన్నారు. ఈ లాంటి జమిలి ఎన్నిలను సిపిఐ పార్టీ వ్యతిరేకిస్తుందని చాడ వెంకటరెడ్డి తెలిపారు. ప్రధాని తన నియంతృత్వ పాలనతో దేశంలోని సంపదను సంపన్నులకు దోచిపెడుతు పేదలకు అన్యాయం చేస్తుందని అరోపించారు. ఇలాంటి ఎన్నికలకు సిపిఐ పార్టీ పూర్తిగా వామపక్ష ప్రజాతంత్ర శక్తులతో కలిసి ఐఖ్యంగా పోరాడేందుకు ముందుంటుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్న ఎన్నిక ముందు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలం చెందిందని అరోపించారు. ఏడాది గడిచిన ఇంతవరకు రైతు రుణమాఫీ చేయడంలో ఏఒ సాకులు చెబుతూ దాటవేస్తుందని అరోపించారు. అలాగే రైతు బంధు ఇంతవరకు వేయలేదన్నారు. గత ప్రభుత్వం ఇవ్వకుండ పెండింగ్ పెట్టిన ఆశవర్కర్ల వేతనాలు, అంగన్‌వాడీ వర్కర్ల వేతనాలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు ఉపకారవేతనాలను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కొరారు. రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో పేదల కు అన్యాయం జరిగితే ప్రజల పక్షనా పోరాటం చేసేందకు సిపిఐ ఎప్పుడు ముందు ఉంటుందన్నారు.

**సిపిఐ 100 ఏళ్ల పండగను ఊరురా ఘనంగా నిర్వహించాలి : మంద పవన్**

భారత కమ్యూనిస్టు పార్టీ అవిర్భంవించి వంద ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా 26 తేదీన జిల్లా అంతట ఊరురా సిపిఐ పార్టీ అధ్వర్యంలో పండుగ వాతవరణంలో వేడుకలను ఘనంగా నిర్వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శనివారం సిపిఐ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు పర్యట జరిపి రైతులు, కూలీల సమస్యలను తెలుసుకుంటుందని అన్నారు. తొలుత 19న బెజ్జంకి మండలంలోని ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఇథనాల్ కర్మాగారం ఏర్పటుకు వ్యతిరేకంగా రైతులతో కలిసి ధర్న నిర్వహించి, సమావేశం ఏర్పటు చేసి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటందని అలాగే 28వ తేదిన అక్కన్న పేట మండలం గౌరరవ్లెలి ప్రాజెక్టు భూ నిర్వాసితులతో బాధితులతో కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటుందని వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేసున్న ఇందిర్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికలో నిజమైన పేదలకు న్యాయం జరిగే విధంగా మన పార్టీ వైపున పేదలకు అందరికి ఇళ్లు వచ్చె విధంగాకృషి చేయాలని, అలాగే రాబోవు స్థానిక ఎన్నికల కోసం ప్రతి ఒక్కరు సంసిద్ధులుగా ఉండాలని పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు.

# కురుమ భవనం విద్యకు వేదికవ్వాలి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన

రంగారెడ్డి జిల్లా కోకాపేటలో దొడ్డి కొమురయ్య విద్యార్థి వసతి, ట్రస్ట్‌భవనం ప్రారంభోత్సవం



**ప్రజాపక్షం/రంగారెడ్డి ప్రతినిధి/నార్సింగి:** సామాజిక న్యాయం జరగాలంటే ఇచ్చిన టికెట్ స్థానంలోని అభ్యర్థులను గెలిపించుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని కోకాపేటలో నూతనంగా నిర్మించిన దొడ్డి కొమురయ్య కురుమ విద్యార్థి వసతి, ట్రస్ట్ భవనంను హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ప్రభుత్వం చీఫ్ విఫ్ బీర్ల ఐలయ్య, ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం,స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, సామాజికవేత్త, ప్రొఫసర్ కంచె ఐలయ్యలతో కలిసి సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ భవన్‌కు పేరు పెట్టుకున్న అదే సామాజిక వర్గానికి చెందిన దొడ్డి కొమురయ్య గొప్ప పోరాటం యోధుడని తెలిపారు. నాడు వెట్టి చాకిరి విముక్తి కోసం, పీడిత, తాడిత, రైతుల విముక్తి కోసం నిజాం నవాబు( రజాకార్లకు), దొరల ఆధిపత్యానికి వ్యతిరేకంగా జరిగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని దొడ్డి కొమురయ్య ముందుండి నడిపించారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తు చేశారు.ఈ కురుమ భవనం విద్యకు వేదిక కావాలని, దొడ్డి కొమురయ్య పేరును శాశ్వతంగా నిలిచిపోయేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. సామాజిక న్యాయంలో భాగంగా గత శాసనసభ ఎన్నికల్లో కురుమలకు, యాదవులకు రెండేసి చొప్పున ఎంఎల్‌ఏ సీట్లు ఇచ్చాం. వారిలో ఆలేరు నుండి బీర్ల ఐలయ్యను గెలిపించుకోగా, గద్వాల నుండి మాత్రం స్వల్ప మెజార్టీతో ఓడిపోవడం జరిగిందన్నారు. టికెట్లు ఇచ్చిన అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన బాధ్యత మీపైనే ఉంది. గెలవకపోతే టికెట్లు ఎందుకు ఇచ్చారని ప్రశ్నలు వస్తాయి అని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

**98 శాతం కులగణన**

దేశానికే ఆదర్శంగా కులగణన చేపడుతున్నాం. 98 శాతం కులగణన ఇప్పటికి పూర్తయిందని చెప్పారు. తెలంగాణ తల్లి మన అమ్మకు, అక్కకు ప్రతిరూపం" అని సిఎం అన్నారు. కంచె ఐలయ్య చెప్పినట్లు జమీందార్ల తెలంగాణ తల్లి కాదు.. బహుజనుల తెలంగాణ తల్లిని మనం తెచ్చుకున్నాం. ఆ తెలంగాణ తల్లి మన తల్లుల ప్రతిరూపం.. బిడ్డలు అభివృద్ధి పథం వైపు నడవాలనే ఆశీర్వదించే తల్లిని మనం ప్రతిష్టించుకున్నాం. కులగణనలో తెలంగాణ దేశానికే ఆదర్శం నిలుస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో షాద్నగర్ ఎంఎల్‌ఏ వీర్లపల్లి శంకర్,కురుమ సంఘం నాయకులు కొత్త కురుమ శివకుమార్,మల్లేశం,నాయకులు,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలోనే హాస్టల్ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు : భట్టి



**ప్రజాపక్షం/ బోనకల్ :** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా తెలంగాణలో ప్రజాపాలన అందిస్తున్న కాంగ్రెస్ పాలనలోనే హాస్టల్ విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పించటం జరుగుతుందని తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి అన్నారు. బోనకల్ మండల పర్యటనలో భాగంగా మండలంలోని హాస్టల్స్‌ను సందర్శించి విద్యార్థులకు అందుతున్న సదుపాయాలను అడిగి తెలుసుకుని విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. అనంతరం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలో ఉండి గురుకుల పాఠశాలలు, ప్రభుత్వ హాస్టల్స్ విద్యార్థుల వసతులు డైట్ చార్జిల పెంపు గురించి పట్టించుకోని గత బిఆర్ఎస్ పాలకులు ఇప్పుడు హాస్టల్స్ బాగోలేవని, భోజనం సరిగా లేదని మాట్లాడటం సిగ్గుచేటన్నారు. డైట్ చార్జీలు పెంచితే పౌష్టికాహారం తినడం వల్ల విద్యార్థులు ఆరోగ్యంగా ఉండేవారని ఆ పరిస్థితి లేకుండా చేసిందని గత బిఆర్ఎస్ పాలకులేనని అన్నారు. గత పది సంవత్సరాలుగా డిఎస్‌సి నోటిఫికేషన్ వేయకుండా విద్యావ్యవస్థను అస్తవ్యస్తంగా చేశారని ఆరోపించారు. ప్రజా ప్ర భుత్వం అధికారంలోకి రాగానే డిఎస్‌సి నోటిఫికేషన్ వేసి 11వేల మంది ఉపాధ్యాయులను నియామకం చేశామని, మరో 6వేల మంది ఉపాధ్యాయులను భర్తీ చేయడానికి త్వరలోనే డిఎస్‌సి నోటిఫికేషన్ వేస్తామన్నారు. 56వేల మంది ఉద్యోగ నియామక పత్రాలు అందించిన ఘనత ప్రజా ప్రభుత్వానిదేనన్నారు. ప్ర జా ప్రభుత్వ అమలు చేస్తున్న కొత్త మెనూ ప్రకారమే విద్యార్థులకు నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను అందించాలని, నాణ్యత లోపిస్తే ఉపేక్షించేది లేదన్నారు.

# విద్యార్థులకు పౌష్టికాహారం అందించేలా కామన్ డైట్

విద్యార్థులతో కలిసి మంత్రి సీతక్క సహపంక్తి భోజనం



**ప్రజాపక్షం/నిర్మల్ ప్రతినిధి :** రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థులకు పౌష్టికాహారం అందించే దిశగా ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని ప్రారంభించిందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి,మహిళా,శిశు సంక్షేమ శాఖ,ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.శనివారం డైట్,కాస్మోటిక్స్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎమ్మెల్సీ దండే విటల్,శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ లతో కలిసి మంత్రి పాల్గొని, విద్యార్థులతో సహపంక్తి భోజనం చేశారు. పాఠశాలలోని స్టోర్ రూంను సందర్శించి, కూరగాయలు, సరుకులు, ఆహార పదార్థాలను పరిశీలించారు. సన్నబియ్యం, విజయ డెయిరీ పాల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు ప్రభుత్వ పరంగా ఉచితంగా అందిస్తున్న యూనిఫామ్‌లు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు పరిశీలించి మంత్రి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మంత్రి మాట్లాడుతూ, చక్కగా చదువుకుని భవిష్యత్తులో ఉన్నత స్థానాలలో నిలవాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని, ఉన్నత లక్ష్యాల దిశగా ముందుకు సాగాలన్నారు. అన్ని సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్సియల్ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించేందుకు వీలుగా ప్రభుత్వం కామన్ డైట్ ప్లాన్‌ను ప్రారంభించిందని తెలిపారు. పిల్లలకు పోషకాలతో కూడిన బలవర్ధక ఆహారం అందాలని, వారు మరింత మెరుగైన విద్యను అభ్యసించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యమని అన్నారు. ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు.తల్లిదండ్రులు,కుటుంబ సభ్యులకు దూరంగా ఉంటున్నామనే భావనను దరి చేరనివ్వకుండా ఏకాగ్రతతో చదువుకుని జీవితంలో స్థిరపడడం ద్వారా కన్నవారి కలలు నిజం చేయాలని,గురువులకు మంచి పేరు తేవాలని హితవు పలికారు.జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచిందని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు,రెసిడెన్షియల్ పాఠశాలలను ఇక నుండి అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేస్తారని కొత్త డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారు...?పరిశుభ్రతను పాటిస్తూ నాణ్యమైన ఆహార పదార్థాలు వినియోగిస్తున్నారా లేదా అన్నది పరిశీలిస్తారని అన్నారు.అనంతరం కడెం మండలం గంగాపూర్ వాగుపై 22 కోట్ల 15 లక్షలతో నూతనంగా నిర్మించనున్న వంతెన నిర్మాణానికి జిల్లా కలెక్టర్,ఎమ్మెల్సీ,ఎమ్మెల్యేలతో కలిసి మంత్రి శంకు స్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజలను ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ.. వంతెన నిర్మాణానికి దశాబ్ద కాలంగా ఎదురుచూసిన గిరిజన ప్రజల కలను ప్రజా ప్రభుత్వం సహకారం చేసిందని అన్నారు. మారుమూల గ్రామాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ,అభివృద్ధి పథకాలను అర్హులైన లబ్దిదారులు సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రత్న కళ్యాణి,డిఆర్డీఓ విజయలక్ష్మి ,వివిధ శాఖల అధికారులు,ప్రజాప్రతినిధులు,ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల భవిష్యత్తు ప్రభుత్వ బాధ్యత



ఎంజెపిలో డైట్ మెనూ ప్రారంభించిన మంత్రులు దామోదర, దుద్దిల్ల

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి ప్రతినిధి/ గణపురం/రేగొండ :** మీ పిల్లల బంగారు భవిష్యత్తు బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని పిల్లలకు పౌష్టికాహారం అందజేయడం కోసం 40 శాతం డైట్ చార్జీలు, 200 శాతం కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగిందని రాష్ట్ర ఐటి ఇండస్ట్రియల్ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహలు అన్నారు. శనివారం భూపాలపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆధ్వర్యంలో విస్తృత పర్యటన చేసి సుమారు 206 కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు గణపురం మండలం మైలారం గుట్టలపై ఎంజెపి బాలికల హాస్టల్ డైట్ మెనూ కార్యక్రమాన్ని మంత్రుల చేతులుగా మీదుగా ప్రారంభించారు. అనంతరం పిల్లల తల్లిదండ్రులతో విద్యార్థులతో కలిసి సహబంతి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యతనిస్తూ సమాంతరంగా ముందుకు వెళుతుందన్నారు. విద్య పరంగా రాష్ట్రంలో ఉన్న అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లలో నాణ్యమైన భోజనం అందించే విధంగా రాష్ట్రవ్యాప్తంగా డైట్ మెనూ కార్యక్రమం ముఖ్యమంత్రి చేతుల మీదుగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్య పరంగా పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని అందజేసి దాంతోపాటు వారి బంగారు భవిష్యత్తు కోసం కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వం విద్యను అందిస్తుందన్నారు. పిల్లలు చక్కగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని వారు ఆకాంక్షించారు. బాగిర్తి పేట క్రాస్ రోడ్డు వద్ద 50 కోట్ల నిధులతో బాగిర్తి పేట కోటాంచ లక్ష్మీనరసింహస్వామి నాలుగు లైన్ల రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పి కిరణ్ ఖరే అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, కాంగ్రెస్ రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, రాష్ట్ర నాయకులు రామ్ నరసింహారెడ్డి, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాశ్ రెడ్డి, స్థానిక నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య

విద్యార్థులతో కలిసి భోజనం చేసిన మంత్రి పొంగులేటి



**ప్రజాపక్షం/తిరుమలాయపాలెం :** పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు తోడ్పడే విధంగా ఇందిరమ్మ ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని అమలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని మహ్మదాపురం గిరిజన గురుకుల బాలుర పాఠశాల, కళాశాలలో శనివారం నిర్వహించిన కామన్ డైట్ మెనూ ప్రారంభ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ప్రభుత్వం పెంచిన మెస్ చార్జీలకు అనుగుణంగా రూపొందించిన కొత్త డైట్ మెనూను జ్యోతి ప్రజ్వలన చేసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, పేద పిల్లలు కూడా ధనికుల పిల్ల ల్లా చదవాలని, ప్రభుత్వానికి అదనంగా సుమారు 500 కోట్ల భారం పడుతున్నప్పటికి,భారంగా భావించకుండా బాధ్యతగా డైట్, కాస్మెటిక్ చార్జీలను పెంచిదన్నారు. గత ప్రభుత్వం పేదవారి పిల్లలను ప ట్టించుకోలేదని, ఇందిరమ్మ రాజ్యంలో హాస్టల్ విద్యార్థులకు డైట్ చార్జీలు నలభై శాతం, కాస్మొటిక్ చార్జీ లు 250 శాతానికి పెంచామని అన్నారు. ప్రతి నియోజకవర్గం లో అన్ని సదుపాయాలతో 150 కోట్ల ఖ ర్చుతో ఇంటిగ్రేటెడ్ ఇంటర్నేషనల్ స్కూల్ నిర్మాణం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. 52 నుంచి 54 ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ నిర్మాణాలకు ఈ సంవత్సరం బడ్జెట్ ద్వారా త్వరలోనే నిర్మాణాలు చేపడతామని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం అభివృద్ధి,సంక్షేమాన్ని రెండు కళ్లలా భావించి ముందుకెళ్తోందని, అంతే కాకుండా విద్య, వైద్యంకి పెద్దపీట వేస్తూ ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం అందిస్తున్నామన్నారు. మంత్రి పొంగులేటి నిర్మాణంలో ఉన్న పాఠశాల భవన పనులను పరిశీలించారు. రూ.5 కోట్లతో జీప్లస్ 3గా నిర్మిస్తున్న పాఠశాల కాంప్లెక్, ప్రిన్సిపాల్, స్టాఫ్ క్వార్టర్స్, సెక్యూరిటీ రూమ్‌ల నిర్మాణాలు చేపడుతున్నట్లు తెలిపారు. నాణ్యతలో రాజీ లేకుండా, అగ్రిమెంట్ సమయంలోగా నిర్మాణం పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ జాయింట్ సెక్రటరీ శ్రీనివాస రెడ్డి, సిఇ శంకర్, డిప్యూటీ డైరెక్టర్ విజయలక్ష్మి, ఇఇ తానాజీ, తహసీల్దార్ రామకృష్ణ, జిల్లా కాంగ్రెస్ నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ,బెల్లం శ్రీనివాస్, కొప్పుల అశోక్, ప్రిన్సిపాల్ వేము భాస్కర్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## అల్లు అర్జున్ విడుదల

**ఆర్డర్ కాపీలు జైలుకు చేరడంతో పూచికత్తు సమర్పించి విడుదలైన నటుడు**

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట.. మహిళ మృతి కేసులో అరెస్టైన టాలీవుడ్ నటుడు అల్లు అర్జున్ శనివారం ఉదయం చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యారు. ఈ కేసులో శుక్రవారం మధ్యాహ్నం అరెస్ట్ అయిన ఆయనకు నాంపల్లి కోర్టు 14 రోజుల రిమాండ్ విధించడంతో చంచల్‌గూడ జైలుకు తరలించారు. ఆ తర్వాత కాసేపటికే రూ.50 వేల పూచీకత్తుతో హైకోర్టు నాలుగు వారాల మధ్యంతర బెయిలు మంజూరు చేసింది. అయితే, కోర్టు ఆర్డర్ కాపీ జైలుకు చేరడం ఆలస్యం కావడంతో అల్లు అర్జున్ రాతంత్రా జైలులోనే ఉండాల్సి వచ్చింది. ఆర్డర్ కాపీలు రాగానే, అప్పటికే ఆయన న్యాయవాదులు సిద్ధం చేసి ఉంచిన ష్యూరిటీ బాండ్లను సమర్పించారు. లాంఛనాలన్నీ పూర్తయ్యాక అల్లు అర్జున్ జైలు నుంచి విడుదలయ్యారు. పుష్ప2 ప్రీమియర్స్ సందర్భంగా హైదరాబాద్ ఆర్‌టిసి క్రాస్ రోడ్‌లో ఉన్న సంధ్య థియేటర్ వద్దకు అల్లు అర్జున్ వచ్చారు. ఈ సందర్భంగా అక్కడ తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ మృతి చెందగా, తీవ్రంగాగా యపడిన ఆమె కుమారుడిని ఆసుపత్రికి తరలించారు. బాలుడు ఇంకా ఆసుపత్రిలోనే చికిత్స పొందుతున్నాడు. ఈ ఘటనలో అల్లు అర్జున్‌లపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసిన కేసులో పోలీసులు అరెస్ట్ చేశారు.



**ఆ ఘటన పూర్తిగా యాక్సిడెంటల్.. బాధిత ఫ్యామిలీకి అండగా ఉంటాం: అల్లు అర్జున్**

జైలు నుంచి విడుదలైన అల్లు అర్జున్ తన ఇంటి వద్ద మీడియాతో మాట్లాడుతూ.. సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన యాక్సిడెంటల్‌గా జరిగిందని చెప్పారు. బాధిత కుటుంబానికి మరో సారి క్షమాపణలు చెప్పడంతో పాటు వారికి అన్ని విధాలా అండగా ఉంటామన్నారు. గడిచిన 20 ఏళ్లలో 30 సార్లు అదే థియేటర్‌కి వెళ్లి సినిమా చూశానని, ఎప్పుడూ ఇలాంటి ఘటన జరగలేదన్నారు. ఒకరు చనిపోవడం దురదృష్టకరం అని, దానికి తాను చింతిస్తున్నానన్నారు. అనుకోకుండా జరిగిన ఈ ఘటనలో తన ప్రమేయం ఏమీ లేదన్నారు. కుటుంబంతో కలిసి థియేటర్లో సినిమా చూస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుందని ఆయన తెలిపారు. త్వరలోనే బాధిత కుటుంబాన్ని కలుస్తానన్నారు. ప్రస్తుతం కేసు కోర్టులో ఉంది.. కనుక దీనిపై మాట్లాడలేనని బన్నీ అన్నారు. ఇక అరెస్ట్ సమయంలో తనకు అండగా నిలిచిన అభిమానులు, మీడియాకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం : పొన్నం



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని హైదరాబాద్ జిల్లా ఇంఛార్జీ మంత్రి పొన్న ప్రభాకర్ అన్నారు. రాష్ట్రంలో గురుకులాల్లో చదువుతున్న దాదాపు 8 లక్షల మంది విద్యార్థులకు బలమైన ఆహారం అందించాలని నిపుణులైన డాక్టర్ల సమక్షంలో డైట్ మెనూ ఏర్పాటు శనివారం హైదరాబాద్ షేక్ పేట సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ బాయ్స్ కళాశాలలో కామన్ డైట్ మెనూ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. అంతకు ముందు మంత్రి సంక్షేమ గురుకుల పాఠశాలలోని లైబ్రరీ సందర్శించి అందులోని పుస్తకాలను, కంప్యూటర్ రూమ్‌ను డిజిటల్ క్లాస్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా విద్యార్థులకు అందిస్తున్న కోర్సులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ, గురుకులాలు, సంక్షేమ వసతి గృహాల్లో చదువుతున్న విద్యార్థులకు బలవర్ధకమైన ఆహారాన్ని అందించాలనే సంకల్పంతో కామన్ డైట్ మెనూ కార్యక్రమాన్ని విద్యార్థుల ప్రయోజనాల దృష్ట్యా రాష్ట్రమంతా కన్నుల పండుగల ప్రారంభించుకున్నామని అన్నారు. గత పాలకుల కారణంగా 10 ఏళ్లుగా నిర్వీర్యమైన విద్యా వ్యవసను గాడిలో పేట్టేందుకు పలు చర్యలు చేపట్టామని తెలిపారు. అదేవిధంగా ఉపాధ్యాయులకు ప్రమోషన్‌లు ఇచ్చి బదిలీలు చేశామని, కొత్తగా ఉపాధ్యాయ నియమకాలు చేపట్టి అధ్యాపక వర్గ అసహనాన్ని తొలగించామన్నారు. హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహాల్లో సానిటేషన్, వెంటిలేషన్, హైజనిక్, రుచికరమైన ఆహారం అందించడంలో ఇది తొలి అడుగు అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి, ఆర్‌డిఒ సాయిరామ్, ఇంచార్జ్ డిడి సోషల్ వెల్ఫేర్ కోటాజీ,ప్రిన్సిపాల్ బాలస్వామి, తదితరులుపాల్గొన్నారు.

# సహకార ఉద్యమంలో రాజీలేని పోరుసాగించిన యోధుడు మానం

అభినందన సభలో ప్రముఖుల ఉద్ఘాటన



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** సహకార ఉద్యమంతో పాటు అనేక కార్మిక పోరాటాల్లో ఎన్నో నిర్భంధాలు, సవాళ్లను దీటుగా ఎదుర్కొంటూ ఏడు దశాబ్దాలపాటు రాజీలేని పోరు సాగించిన యోధుడు మానం ఆంజనేయులు అని పలువురు వక్తలు ప్రశంసించారు. భారత దేశ సహకార రంగంలో నాలుగు దశాబ్దాలపాటు అద్వితీయ సేవలు అందించిన సుప్రసిద్ధ సహకారవేత్త, ఎపి స్టేట్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్స్ అండ్ క్రెడిట్ సొసైటీస్ ఫెడరేషన్ వ్యవస్థాపకులు, నాఫ్ కాబ్ మాజీ ఉపాధ్యక్షులు, మాజీ ఎంఎల్‌ఎ మానం ఆంజనేయులు అభినందన సభ 'ది విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్' ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్ కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డు పిఎన్ఆర్ ఎంపైర్‌లో ఘనంగా నిర్వహించారు. సభకు బ్యాంకు ఛైర్మన్ చలసాని రఘువేంద్రరావు అధ్యక్షత వహించారు. రిటైర్డ్ ఐఎఎస్ అధికారి దాసరి శ్రీనివాసులు, నాఫ్కాబ్ తెలంగాణ ఫెడరేషన్ డైరక్టర్ వేమిరెడ్డి నరశింహారెడ్డి, ది సిటీజన్ కోఆపరేటివ్ సొసైటీ ఛైర్మన్, హైదరాబాద్ పిఆర్‌విపిఎస్ రంగరాజు, ది ఎపి మహేష్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ ఛైర్మన్ రమేష్ కుమార్ బంగ్, విశాలాంధ్ర సంపాదకులు ఆర్.వి.రామారావు, అగ్రసేన్ కోఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ ఛైర్మన్ ప్రమోద్ కుమార్ కేడియు, నవభారత్ కోఆపరేటివ్ బ్యాంకు రిటైర్డ్ ఎండి పొట్లూరి పాండురంగారావు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి, మాజీ ఎంఎల్‌సి పి.జె.చంద్రశేఖర్ రావు, నవచేతన విజ్ఞాన సమితి కార్యదర్శి బిఎస్ఆర్.మోహన్ రెడ్డి, జనరల్ మేనేజర్ ఎన్.మధుకర్, సిపిఐ సీనియర్ నాయకుడు కందిమళ్ల ప్రతాప్ రెడ్డి, శ్రామిక మహిళా ఫోరం కన్వీనర్ పి.ప్రేమ్ పావని, అభినందనసభ కమిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ వి.చంద్రశేఖర్, కార్యదర్శి జె.వి.సత్యనారాయణ మూర్తి పాల్గొన్నారు. దాసరి శ్రీనివాసులు మాట్లాడుతూ సుదీర్ఘకాలం కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్‌గా పని చేసిన ఆంజనేయులు గురించి ఆర్‌బిఐలో కూడా ప్రముఖంగా చెప్పుకున్న సందర్భాలున్నాయని గుర్తు చేశారు. ఆంజనేయులు అనుభవం వృధాగా పోవద్దని, ఆయన జీవితంపై పిహెచ్‌డి చేయాలని సూచించారు. రంగరాజు మాట్లాడుతూ కోఆపరేటివ్ వ్యవస్థలో ఏ సమస్య వచ్చినా ఆంజనేయులు పరిష్కరించేవారన్నారు.ఆర్.వి.రామారావు మాట్లాడుతూ అమిత్‌షాతో కలిసి పనిచేసిన ఆంజనేయులుకు ఆ స్వభావం రాలేదన్నారు. నిరాడంబర జీవితం గడిపారన్నారు. కోటి రూపాయలతో ప్రారంభమైన బ్యాంకు లావాదేవీలను రూ.7675 కోట్లకు పెంచారన్నారు. ఎలాంటి మకిలి అంటకుండా 30 ఏళ్లు పనిచేశారని ప్రశంసించారు. వేమిరెడ్డి నరశింహారెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకారోద్యమానికి మానం ఆంజనేయులు ఒక నిర్వచనమని, సహకారోద్యమ భీష్ముడన్నారు. సహకార రంగంపై, సమస్యలపై పూర్తి అవగాహన కలిగిన నాయకుడని, ఆయన గురించి ఎలాంటి పరిచయం అవసరంలేదన్నారు.చలసాని రాఘవేంద్రరావు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలోని అర్బన్ బ్యాంకులన్నిటినీ ఐక్యం చేస్తూ 1986లో రాష్ట్ర అసోసియేషన్ స్థాపించడం ద్వారా ఆనాడు ప్రభుత్వంపై, ప్రభుత్వాధికారులపై ఒత్తిడి తీసుకొచ్చి సహకార వ్యవస్థలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. 1983లో విశాఖపట్నం కోఆపరేటివ్ బ్యాంక్ ఛైర్మన్‌గా ఎన్నికైన అతి చిన్నదైన ఆ సంస్థ నేడు దక్షిణ భారతదేశంలోనే అతిపెద్ద అర్బన్ బ్యాంకుగా అభివృద్ధి చెందడానిక ఆయన అనుసరించిన వ్యూహాలే కారణమన్నారు. జె.వి. సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ విద్యార్థి, కార్మిక ఉద్యమాలలో ఆంజనేయులు జీవితకాలం మొత్తం సామాన్యుల అభ్యున్నతి కోసం శ్రమించారని అన్నారు. విశాలాంధ్ర సబ్ ఎడిటర్‌గా, రిపోర్టర్‌గా పనిచేశారన్నారు. ఎంఎల్‌ఏగా ప్రజాజీవితంలో అనేక సేవలు అందించారని గుర్తు చేసుకున్నారు.

**ఆర్థిక అసమానతల నివారణకు సహకార వ్యవస్థే పరిష్కారం : మానం ఆంజనేయులు ఉద్ఘాటన**

సహకార బ్యాంకులు సామాన్య ప్రజల జీవన ప్రమాణాల మెరుగుదల కోసం పనిచేయాలని, అలా చేస్తేనే వాటికి సార్థకత ఉంటుందని మానం ఆంజనేయులు అన్నారు. ఈ సమాజంలో మార్పు కోసం సహకారవాదులంతా మరింత చైతన్యంతో కృషిచేయాలని పిలుపునిచ్చారు. ఇది వ్యాపారం కాదని, దీనికి ఒక లక్ష్యం ఉందన్నారు. వ్యత్యాసాలను కొంతైనా తగ్గించాల్సిన బాధ్యత సహకార సంస్థలపై ఉందన్నారు. సోషలిజం, పెట్టుబడిదారీ విధానాల మధ్య సిద్ధాంత ఘర్షణ ఉన్నప్పటికీ, రెండు రకాల భావాలు కలిగిన దేశాలన్నింటిలో కూడా సహకార వ్యవస్థకు చాలా ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ప్రభుత్వాల నుంచి ఆర్థిక సహాయం కావాలని అడిగినా, ఏ రూపంలో తీసుకున్నా సహకార సంస్థలు బతకవని, అలా చేస్తే స్వతంత్రంగా ఉండలేవని మానం ఆంజనేయులు అన్నారు. ఎప్పుడైనా ప్రభుత్వాలు, వాటి ఆర్థిక సహాయంపై ఆధారపడితే కోఆపరేటివ్ వ్యవస్థ మునిగిపోతుందని హెచ్చరించారు.

# క్రీడ షోకేస్

# అంతర్జాతీయ చెస్‌లో భారత్ జైత్రయాత్ర



ఆధునిక చెస్‌లో మొదటి ఎత్తుకు కనీసం 20 విధానాలు ఉన్నాయి. ఒక గేమ్‌లో 10 11 నుంచి 10 123 రకాల ఎత్తులు సాధ్యం. మొదటి సంఖ్యను పదివేల కోట్లుగా పేర్కోవచ్చు. రెండో సంఖ్యను నిర్వచించే గణకాలు సామాన్యులకు ఊహాతీతం. ఒక్క నైట్ (గుర్రం) ఎత్తుల అవకాశాల సంఖ్య 122 మిలియన్లకు పైగానే ఉంది. సిద్ధాంతం ప్రకారం ఒక గేమ్‌లో 5,949 ఎత్తులు వేయవచ్చు. అయితే, అన్ని ఎత్తులు కొనసాగిన గేమ్ ఇప్పటి వరకూ జరగలేదు. 1989లో బెల్‌గ్రేడ్ వేదికగా ఇవాన్ నికోల్, గొరాన్ ఆర్సోవిచ్ మధ్య గేమ్ 269 ఎత్తుల అనంతరం డ్రాగా ముగిసింది. చెస్ చరిత్రలో అత్యధిక ఎత్తుల గేమ్‌గా రికార్డు పుటల్లో చేరింది. సిద్ధాంతం ప్రకారం మాత్రం కొన్ని వేల కోట్ల ఎత్తులు సాధ్యమవుతాయి. అమెరికాస్ ఫౌండేషన్ ఫర్ చెస్ ప్రకారం, చదరంగం ఆటలో మొదటి 10 కదలికలను ఆడేందుకు 169,518,829,100 ,544,000,000,00 0,000,000 (సుమారు 1.70X10 29) మార్గాలు ఉన్నాయి. ఈ అనంతమైన ఎత్తులను సగటున 40 లేదా 50కి కుదించడం అసాధారణ మేధా సంపత్తి ఉన్నవారికే సాధ్యం.

'తెలుగు తేజం' దొమ్మరాజు గుకేష్ ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకోవడం, ఈ ఘనతను సాధించిన అత్యంత పిన్న వయస్కుడిగా చరిత్ర సృష్టించడం మనకు మాత్రమేకాదు.. యావత్ దేశానికే గర్వకారణం. ఆధునిక చెస్‌లో ఇప్పటి వరకూ కేవలం 22 మంది మాత్రమే ప్రపంచ టైటిల్‌ను సంపాదించగలిగారు. వారిలో 18 మంది 'క్లాసికల్' టైటిల్‌ను అందుకున్నారు. క్లాసికల్ చెస్ డిఫెండింగ్ చాంపియన్ డింగ్ లిరెన్ (చైనా)ను 14 రౌండ్ల పోరులో సవాలు చేసి, ఒక పాయింట్ తేడాతో గెలుపొందిన గుకేష్ కొత్త అధ్యాయాన్ని లిఖించాడు. అంతర్జాతీయ చెస్ సమాఖ్య 'ఫిడే' క్లాసికల్ విభాగంలో ప్రపంచ చాంపియన్‌షిప్‌ను 1948లో ప్రారంభించింది. అంతకు ముందు క్లాసికల్ చెస్‌లో పోటీలు జరిగేవి.

### క్లాసికల్ చెస్ టైటిళ్లు గెల్చుకున్న ఆటగాళ్లు..

1. విల్హెల్మ్ స్టెయినిట్జ్ (4 పర్యాయాలు/ 1886, 1889, 1890, 1892)
2. ఇమాన్యుయేల్ లాస్కర్ (6 పర్యాయాలు/ 1894, 1896, 1907, 1908, 1910*, 1910)
3. జోస్ రాల్ కాపాబ్లాంకా (ఒకసారి/ 1921)
4. అలెగ్జాండర్ అలెఖైన్ (4 పర్యాయాలు/ 1927, 1929, 1934, 1937)
5. మాక్స్ యువే (ఒకసారి/ 1935)
6. మిఖాయిల్ బోట్విన్నిక్ (5 పర్యాయాలు/ 1948t, 1951, 1954, 1958, 1961)
7. వాసిలీ స్మిస్లోవ్ (ఒకసారి/ 1957)
8. మిఖాయిల్ తాల్ (ఒకసారి/ 1960)
9. టిగ్రాన్ వి. పెట్రోసియన్ (2 పర్యాయాలు/ 1963, 1966)
10. బోరిస్ స్పాస్కీ (ఒకసారి/ 1969)
11. బాబీ ఫిషర్ (ఒకసారి/ 1972)
12. అనటోలీ కార్పోవ్ (4 పర్యాయాలు/ 1975, 1978, 1981, 1984)
13. గ్యారీ కాస్పరోవ్ (6 పర్యాయాలు/ 1985, 1986, 1987*, 1990, 1993, 1995)
14. వ్లాదిమిర్ క్రామ్నిక్ (3 పర్యాయాలు/ 2000, 2004, 2006)
15. విశ్వనాథన్ ఆనంద్ (4 పర్యాయాలు/ 2007t, 2008, 2010, 2012)
16. మాగ్నస్ కార్ల్సెన్ (5 పర్యాయాలు/ 2013, 2014, 2016, 2018, 2021)
17. డింగ్ లిరెన్ (ఒకసారి/ 2023)
18. గుకేష్ దొమ్మరాజు (ఒకసారి/ ప్రస్తుతం 2024ప్రస్తుతం)



ప్రపంచ పురుషుల చెస్ టీం చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్న అర్జున్ ఎరిగైసి, దొమ్మరాజు గుకేష్, ప్రజ్ఞానందలతో వారి మెంటర్, భారత తొలి గ్రాండ్‌మాస్టర్,ఉ మాజీ ప్రపంచ చాంపియన్ విశ్వనాథన్ ఆనంద్. ప్రజ్ఞానందద్ యూత్ చెస్ చాంపియన్‌షిప్‌ను, గుకేష్ ఏకంగా ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్‌ను గెల్చుకోవడంలో ఆనంద్ అద్వితీయ పాత్ర పోషించాడు. అతని మార్గదర్శకంలోనే భారత చెస్ ప్లేయర్లు అంతర్జాతీయ వేదికలపై సంచలన విజయాలు నమోదు చేస్తున్నారు.


## ఆధునిక చెస్ పితామహుడు స్టెయినిట్జ్



ఆధునిక చదరంగానికి పితామహుడిగా పిలిచే విల్హెల్మ్ స్టెయినిట్జ్ 1886–94 మధ్యకాలంలో అత్యుత్తమ ఆటగాడిగా గుర్తింపు సంపాదించాడు. 1886లో జరిగిన మొట్టమొదటి ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్‌లో అతను జొహాన్నెస్ జుకర్టోట్‌ను ఓడించి టైటిల్ కైవసం చేసుకున్నాడు. 1889లో మిఖాయిల్ చిగోరిన్, 1890లో ఇసిడోర్ గన్స్‌బర్గ్, 1892లో తిరిగి మిఖాయిల్ చిగోరిన్, 1894, 1896లో వరుసగా రెండు పర్యాయాలు ఇమాన్యుయేల్ లాస్కర్‌పై గెలుపొంది టైటిల్ నిలబెట్టుకున్నాడు. కాగా, లాస్కర్ ఈ వరుస పరాజయాల తర్వాత, మరింత పట్టుదలతో కెరీర్‌ను కొనసాగించాడు. 1894, 1896 సంవత్సరాల్లో విల్హెల్మ్ స్టెయిన్‌విట్జ్‌ని, 1907లో ఫ్రాంక్ మార్షల్‌ను, 1908లో సీగ్బర్ట టార్రాష్‌ను, 1910లో తొలుత కార్ల్ ష్లెచ్‌టర్‌ను, అదే ఏడాది ఛాలెంజర్ డేవిడ్ జానోవ్‌స్కీని ఓడించి ప్రపంచ చాంపియన్‌గా నిలిచాడు. సుదీర్ఘ విరామం తర్వాత, 1921లో జోస్ రాల్ కాపాబ్లాంకాపై గెలిచి, మరో సారి టైటిల్ అందుకున్నాడు. మిఖాయిల్ తాల్ ప్రపంచ టైటిల్‌ను గెల్చుకున్నప్పుడు అతని వయసు 23 సంవత్సరాలు. అప్పట్లో ప్రపంచ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్న అత్యంత పిన్నవయస్కుడిగా రికార్డు సృష్టించాడు. అత్యంత వేగంగా పావులు కదడమేగాక, అవసరమైతే తన పావులను త్యాగం చేసిమరీ ఎదుటి బలగాలను దెబ్బతీయడంలోనూ అతను విశేష ప్రతిభాపాటవాలు కనబరిచాడు. అయితే, ధూమపానం, మద్యపానం కారణంగా మూత్ర పిండాల వ్యాధికి గురయ్యాడు. ఫలితంగా తరచు ఆసుపత్రుల్లో చేరాల్సి వచ్చేంది. చివరికి 1992లో అతను తన 55వ ఏట కన్నుమూశాడు.

## అద్వితీయ ప్రతిభావంతులు

ప్రపంచ చెస్‌లో అద్వితీయ ప్రతిభావంతుల్లో బాబీ ఫిషర్, అనతొలి కార్పోవ్, గారీ కాస్పరోవ్, వ్లాదిమిర్ క్రామ్నిక్, విశ్వనాథన్ ఆనంద్, మాగ్నస్ కార్ల్‌సన్ ముందు వరుసలో ఉంటారు. 1969–72 మధ్యకాలంలో ఫిషర్ తిరుగులేని చెస్ ఆటగాడిగా వెలిగాడు. ఒక్కటి కూడా డ్రా లేకుండా 20 వరుస విజయాలతో చరిత్ర సృష్టించాడు. వేగవంతమైన ఎత్తులు వేయడంలో దిట్ట. 1972లో ప్రపంచ చాపియన్‌షిప్‌ను గెల్చుకున్న అతను, తిరిగి దానిని నిలబెట్టుకునే ప్రయత్నం చేయలేదు. 1975లో కార్పొవ్ ఛాలెంజ్ చేసినప్పుడు, తాను చెస్ ఆడదలచుకోలేదని ప్రకటించాడు. అప్పటి యుగస్లేవియాపై అమెరికా ఆంక్షలు విధించడాన్ని నిరసిస్తూ అతను ఈ నిర్ణయం తీసుకున్నాడు. అనంతరం అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. 2008 జనవరి 17న మరణించాడు. చెస్‌కు విశేషమైన ప్రచారాన్ని తీసుకొచ్చి, అంతర్జాతీయ క్రీడగా పరిచయం చేసిన ఆటగాళ్లలో ప్రథముడు కార్పొవ్. ప్రపంచ చాంపియన్‌షిప్‌ను గెల్చుకున్నప్పుడేగాక, పరాజయాలను ఎదుర్కొన్నప్పుడు కూడా అతని కీర్తిప్రతిష్టలు చెక్కుచెదర లేదు. కార్పొవ్‌కు ప్రధాన ప్రత్యర్థిగా కాస్పరోవ్ పేరు చెప్పుకోవాలి. 22 ఏళ్ల వయసులో ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్‌ను తన ఖాతాలో వేసుకొని, ఈ ఘనత సాధించిన అత్యంత పిన్న వయస్కుడిగా మిఖాయిల్ తాల్ నెలకొల్పిన రికార్డును బద్దలు చేశాడు. తాజాగా భారత ఆటగాడు దొమ్మరాజు గుకేష్ 18 ఏళ్లకే టైటిల్ అందుకొని, కొత్త రికార్డు సృష్టించాడు. అతను మొత్తం ఆరు టైటిళ్లు గెల్చుకోగా, వాటిలో నాలుగు 'ఫిడే' నిర్వహించిన టోర్నీల్లో లభించినవి. మిగతా రెండు 'ఫిడే'కు పోటీగా తానే స్వయంగా చొరవ తీసుకొని నెలకొల్పిన ప్రొఫెషనల్ చెస్ అసోసియేషన్ (పిసిఎ) నిర్వహించిన టోర్నీకి సంబంధించినవి. కార్పొవ్‌ను వరుసగా ఐదు పర్యాయాలు ఓడించాడు. నిగెల్ షార్ట్, విశ్వనాథన్ ఆనంద్‌లపై ఒక్కో సారి చొప్పున గెలిచాడు. వ్లాదిమిర్ క్రామ్నిక్ చేతిలో పరాజయాన్ని ఎదుర్కొన్న తర్వాత కాస్పరోవ్ శకం ముగిసింది. కాగా, కాస్పరోవ్‌పై సంచలన విజయంతో తళుక్కున మెరిసిన వ్లాదిమిర్ క్రామ్నిక్ 1927లో అలెఖైన్, 1935లో ఇయువే మాదిరిగానే, ఎవరి అంచనాలకూ చిక్కని రీతిలో ప్రపంచ చాంపియన్‌షిప్‌ను సాధించాడు. తర్వాత పీటర్ లెకో, వెసెలిన్ తపలోవ్‌ను ఓడించి మరో రెండు పర్యాయాలు విశ్వవిజేతగా కొనసాగాడు. 2008లో విశ్వనాథన్ ఆనంద్‌తో పోటీని నిరాకరించి, సాంకేతికంగా పరాజయాన్ని ఎదుర్కోవడం అతని కెరీర్‌ను దెబ్బతీసింది. భారత తొలి గ్రాండ్‌మాస్టర్ విశ్వనాథన్ ఆనంద్‌ను క్లాసిక్ చెస్ కంటే ర్యాపిడ్ ఫార్మాట్‌లో దిట్టగా పేర్కొంటాడరు. వేగవంతమైన ఎత్తులకు అతను మారుపేరు. మన దేశంలో చెస్‌కు ఒక ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చిన ఘనత ముమ్మాటికీ అతనిదే. ఇప్పటికీ ఎంతో మంది ఆటగాళ్లకు మార్గదర్శకం చేస్తున్నాడు. ఇక, చెస్ ప్రపంచంలోకి హఠాత్తుగా దూసుకొచ్చిన కెరటం మాగ్నస్ కార్ల్‌సన్. 2013, 2014 సంవత్సరాల్లో విశ్వనాథన్ ఆనంద్‌ను వరుసగా రెండు పర్యాయాలు ఓడించిన అతను, ఆ తర్వాత సెర్గీ కర్జాకిన్, ఫాబియానో కరువానా, ఇయాన్ నెపొనియాచిలపై గెలుపొంది మరో మూడు పర్యాయాలు టైటిల్ నిలబెట్టుకున్నాడు. 2023లో టైటిల్‌ను నిలబెట్టుకోవడానికి నిరాకరించడంతో, ఇయాన్ నెపొనియాచితో పోటీపడే అవకాశం డింగ్ లిరెన్‌కు దక్కింది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్న అతను విజయభేరి మోగించి, ప్రపంచ చాంపియన్‌షిప్‌ను సాధించాడు. కానీ, ఈ ఏడాది దొమ్మరాజు గుకేష్ చేతిలో ఓటమిపాలై, టైటిల్ కోల్పోయాడు.




## మాజీ ఎంపిటిసి బుర్ర శివలీల మరణం
# ప్రజలకు తీరని లోటు : చాడ

**ప్రజాపక్షం/చిగురుమామిడి :** నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం పరితపించే నాయకురాలు, ఇందుర్తి గ్రామ మాజీ ఎంపిటిసి సభ్యురాలు బుర్ర శివలీల అనారోగ్యంతో మృతి చెందడం ప్రజలకు తీరని లోటని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి అన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని గాంధీ హాస్పిటల్‌లో శుక్రవారం రాత్రి మృతి చెందిన శివలీల మృతదేహాన్ని ఇందుర్తి గ్రామానికి తరలించిన అనంతరం ఆమె మృతదేహానికి చాడ వెంకటరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయనతో పాటు సిపిఐ కరీంనగర్, సిద్దిపేట జిల్లాల కార్యదర్శులు మర్రి వెంకటస్వామి, మంద పవన్‌లు పూలమాల వేసి నివాళులర్పించారు. ఇందుర్తి గ్రామానికి చెందిన శివలీల సిపిఐ పార్టీలో సుదీర్ఘ కాలం పనిచేసిందని, సిపిఐ జిల్లా నాయకురాలిగా, మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శిగా పనిచేసిందని, నిత్యం ప్రజా సమస్యల పరిష్కారం కోసం మహిళలపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా మహిళల అభ్యున్నతికి అహర్నిషలు కృషి చేసేదన్నారు. పోరాటాల ద్వారానే ఏ సమస్యలైనా పరిష్కారం అవుతాయని, బలంగా విశ్వసించేదని, ఉద్యమాల సమయంలో అనేక కేసులను ఎదుర్కొన్నదని, ఇందుర్తి గ్రామ అభివృద్ధి కోసం ప్రజల మద్దతుతో ఎంపిటిసిగా గెలుపొంది గ్రామ అభివృద్ధి కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో సమస్యల ప్రాతిపదికన తన గళం విప్పేదని, అలాంటి గొప్ప నాయకురాలు మృతి చెందడం యావన్మంది ప్రజానీకానికి తీరని లోటని, శివలీల మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబానికి సానుభూతి తెలియజేస్తున్నట్లు వెంకటరెడ్డి తెలిపారు. శివలీల మృతదేహానికి నివాళులర్పించిన వారిలో సిపిఐ కరీంనగర్, సిద్దిపేట జిల్లాల కార్యదర్శులు మర్రి వెంకటస్వామి, మంద పవన్, జిల్లా కార్యవర్గ సభ్యులు అందె స్వామి, కొయ్యడ సృజన్ కుమార్, బోయిని అశోక్, జాగీరు సత్యనారాయణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు అందె చిన్న స్వామి, కాంతాల శ్రీనివాస్‌రెడ్డి, బూడిద సదాశివ, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి ఎం.డి ఉస్మాన్ పాషా, మాజీ సర్పంచ్ అందె స్వరూప తదితరులున్నారు.



## ఏడాదిలో విద్యార్థులకిచ్చిన
# హామీలపై చిత్తశుద్ధి ఏదీ?

### ఫీజు బకాయిలపై మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం : కసిరెడ్డి మణికంఠరెడ్డి

**ప్రజాపక్షం/కరీంనగర్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయినా విద్యార్థులకు ఇచ్చిన హామీలలో ఏ ఒక్కటీ అమలు చేయలదని ఎఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కసిరెడ్డి మణికంఠరెడ్డి దుయ్యబట్టారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిల విడుదలపై తరచుగా సిఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మాట తప్పుతున్నారని మండిపడ్డారు. హాస్టళ్లలో గురుకులాల్లో ఎప్పుడో చేయాల్సిన సిఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు సందర్శనపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. శనివారం కరీంనగర్ నగరంలోని స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని కేటాయిస్తేనే సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ప్రైవేట్ కళాశాలల్లో, పాఠశాలల్లో వచ్చే విద్యా సంవత్సరం ముందస్తు అడ్మిషన్లు నిర్వహిస్తే ఆయా విద్యాసంస్థలపై ప్రత్యక్ష దాడులు తప్పవని హెచ్చరించారు. యేడాది పాలనలో విజయోత్సవ సంబరాలు నిర్వహించిన కాంగ్రెస్ ఐదవ గ్యారెంటీ యువ వికాసంలో విద్యార్థులకు రూ.5లక్షల భరోసా కార్డు అమలు చేయలేదన్నారు. విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు, విద్యార్థినిలకు ఎలక్ట్రిక్ స్కూటీలు, విద్యార్థులకు ఇంటింటికీ ఉచిత ఇంటర్నెట్, మండలానికో ఇంటర్నేషనల్ పాఠశాల హామీల అమలు ఒక్కటీ అమలు చేయలేదని, ఏడాది పాలనలో వాటిపై ఊసే లేదన్నారు. పెండింగ్ ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు విడుదల చేయడంలో జాప్యం చేస్తూ చెలగాటమాడుతున్నారన్నారు. కళాశాలల బంద్ చేస్తే స్పందిస్తూ త్వరలో విడుదల అంటూ మాట తప్పుతున్నారన్నారు. ఫలితంగా బకాయిలు రాక కళాశాల యాజమాన్యం పరీక్షల సమయంలో విద్యార్థుల వద్ద ఫీజులు వసూలు చేస్తున్నారని, కళాశాలలు సైతం సిబ్బందికి జీతాలు ఇవ్వలేక నిర్వహణ చేయలేని పరిస్థితిలో ఉన్నాయని వాపోయారు. సంబరాలకు ఉన్న పైసలు ఫీజు బకాయిల విడుదలకు లేవా? అని ప్రశ్నించారు. గురుకులాల్లో ఫుడ్ పాయిజన్లు జరిగి వందలాది విద్యార్థులు అనారోగ్యానికి గురై ఆస్పత్రి పాలైతే ఒక్క రోజు సందర్శించకుండా శనివారం సిఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు హాస్టళ్లు, గురుకులాలు సందర్శించారని మండిపడ్డారు. ఈ సందర్భన ఎప్పుడో చేసి ఉంటే ఫుడ్ పాయిజన్లు జరిగి ఉండేవి కాదన్నారు. విద్యాశాఖ తన వద్ద పెట్టుకున్న సిఎం విద్యారంగంలో నెలకొన్న సమస్యలపై విన్నవిద్దామంటే అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మచ్చ రమేష్, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి మామిడిపల్లి హేమంత్, నగర నాయకులు సందీప్ రెడ్డి, శ్రావణ్, మచ్చ పవన్, సుప్రీత్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.



## బయ్యారం ఉక్కుపరిశ్రమపై
# తెలంగాణకు బిజెపి మోసం

### ఎపి పునర్విభజన చట్టాన్ని అమలు చేయండి
### సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస్ రావు



**ప్రజాపక్షం/హనుమకొండ ప్రతినిధి :** బయ్యారం ఉక్కుపరిశ్రమపై తెలంగాణకు బిజెపి మోసం చేస్తున్నదని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాస రావు అన్నారు. శనివారం హనుమకొండ బాలసముద్రంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో జరిగిన ఉమ్మడి జిల్లా కార్యదర్శులు, రాష్ట్ర సమితి సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఏపీ పునర్విభజన చట్టాన్ని అమలు చేయకుండా కుంటి సాకులు చెబుతున్నదన్నారు. బయ్యారం ఉక్కు తెలంగాణ హక్కు అంటూ మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన పోరాటంలో ప్రజలు ఉద్యమించారని గుర్తు చేశారు. 2014లో 36 వేల కోట్లతో ప్రభుత్వ రంగ సంస్థ అయిన సేల్ ఆధ్వర్యంలో బయ్యారంలో ఉక్కు పరిశ్రమ నెలకొల్పుతామని నాడు పునర్విభజన చట్టంలో పొందుపరచడం జరిగిందని చెప్పారు. అనంతరం అధికారంలోకి వచ్చిన భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం తెలంగాణ ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేస్తూ వచ్చిందన్నారు. తాజాగా బయ్యారంలో ఉక్కు పరిశ్రమ పెట్టడం సాధ్యం కాదని బిజెపి కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రకటించడం తెలంగాణ అభివృద్ధి పట్ల, తెలంగాణ నిరుద్యోగుల పట్ల బిజెపికి ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతున్నదని విమర్శించారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ సాధించే వరకు కోచ్ ఫ్యాక్టరీ సాధన పోరాటం మాదిరిగా ఉద్యమిస్తామని చెప్పారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లాలోని పార్టీ జిల్లా కార్యదర్శులు బి. విజయ సారథి, సిహెచ్ రాజారెడ్డి, కర్రె బిక్షపతి, మేకల రవి, కె. రాజ్ కుమార్, తోట మల్లికార్జున రావు, రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, షేక్ బాష్ మియా, ఆదరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర శిక్షా ఉద్యోగులకు వెంటనే పే స్కేల్

### ఎస్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్




**ప్రజాపక్షం/ములుగు ప్రతినిధి :** ములుగు జిల్లా కేంద్రంలో సమగ్ర శిక్షా ఉద్యోగుల సమ్మె ఐదవ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెలో స్టేట్ టీచర్స్ యూనియన్(ఎస్‌టియూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సదానందం గౌడ్ పాల్గొని మాట్లాడుతూ మీ సమస్యలు మా దృష్టిలో ఉన్నాయని, తప్పకుండా త్వరలో ముఖ్యమంత్రితో మాట్లాడుతామని మీకు న్యాయం జరిగేలా చూస్తామని అన్నారు. తమరి ఉద్యోగాలు రెగ్యులర్ అయ్యే విధంగా రాష్ట్ర శాఖ తరుపున పోరాటం చేస్తామన్నారు. రెగ్యులర్ అయ్యేలోపు పే స్కేల్, ప్రభుత్వ ఉద్యోగుల వలె మీకు కూడా సిసిఎల్స్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, సమగ్ర శిక్షా ఉద్యోగులందరిని విద్యాశాఖలో విలీనం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పిటిఐలకు 12 నెలల వేతనం, ప్రతి ఉద్యోగికి జీవిత భీమా రూ.10 లక్షలు, ఆరోగ్య భీమా రూ.5లక్షలు, మహిళా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు, 61 సంవత్సరాలు నిండిన వారికి రిటైర్‌మెంట్ బెనిఫిట్స్ ఇప్పించే బాధ్యత మా సంఘందే అని పూర్తి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి ఏ సదయ్య, ములుగు జిల్లా అధ్యక్షులు శిరుప సతీష్, ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధుసూదన్, కోశాధికారి పోరిక శంకర్, రాష్ట్ర ఉపాధ్యాక్షులు సోలం క్రిష్టయ్య, రమేష్, హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంబాబు, ములుగు ఉపాధ్యాయులు మూడ్ కసన్ సింగ్, ములుగు మండల అధ్యక్షులు మహ్మద్ హమీద్, వాజేడు మండల ప్రధాన కార్యదర్శి పి రవిచందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు లకావత్ బాలాజీ, ములుగు జిల్లా సమగ్ర శిక్షా ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చల్లా భాస్కర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సోమిడి కరుణాకర్, కోశాధికారి కుమార్ పాడియా, మహిళా అధ్యక్షులు జీవనప్రియ, ఉపాధ్యక్షులు ఎండి ఫిరోజ్, కార్యవర్గ సభ్యులు సుజాత, రమేష్, సమన్వయకర్తలు స్వాతి, స్వప్నలత, తదితరులు పాల్గొన్నారు.

# రైతులను విస్మరిస్తున్న పాలకులు

### సంక్షోభంలోకి వ్యవసాయ రంగం
### రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాగం హేమంతరావు



**ప్రజాపక్షం/ఖమ్మం అర్బన్ :** కేంద్ర, రాష్ట్ర పాలకులు రైతాంగాన్ని విస్మరించి పాలన సాగిస్తున్నారని మోడీ వ్యవసాయ రంగాన్ని వదిలి కార్పొరేట్ల వైపు చూస్తుండగా రుణమాఫీ విషయంలో రేవంత్ సర్కార్ తీరు సరిగ్గా లేదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బాగం హేమంతరావు ఆరోపించారు. గడిచిన దశాబ్ద కాలంగా వ్యవసాయ రంగం సంక్షోభంలోకి కూరుకుపోతుందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సభ్యత్వ చేర్పింపు కార్యక్రమంలో భాగంగా శనివారం రఘునాథపాలెం మండల పరిధిలోని వి.వెంకటాయపాలెం గ్రామంలో రైతు సంఘ సభ్యత్వాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ మోడీ సర్కార్ రైతాంగ ఉద్యమాలను అణిచివేసే ప్రయత్నం చేస్తుందన్నారు. మూడు నూతన సాగు చట్టాలను వెనక్కి తీసుకుంటానని హామీ ఇవ్వడంతో పాటు రైతుల పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరించిన తీరుకు సారి చెప్పిన ప్రధాన మంత్రి మోడీ ఇప్పుడు దొడ్డిదారిన సాగు చట్టాల అమలుకు పూనుకుంటున్నారని ఆరోపించారు. రుణమాఫీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం తప్పించుకునే చందంగా వ్యవహరిస్తుందని మంత్రులు తొలుత రెండు లక్షల పైబడిన రుణాలకు కూడా ఇబ్బంది లేదని తాము రెండు లక్షలు జమ చేస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు రుణమాఫీ పూర్తయిందని అంటున్నారని హేమంతరావు తెలిపారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి బలమైన రైతాంగ ఉద్యమ నిర్మాణమే శరణ్యమన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి శాఖమూరి శ్రీనివాసరావు, రైతు సంఘం మండల కార్యదర్శి బాగం ప్రసాద్, గ్రామ శాఖ కార్యదర్శి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# పశ్య వెంకటరెడ్డి సేవలు మరువలేనివి

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్ :** సిపిఐ నాయకులు పశ్య వెంకటరెడ్డి సేవలు మరువలేనివని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు యల్లావుల రాములు అన్నారు. శనివారం హుజూర్‌నగర్‌లో పశ్య వెంకటరెడ్డి ప్రథమ వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలను ఆదుకోవడంలో వెంకటరెడ్డి ముందుండేవారని తెలిపారు. రాజకీయాలను, ఆధ్యాత్మికతను సమదృష్టితో చూసిన కమ్యూనిస్టు నాయకుడన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కంబాల శ్రీనివాస్, దేవరం మల్లీశ్వరీ,సిపిఐ పట్టణ కార్యదర్శి గుండు వెంకటేశ్వర్లు, పిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.



# వయనాడ్‌కు న్యాయం చేయండి

### సాయం చేసేందుకు కేంద్ర నిరాకరించడం తగదు

### తక్షణమే 'ఉపశమన ప్యాకేజీ'ప్రకటించాలని ప్రియాంకాగాంధీ డిమాండ్




**న్యూఢిల్లీ :** కొండచరియల ప్రభావిత కేరళలోని వయనాడ్ ప్రజలకు సాయం చేసేందుకు నిరాకరిస్తోందని కాంగ్రెస్ ఎంపి ప్రియాంకాగాంధీ వాద్రా ఆరోపించారు. విపత్తును కూడా రాజకీయ కోణంలో చూస్తోందని విమర్శించారు. ప్రకృతి విపత్తుల సమయంలో వివక్ష చూపించకూడదని హితవు పలికారు. శనివారం పార్లమెంట్ ఆవరణలో వయనాడ్ ఎంపి ప్రియాంక సహా ఆ రాష్ట్రానికి చెందిన పలువురు పార్లమెంట్ సభ్యులు నిరసన ప్రదర్శన చేశారు. కొండచరియల ప్రభావిత వయనాడ్‌కు కేంద్ర ప్రభుత్వం తక్షణం ఉపశమన ప్యాకేజీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్ మకరద్వారం మెట్లపై నిలబడి నిరసన ప్రదర్శన చేస్తూ తక్షణం ఉపశమన ప్యాకేజీ ప్రకటంచాలని బ్యానర్‌ను చేబూని 'వయనాడ్‌కు న్యాయం చేయండి' అంటూ నినదించారు. అనంతరం మీడియాతో ప్రియాంకా గాంధీ మాట్లాడుతూ వయనాడ్‌కు ప్రత్యేక ప్యాకేజీకి ఇచ్చేందుకు ప్రభుత్వం నిరాకరిస్తుందని నిజం తెలిసి తాము చాలా కలత చెందామన్నారు. తాము హోంమంత్రి వద్దకు వెళ్లామని, ప్రధాని కూడా లేఖ రాశామని, కొండచరియలు విరిగిబడి బీభత్సం సృష్టించడాన్ని ప్రకృతి విపత్తుగా ప్రకటించాలని, ప్రత్యేక ప్యాకేజికి ఇచ్చేందుకు అన్ని అవకాశాలను పరిశీలించామని కోరామన్నారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న హిమాచల్‌ప్రదేశ్‌లో కూడా పెద్ద ఎత్తున విధ్వంసం జరిగిందని, కేంద్రం సహాయం అందించాలని తాము చాలా కాలంగా డిమాండ్ చేస్తున్నామని ఆమె చెప్పారు. ఇక వయనాడ్ విధ్వంసాన్ని, ప్రజల బాధలు, ఇబ్బందులను యావత్ భారత్ కళ్లారా చూసిందని, అయితే కేవలం రాజకీయాల కోసమే కేంద్ర ప్రభుత్వం బాధితులకు సాయం చేసేందుకు నిరాకరిస్తోందని మండిపడ్డారు. వారూ భారత పౌరులేనని, ప్రకృతి విపత్తుల సమయంలో, ప్రజలు అనేక రకాల ఇబ్బందులు, బాధలు పడుతున్న సమయంలో వివక్ష చూపకూడదన్నారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధానమంత్రి ప్రతి భారతీయ పౌరుడి జీవితానికి, ప్రతి భారతీయ పౌరుడి జీవనోపాధికి సంరక్షకులుగా ఉండాల్సిన సమయం ఇది, అని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అన్నారు. రాజకీయాలను పక్కనపెట్టి, అవసరమైన సహాయాన్ని అందించాల్సిన సమయం ఇది అని అన్నారు. మానవత్వం, కరుణతో వాయనాడ్ బాధితులకు ఇవ్వాల్సిన మొత్తాన్ని వారికి అందజేస్తామని తాము ఆశించామని కానీ నిరాశే ఎదురైందని ప్రియాంక గాంధీ అన్నారు. ఇది రాజకీయాలకు అతీతమైన అంశం కాబట్టి ప్రభుత్వం మానవత్వంతో పనిచేస్తుందని ఎంపీలు ఇప్పటికీ ఆశిస్తున్నారని ఆమె అన్నారు. ఈ నెల ప్రారంభంలో కేరళ ఎంపిలు చేసిన డిమాండ్లపై హోంమంత్రి అమిత్ షా స్పందనపై అడిగిన ప్రశ్నకు, భారత వైమానిక దళానికి చెందిన విమానాల ఇంధనంపై చేసిన ఖర్చు గురించి మాత్రమే మాట్లాడారన్నారు. వయనాడ్‌లో రూ.2 వేల కోట్ల నష్టం వాటిల్లిందని, అయితే ఎంత అందించాలనేది ప్రభుత్వంపై ఆధారపడి ఉందని ఆమె అన్నారు.

## 'ఆర్‌జి కర్' హత్యాచార కేసులో అనుమానితులకు బెయిల్..

# పలుచోట్ల కాంగ్రెస్, వామపక్షాల ర్యాలీ




**కోల్‌కతా :** కోల్‌కతాలోని ఆర్‌జి కర్ ఆసుపత్రిలో ఓ మహిళా డాక్టర్‌పై అత్యాచారం, హత్య కేసులో అనుమానితులుగా ఉన్న ఇద్దరికి బెయిల్ వచ్చిన విషయం విదితమే. అయితే ఈ కేసులో న్యాయం చేయడంలో సిబిఐ విఫలమైందని ఆరోపిస్తూ కోల్‌కతాలోని వివిధ ప్రాంతాల్లో వామపక్ష పార్టీలు, కాంగ్రెస్ ర్యాలీలు నిర్వహించాయి. పశ్చిమ బెంగాల్‌లోని అధికార తృణమూల్ కాంగ్రెస్ (టిఎంసి), బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం మధ్య నిశబ్దం అవగాహన ఉందని మండిపడ్డాయి. రవీంద్ర సదన్ ప్రాంతం నుంచి దక్షిణ కోల్‌కతాలోని నిజాం ప్యాలస్ వద్ద ఉన్న సిబిఐ కార్యాలయం వరకు కాంగ్రెస్ ర్యాలీ తీసింది. ఈ కేసులో ఇద్దరు నిందితులపై కేంద్ర దర్యాప్తు సంస్థ చార్జిషీట్ దాఖలు చేయలేకపోయిందని మండిపడింది. ర్యాలీ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు పార్టీ జెండాలను పెద్ద ఎత్తున ఎగరువేస్తూ 'తమకు న్యాయం కావాలి' అని నినాదాలు చేశారు. అయితే నిజాం ప్యాలెస్ ప్రవేశం వద్ద కాంగ్రెస్ కార్యకర్తలను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో పోలీసు సిబ్బంది, నిరసనకారుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అదే విధంగా పశ్చిమ బెంగాల్ జూనియర్ డాక్టర్స్ ఫ్రంట్ (డబ్ల్యుబిజెడిఎఫ్) నేతృత్వంలో కరుణమయి నుంచిచ సాల్ట్ లేక్ ప్రాంతంలోని సిజిఒ కాంప్లెక్స్ వద్ద ఉన్న మరో సిబిఐ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో వందలాది మంది ప్రజలు పాల్గొన్నారు. ఆర్‌జి కర్ ఆసుపత్రిలోని మహిళా డాక్టర్‌పై అత్యాచారం, హత్య కేసులో కుట్రదారులపై సిబిఐ చార్జిషీట్ దాఖలు చేయడంపై జాప్యాన్ని నిరసిసస్తూ జూనియర్ డాక్టర్ల ఫోరం కూడా ర్యాలీ నిర్వహించింది. ర్యాలీలో బాధితురాలు తల్లిదండ్రులు కూడా పాల్గొన్నారు. న్యాయం కోసం పోరాటం చేస్తున్నామని, అది మా హక్కు అని బాధితురాలు తల్లి పేర్కొన్నారు. ఒక వేళ న్యాయం చేయడంలో వ్యవస్థ విఫలమైతే... తాము కార్యాచరణ చేపడుతామంటూ ప్లకార్డులను ప్రదర్శించారు. ఎస్‌యుసిఐ(కమ్యూనిస్టు) కార్యకర్తలు కూడా కరుణమయి నుంచి సిజిఒ కాంప్లెక్స్ వరకు మరో ర్యాలీ నిర్వహించారు. మరోవైపు వామపక్ష విద్యార్థి సంఘం కూడా నిరసన ప్రదర్శనల్లో పాల్గొంది.

### తమిళనాడు కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు

# ఇళంగోవన్ కన్నుమూత



**చెన్నై :** కాంగ్రెస్ సీనియర్ నేత, తమిళనాడు కాంగ్రెస్ కమిటీ (టిఎన్‌సిసి) మాజీ అధ్యక్షుడు ఇవికెఎస్ ఇళంగోవన్ శనివారం ఉదయం చెన్నైలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ కన్నుమూశారు. ఆయన వయస్సు 75 సంవత్సరాలు. ఈరోడ్ ఈస్ట్ అసెంబ్లీ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఇళంగోవన్ గత నెల రోజులుగా అస్వస్థతతో ఉన్నారు. ఊపిరితిత్తులకు సంబంధించిన సమస్యలతో నవంబర్ 11న ఆయన ఆసుపత్రిలో చేరారు. వైద్యులు మెరుగైన వైద్యచికిత్స అందించినప్పటికీ ఆయన ఉదయం 10.12 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఇళంగోవన్ మృతి పట్ల తమిళనాడు కాంగ్రెస్ సంతాపం తెలిపింది. ఆయన మృతి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని సంతాప సందేశంలో పేర్కొంది. ప్రఖ్యాత సామాజిక సంస్కర్త ఇవి రామస్వామి మనుమడు, డిఎంకె వ్యవస్థాపకుడు ఇవికె సంపత్ కుమారుడైన ఇళంగోవన్ 1980లో కాంగ్రెస్‌లో చేరడంతో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. 1994లో గోపిచెట్టిపాలయం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. అనంతరం 2004లో పార్లమెంటు సభ్యుడిగా పనిచేశారు. టిఎన్‌సిసి అధ్యక్షుడిగా డిఎంకె, అన్నాడిఎంకె నుంచి ఎదురైన సవాళ్లను సమర్ధవంతంగా ఎదుర్కొన్నారనే పేరు ఆయనకు ఉంది. 2016లో కాంగ్రెస్ – డిఎంకె పొత్తును పునరుద్ధరించడంలో కీలక పాత్ర పోషించారు. 2016 తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ 48 సీట్లు గెలుచుకుంది. పి.చిదంబరం 'కాంగ్రెస్ జననాయగ పెరవై' పార్టీని 2004లో కాంగ్రెస్‌లో విలీనం చేయించి ఆయనను పార్టీలోకి తీసుకురావడంలో ఇళంగోవన్ కృషి ఉంది.

# మహిళలపై నేరాల్లో 'ఢిల్లీ టాప్'

### ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఆవేదన



న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో శాంతి భద్రతలు పూర్తిగా కుప్పకూలాయని మాజీ సిఎం, ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై జరుగుతోన్న నేరాల్లో ఢిల్లీ మహానగరం దేశంలోనే అగ్రస్థానంలో ఉందన్నారు. దేశవ్యాప్తంగా మొత్తం 19 మెట్రో నగరాలు ఉంటే.. వాటిలో నేరాల్లో ఢిల్లీ తొలి స్థానంలో నిలిచిందన్నారు. ఇది కలవరపాటుకు గురి చేస్తుందని తెలిపారు. ఎయిర్‌పోర్టులు, స్కూళ్లకు బాంబు బెదిరింపులు పెరిగాయని.. అలాగే బెదిరించి డబ్బులు దండుకొనే గ్యాంగ్‌లు సైతం అధికమయ్యాయని.. అలాగే మాదక ద్రవ్యాలకు సంబంధించిన నేరాలు 350 శాతం మేర ఢిల్లీలో పెరిగాయని గుర్తు చేశారు. ఇవి ఆందోళన కలిగిస్తున్నాయని చెప్పారు. ఈ నేపథ్యంలో ఈ అంశాలపై కలిసి చర్చించేందుకు సమావేశం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి అమిత్ షాకు మాజీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శనివారం కేంద్ర మంత్రి అమిత్ షాకు అరవింద్ కేజ్రీవాల్ లేఖ రాశారు. బాంబు బెదిరింపుల కారణంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఎంత భయపడుతున్నారో ఊహించారా..? నిత్యం వారంతా భయంభయంగా బతుకుతున్నారు. పట్టపగలే హత్యలు, కాల్పులు, కిడ్నాప్‌లు జరుగుతున్నాయి. రాజధానిలో శాంతి భద్రతలు క్షీణిస్తున్నాయి. ఈ వైఫల్యాల కారణంగా ఢిల్లీకి రేప్ క్యాపిటల్, క్రైం క్యాపిటల్ అనే కొత్త పేర్లు వస్తున్నాయి. రాజధానిలో నెలకొన్న పరిస్థితి గురించి మరింత స్పష్టంగా వివరించేందుకు సమయం ఇవ్వాలని కోరుతున్నాను అని లేఖలో పేర్కొన్నారు. కాగా.. ఇటీవల ఈశాన్య ఢిల్లీలోని షహదారాలో మార్నింగ్ వాక్‌కు వెళ్లిన సునీల్ జైన్ (52) అనే వ్యాపారిని బైక్‌పై వచ్చిన దుండగులు తుపాకీతో కాల్చి చంపారు. మరో ఘటనలో దక్షిణ ఢిల్లీలోని గోవింద్‌పురిలో మరుగుదొడ్డి పరిశుభ్రతపై ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఒక వ్యక్తి కత్తిపోట్లకు గురై ప్రాణాలు కోల్పోయాడు. కుమారుడు తల్లిని దారుణంగా హత్య చేసిన సంగతి తెలిసిందే. ఈ ఘటనలపై మరోసారి స్పందించిన కేజ్రీవాల్... కేంద్ర మంత్రికి లేఖ రాశారు.

### ప్రభుత్వాన్ని రద్దు చేసి

# ఎన్నికలు నిర్వహించండి: అఖిలేష్



**న్యూఢిల్లీ :** 'వన్ నేషన్, వన్ ఎలక్షన్' బిల్లును ఈ సమావేశాల్లోనే ఆమోదించాలని ప్రభుత్వం తొందరపడుతుండటాన్ని సమాజ్‌వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ నిలదీశారు. ఇంత అత్యవసరంగా జమిలి బిల్లును ఆమోదించాల్సి అవసరం ఏముందని ప్రశ్నించారు. మరీ అంత తొందర అని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భావిస్తే ప్రభు త్వాన్ని తక్షణం రద్దు చేసి దేశవ్యాప్తంగా మరోసారి ఎన్నికలు నిర్వహించాలని అన్నారు. 'ప్రధానమంత్రికి మరీ అంత తొందర అనిపిస్తే ఈరోజే దేశంలోని ప్రభుత్వాలన్నింటిని రద్దు చేసి ఎన్నికలు నిర్వహించాలి'' అని అఖిలేష్ యాదవ్ మీడియాతో మాట్లాడుతూ అన్నారు. 'వన్ నేషన్‌వన్ ఎలక్షన్' బిల్లు ఈనెల 16న లోక్‌సభ ముందుకు వచ్చే అవకాశాలున్నాయి. 129వ రాజ్యాంగ సవరణ బిల్లు కింద జమిలి ఎన్నికల బిల్లును న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రవేశపెట్టనున్నారు. అయితే ఈ బిల్లుపై విపక్షాల నుంచి అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నారు. ఏదైనా రాష్ట్రంలో ఒక ప్రభుత్వం ఏర్పడి ఆరునెలల తర్వాత కారణాంతరాల వల్ల మెజారిటీ కోల్పోతే ఆ తర్వాత నాలుగున్నరేళ్ల పాటు రాష్ట్రాన్ని ఎవరు పరిపాలిస్తారని ఆయన ప్రశ్నించారు. ప్రతిపాదిత బిల్లును సంయుక్త పార్లమెంటరీ కమిటీకి పంపాలని మరో కాంగ్రెస్ ఎంపి జైరామ్ రమేష్ డిమాండ్ చేశారు. ఈ బిల్లు సమాఖ్య, ప్రజాస్వామిక సిద్ధాంతాలను బలహీనపరుస్తుందన్నారు.

### ఢిల్లీ పాఠశాలలకు

# మళ్లీ బాంబు బెదిరింపులు..

### ఆందోళనలో విద్యార్థుల తల్లిదండ్రులు



**న్యూఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీలో మరోసారి బాంబు బెదిరింపులు కలకలం రేపాయి. శుక్రవారం దాదాపు 30 పాఠశాలలకు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. తాజాగా శనివారం ఉదయం కూడా పలు స్కూళ్లకు ఇలాంటి బెదిరింపులే వచ్చాయి. ఆర్కేపురం, వసంత్ కుంజ్ ప్రాంతాల్లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ సహా పలు పాఠశాలలు బెదిరింపులు వచ్చాయి. శనివారం ఉదయం 6:12 గంటల ప్రాంతంలో బెదిరింపు మెయిల్స్ వచ్చాయి. దీంతో అప్రమత్తమైన ఆయా పాఠశాలల యాజమాన్యం వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు పాఠశాలల వద్దకు చేరుకొని విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ సాయంతో పాఠశాలల ఆవరణల్లో తనిఖీలు చేశారు. అయితే, ఈ తనిఖీల్లో ఎలాంటి పేలుడు పదార్థాలూ లభించలేదు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. కాగా, స్కూళ్లలో బాంబులు ఉన్నాయంటూ బెదిరింపులు రావడంతో ఈ వారంలో ఇది మూడోసారి కావడం గమనార్హం. వరుస బెదిరింపులతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు.

## రాష్ట్ర హోదా పునరుద్ధరణ

# హామీ నెరవేర్చాలి : ఒమర్



**శ్రీనగర్ :** జమ్మూకశ్మీర్ రాష్ట్ర హోదా అంశాన్ని ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మరోసారి ప్రస్తావించారు. రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. దాన్ని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. కేంద్రపాలిత ప్రాంతంగా ఉండడం వల్ల కలిగే ప్రయోజనం ఏమీ లేదన్నారు. జమ్మూకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతంగా మారడం వల్ల కలిగిన ఒక్క ఉపయోగమూ ఇప్పటికీ తెలియలేదు. క్రీడల్లో ఒక్కరే కెప్టెన్‌గా వ్యవహరిస్తారు. అదే అంతకు మించి సారథులు ఉంటే గందరగోళానికి దారి తీయవచ్చు. అలాగే దేశానికి ఒకే ప్రధానమంత్రి, ఒకటే కేంద్రప్రభుత్వం ఉంటుంది. ఒక ప్రాంతంలో రెండు అధికారాలు ఉంటే అక్కడ అభివృద్ధికి అవకాశం ఉండదు. ఎన్నికైన ముఖ్యమంత్రికి తన మంత్రివర్గంతో కలిసి ఏకాభిప్రాయం తో నిర్ణయాలు తీసుకునే అధికారం ఉంటుంది. ఇద్దరి చేతుల్లో అధికారం ఉంటే అక్కడ పురోగతి ఉండదు అని ప్రముఖ జాతీయ మీడియా సంస్థ పిటిఐకి ఇచ్చిన ఇంటర్వ్యూలో ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్‌కు రా ష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని కేంద్రంలోని ఎన్‌డిఎ సర్కార్ ప్రజలకు హామీ ఇచ్చింది. ఎన్నికల సమయంలో పదే పదే ఇదే ప్రచారం చేసింది. ఇప్పుడు ఆ వాగ్దానాన్ని నెరవేర్చాలి. ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాలు చర్చించి దీనిపై నిర్ణయం తీసుకోవాలి అని కోరారు.

**కూటమి కన్వీనర్‌గా నితీశ్‌ను చేసేందుకు యత్నాలు**

ఎన్నికల ముందు ఇండియా కూటమికి బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్‌ను కన్వీనర్ చేసేందుకు ప్రయత్నాలు జరిగాయని జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా అన్నారు. ఒకవేళ ఆయనకే నాయకత్వ బాధ్యతలు అప్పగించి ఉంటే ఆయన ఇండియా కూటమిలోనే కొనసాగి ఉండేవారని పేర్కొన్నారు. ఓ మీడియా సంస్థకు ఇంచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇండియా కూటమిలో కాంగ్రెస్ నాయకత్వంపై వ్యక్తమవుతున్న భిన్నాభిప్రాయాలపైనా ఒమర్ అబ్దుల్లా స్పందించారు. దేశవ్యాప్తంగా ఆ పార్టీకి ప్రాతినిథ్యం ఉందని, పార్లమెంట్‌లో అతిపెద్ద పార్టీగా ఉందని గుర్తు చేశారు. ప్రతిపక్షాల్లోని ఏ ఇతర పార్టీకి గుర్తింపు లేదన్నారు. అయితే, నాయకత్వ హోదాలో ఉన్న పార్టీ తగిన రీతిలో స్పందించడం లేదనేదే కూటమి పార్టీల్లో అసహనానికి కారణమని పేర్కొన్నారు.కూటమిని నడపడంలో కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ సమర్థంగా వ్యవహరించారని ఒమర్ కొనియాడారు. ఇండియా కూటమి ఏర్పాటులో ఆమె పాత్ర కీలకమని వ్యాఖ్యానించారు. అయితే, ఇండియా కూటమికి నాయకత్వం వహించడానికి మమతా బెనర్జీ ముందుకు రావడం, దానికి లాలూ, శరద్ పవార్ వంటి నేతలు మద్దతు పలకడంపై స్పందిస్తూ.. పార్టీల మధ్య పొరపొచ్చాలు సహజమన్నారు. ఇలాంటి చిన్న చిన్న సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించుకుంటే.. వివాదాలు ముదరవని పేర్కొన్నారు. కాగా.. 2019లో ఆర్టికల్ 370 రద్దవ్వడంతో రాష్ట్ర హోదా కోల్పోయి కేంద్రపాలిత ప్రాంతంగా మారిన తర్వాత జమ్మూకశ్మీర్‌లో జరిగిన తొలి అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్ (ఎన్‌సి) విజయం సాధించిన సంగతి తెలిసిందే.

### నేను ఎలాంటి

# రాజీనామా చేయలేదు..

### క్లారిటీ ఇచ్చిన మహారాష్ట్ర కాంగ్రెస్ చీఫ్



**ముంబయి :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమికి బాధ్యత వహిస్తూ ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు నానా పటోలే రాజీనామా చేశారంటూ వచ్చిన వార్తలను ఆయన కొట్టివేశారు. తాను ఎలాంటి రాజీనామా చేయలేదని క్లారిటీ ఇచ్చారు. వాస్తవానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా తన పదవీకాలం మూడేళ్లు మాత్రమేనని, కానీ తాను నాలుగేళ్లుగా అధ్యక్ష పదవిలో కొనసాగుతున్నానని ఆయన చెప్పారు. అయినా తాను పార్టీ రాష్ట్ర అధ్యక్ష పదవికి పోటీ చేయడం, చేయకపోవడం అనేది తమ పార్టీ అంతర్గత వ్యవహారమని పటోలే వ్యాఖ్యానించారు. అయితే ప్రతి ఒక్కరికీ పార్టీ కోసం పనిచేసే అవకాశం దక్కాలని ఆయన అభిప్రాయపడ్డారు. మా పార్టీ గెలిచిన క్రెడిట్ తాను ఎన్నడూ తన ఖాతాలో వేసుకోలేదని, అదేవిధంగా అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఓటమికి కూడా ప్రతి ఒక్కరూ బాధ్యులేనని ఆయన అన్నారు. కాగా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలోని ప్రతిపక్ష మహా వికాస్ అఘాడీ కూటమి విజయం సాధిస్తుందని అంతా భావించారు. కానీ అందరి అంచనాలను తలకిందులు చేస్తూ మళ్లీ బిజెపి నేతృత్వంలోని మహాయుతి కూటమికే మరాఠీ ప్రజలు పట్టంకట్టారు. దాంతో దేవేంద్ర ఫడ్నవీస్ నేతృత్వంలో సంకీర్ణ సర్కారును ఏర్పాటు చేశారు. ఏక్‌నాథ్ షిండే శివసేన పార్ట అధ్యక్షుడు ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్ ఎన్సీపీ పార్టీ చీఫ్ అజిత్ పవార్ ఉప ముఖ్యమంత్రులుగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.

# విజయానికి వైకల్యం

## అవరోధం కాదు – గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ



**ప్రజాపక్షం/హైదరాబాద్:** వైకల్యం విజయానికి అవరోధం కాదని నిరూపించారని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ పేర్కొన్నారు. బేగంపేటలోని ఆదిత్య మెహతా ఫౌండేషన్ 'ఇన్ఫినిటీ పారా స్పోర్ట్స్ అకాడమీ'లో ఆధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకున్న హై పెర్ఫార్మెన్స్ అకాడమీని గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వరల్డ్ ఎబిలిటీ గేమ్స్ 2024లో పతకాలు సాధించిన పారా అథ్లెట్లను సత్కరించారు. ఈ సందర్భంగా జిష్ణుదేవ్ వర్మ మాట్లాడుతూ కష్టాలపై సంకల్ప బలం సాధించిన విజయం అన్నారు. ఈ క్రీడాకారులు అసమానతలను ధిక్కరించారన్నారు. అవిశ్రాంతంగా శిక్షణ పొంది, అసాధారణ మైలురాళ్లను సాధించారన్నారు. ఇది సంకల్పంతోనే సాధ్యమైందన్నారు. వీరి ప్రయాణం స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ అకాడమీలో సౌకర్యాలు నిజంగా ప్రపంచ స్థాయిలో ఉన్నాయన్నారు. క్రీడాకారులను శక్తివంతం చేయడంలో ఆదిత్య మెహతా ఫౌండేషన్ నిబద్ధత తిరుగులేనిదన్నారు. ఆదిత్య మెహతా ఫౌండేషన్ ఒక వేదిక మాత్రమే కాదని, కలలను సాకారం చేసే కేంద్రం అన్నారు.థాయ్‌ర్లాండ్ లో జరిగిన వరల్డ్ ఎబిలిటీ గేమ్స్‌లో దేశానికి కీర్తి తీసుకొచ్చిన పారా అథ్లెట్లను, జాతీయ, అంతర్జాతీయ పారా అథ్లెట్లను గవర్నర్ సత్కరించారు. పారా సైక్లిస్టులు అర్షద్ షేక్, జ్యోతి గదేరియా.. వీరు పారా లింపిక్స్‌లో భారత్‌కు ప్రాతినిధ్యం వహించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డ్ సిఇఒ డి.మధుకర్ నాయిక్, ఆదిత్య మెహతా ఫౌండేషన్ ట్రస్టీ, ఎలికో లిమిటెడ్ వైస్ చైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ వనిత దాట్ల,గౌరవ అతిథిగా జవహర్ నవోదయ విద్యాలయ దక్షిణ విభాగ ఉప కమిషనర్, ప్రాంతీయ అధిపతి టీ గోపాలకృష్ణ పాల్గొన్నారు.

### జమ్ముకశ్మీర్‌కు గౌరవప్రదమైన శాంతి కోసం

# పోరాటాన్ని పునరుజ్జీవింపజేయాలి

### పిడిపి జనరల్ కౌన్సిల్ సమావేశం తీర్మానం



**శ్రీనగర్ :** కశ్మీర్ సమస్య పరిష్కరించడానికి అన్ని ప్రజాస్వామిక, రాజ్యాంగ పద్ధతులనుఉపయోగిస్తూ జమ్ముకశ్మీర్‌కు గౌరవప్రదంగా శాంతికోసం తన పోరాటాన్ని పునరుజ్జీవింపజేయాలని పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ (పిడిపి) శనివారం నిర్ణయించింది. కశ్మీర్ ప్రత్యేక హోదా పునరుద్ధరణ నిర్ణయం భాగంగానే ఉన్నది. పిడిపి అధినేత మెహబూబా ముఫ్తీ అధ్యక్షతన ఇక్కడ జరిగిన పార్టీ జనరల్ కౌన్సిల్ సమావేశంలో ఈ తీర్మానాన్ని ఆమోదించింది. పార్టీ తన పునాది సూత్రాలపట్ల అచంచల నిబద్ధతను కలిగి ఉండాలని పునరుద్ఘాటించింది. 'మేం జమ్ముకశ్మీర్ కోసం గౌరవప్రదమైన శాంతియుత పోరాటాన్ని పునరుజ్జీవింపచేయడానికి తీర్మానించాం.'జమ్ముకశ్మీర్ ప్రజలు భారత రాజ్యాంగం కింద 2019 సంవత్సరం ఆగష్టు 5 నాటి వరకు అనుభవించిన జమ్ముకశ్మీర్‌కు పూర్వపు ప్రత్యేక రాష్ట్ర హోదా పునరుద్ధరణకు అన్ని ప్రజాస్వామిక, రాజ్యాంగ పద్ధతులను అవలంబించాలి' అని తీర్మానంలో పేర్కొన్నట్లు పిడిపి తెలిపింది. భారతదేశంలోని ముస్లింలకు వ్యతిరేకంగా ద్వేషభావం నానాటికి పెరిగిపోవడం పట్ల పార్టీ తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ హింసకు అడ్డుకట్ట వేయడానికి బదులు తప్పుడు వివరణలతో అగ్నికి ఆజ్యం పోస్తున్నారని ఆరోపించింది. ముస్లింలను లక్ష్యంగా చేసుకోవడం ఏమాత్రం న్యాయం కాదని పిడిపి సూచించింది. రాజకీయ ఖైదీలను వెంటనే విడుదల చేయాలని పిడిపి జనరల్ కౌన్సిల్ ఈ సందర్భంగా కోరింది. భారతదేశ వ్యాప్తంగా ఉన్నటువంటి వివిధ జైళ్లలో ఉన్నటువంటి రాజకీయ ఖైదీలపై స్థితిగతులపై తక్షణమే సమీక్షించి ఈ విడుదల ప్రక్రియను చేపట్టాలని సమావేశం డిమాండ్ చేసింది. ఇటీవల జమ్ముకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలలో పిడిపి గెలుపు ఓటముల కారణాలు, పనితీరు సామర్థ్యాలను సమీక్షించింది. అయితే పార్టీ అంచనాల ప్రకారం ఫలితాలు రాలేదన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేసింది. ఎన్నికైన ప్రజాప్రతినిధులు ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తారన్న విశ్వాసాన్ని పార్టీ సమావేశంలో అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

**PUBLIC NOTICE**

This Notice is hereby given to public at large and bank / financial institutions are hereby informed that the undersigned (Advocate) is investigating the title of below mentioned schedule property belongs to **Sri. Kanteshwaram Vidya Sagar S/o Late Kanteshwaram Gangadhar** has approached my client Fedbank Financial Service Limited, Nizamabad Branch for sanction of Mortgage Loan and offered the below mentioned property as collateral, which is acquired by him vide Partition Deed No. 2549/2020 and its instantaneous link document No. 316/1980, and it is represented that he lost slipped/ not possess the said original link Doct. No. 316/1980 for which he is offering, certified copies of said link document.
Hence, if any persons having or claiming any right, title, claim, demand or estate interest in respect of the said property or to any part thereof by way of sale, mortgage, possession or encumbrance of whatsoever nature or otherwise are hereby requested to intimate to the undersigned in writing at the address mentioned below of any such claim accompanied with all necessary and supporting documents within 7 days from the date of publication hereof, failing which it shall be presumed that there are no claims and that claims, if any, have been waived off and the undersigned shall proceed to issue a Title Certificate in respect of the same and my client will be proceed further for according above loan.

**Schedule of Property**

The Existing RCC Roofed Double storied House with open place, bearing new Municipal No. (10-9-331) and old Municipal No.10-9-899/33/5b, admeasuring 300.00 Sq.yards, Situated in ward No.10, Block No.9, at Sai Nagar Road Nizamabad Registration Sub-Dist. and Registration Dist. Nizamabad. **As Bounded By: - North:** House of Ramulu, **South:** House of Narender, **East:** House of Tooparam Murali Mohan & bothers, **West:** 30'-0" Wide Road.

**Sd/- Bagirthi Saya Reddy,**
**Advocate**
Plot No.70 HIG, New Housing Board Colony, Kanteshwar, Nizamabad
Cell: 9849437638

**Nizamabad**
**14-12-2024**


# పాప్‌కార్న్

## బారాముల్లాలో అరుదైన 'మార్ఖోర్'




అత్యంత అరుదైన క్షీరదం మార్ఖోర్‌ను జమ్మూకశ్మీర్‌లోని బారాముల్లా సమీపానగల మార్ఖా గ్రామంలో స్థానికులు గుర్తించారు. దారితప్పిన ఈ వన్యప్రాణిని అధికారులు రక్షించడంతో కథ సుఖాంతమైంది. అయితే, విచక్షణా రహితంగా అడవులను నరికివేయడం, ఖనిజాల కోసం తవ్వేయడం వంటి కారణాలతో అడవి జంతువులు దిక్కుతోచక, జనావాసాల్లోకి వచ్చేస్తున్నాయి. ఇప్పటికే చాలా రకాల జంతువుల ఉనికి కనుమరుగుకాగా, మార్ఖోర్ వంటి అరుదైన వన్యప్రాణులు అత్యంత ప్రమాదకర పరిస్థితులు ఎదుర్కొంటున్నాయి. కాజినాగ్ జాతీయ ఉద్యానవనం, నియంత్రణ రేఖకు సమీపంలో మార్ఖా గ్రామం ఉంది. దీనితో, ఆ ఉద్యానవనం నుంచే మార్ఖోర్ దారితప్పి ఉంటుందని అభిప్రాయపడుతున్నారు. 'కాప్రా ఫాల్కనేరి'గా పేర్కొనే మార్ఖోర్ అనేది దక్షిణాసియా, మధ్య ఆసియా పర్వయత ప్రాంతాలకు చెందిన పెద్ద అడవి జాతి మేక. ముఖ్యంగా ఇది పాకిస్తాన్, అఫ్గానిస్థాన్‌తోపాటు భారత్‌లోని కొన్ని ప్రాంతాల్లో కనిపిస్తుంది. వేగంగా అంతరిస్తున్న జంతువుల జాబితాలో మార్ఖోర్‌ను అధికారులు 2016లో చేర్చారు. ఈ జాతుల మాంసం, కొమ్ములు, చర్మాన్ని గతంలో విదేశాలకు ఎగుమతి చేసేవారు. అయితే, తర్వాతి కాలంలో ఈ ఎగుమతులను నిషేధించారు. ఇలావుంటే, మార్ఖోర్ పాకిస్తాన జాతీయ జంతువు. దాని విలక్షణమైన కొమ్ముల కారణంగా 'స్క్రూకొమ్ముల మేక' అని కూడా పిలుస్తారు. పాష్టో, పర్షియన్ పదాల నుంచి వచ్చింది. దీనికి 'పాములు తినేజాతి' అనే అర్థం ఉంది. పాకిస్తాన్, అఫ్గానిస్థాన్ సరిహద్దుల్లో గిరిజనులు మార్ఖోర్‌ను మాంసాహారిగానూ, పాములను తినే జంతువుగానూ భావించేవారు. ఆ నమ్మకమే దాని పేరుగా స్థిరపడింది. వీటి కొమ్ములు 160 సెంటీమీటర్ల పొడవు వరకూ పెరుగుతాయి. ఇది లేత గోధుమ, నలుపు రంగుల్లో ఉంటుంది. రుతువులను బట్టి దీని చర్మ మందం మారుతుంది. ఈ రకం జంతువులు 600 నుంచి 3,600 మీటర్లు (2000 నుంచి 11800 అడుగులు) ఎత్తులో ఉన్న పర్వత భాగంలో నివాసం ఉంటాయి. ఎంతటి ఏటవాలుగా ఉన్న కొండ లేదా పర్వతాన్నయినా ఇవి సులభంగా ఎక్కగలుగుతాయి.

## ఈ పక్షి వయసు 74 సంవత్సరాలు!



సాధారణంగా పక్షులు 5 నుంచి 10 సంవత్సరాల వరకు బతుకుతాయి. గద్దలు 8 నుంచి 10సంవత్సరాలు, డేగలు20 నుంచి 25సంవత్సరాలు జీవిస్తాయి. సముద్ర పక్షులు 30నుంచి అత్యధికంగా 50 సంవత్సరాలు బతుకుతాయి. కానీ అమెరికాలోని మిడ్‌వేలో కనిపించిన విజ్డమ్ అనే లేసన్ అల్బాట్రాస్ వయసు 74 సంవత్సరాలు. ఇటీవలే అది ఓ గుడ్డు పెట్టింది. అమెరికా జియోలాజికల్ సర్వే సంస్థ 1956లో విజ్డమ్‌ను తొలుత గుర్తించి. అధికారికంగా #333గా అధికారులు రికార్డు పుస్తకాల్లో రాసుకున్నారు. తరచు పరిశీలిస్తూ, సంరక్షిస్తూ దానితో అనుబంధం పెంచుకున్నారు. అనంతరం విజ్డమ్ అని నామకరణం చేశారు. ఇది లేసన్ ఆల్బాట్రాస్ (ఫోబాస్ట్రియా ఇమ్యుటబిలిస్) జాతికి చెందిన సముద్రపు పక్షి. ఉత్తర పసిఫిక్ అంతటా ఈ జాతి పక్షులు విస్తరించి ఉన్నాయి. వాయువ్య హవాయి దీవుల్లో ఇవి అత్యధిక సంఖ్యలో కనిపిస్తాయి. ప్రపంచంలోని లేసన్ అల్బాట్రాస్ సంఖ్యలో 99.7 శాతం అక్కడే ఉంటాయి. ఈ ఉష్ణమండ జలాల్లో విస్తరించి ఉన్న బహిరంగ సముద్రంలో ఈ పక్షులు ఎక్కువ సమయం గడుపుతాయి. ద్వీపాలలోని ఇసుక, పచ్చిక ఉన్న ప్రాంతాల్లో 94 శాతం సంతానోత్పత్తి జరుగుతుంది. మెక్సికో ద్వీపాలైన ఒహూ, కాయైతోపాటు జపాన్‌లోని కొన్ని ప్రదేశాల్లో లేసన్ అల్బాస్ట్రాస్‌లు కనిపిస్తాయి. ఈ పక్షి ఒక్క రోజులో కొన్ని వందల మైళ్లు ప్రయాణించగలుగుతుంది. లేసన్ అల్బాట్రాస్ నలుపుగోధుమ రంగులో ఉంటాయి. మొదటి ఈకలు, రెక్కల కింది భాగం తెల్లగా ఉంటుంది. ఆకర్షణీయమైన ఈ పక్షి జాతిలో విజ్డమ్ ప్రత్యేకతను సంతరించుకుంది. అత్యంత ఎక్కువ కాలం జీవించిన పక్షిగా రికార్డు పుస్తకాల్లోకి చేరింది.

## జియోగ్లిఫ్స్ అన్వేషణలో ఎఐ సాయం






కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్/ఎఐ) అనేక రకాలుగా మానవాళికి ఉపయోగపడు తున్నది. పురావస్తు తవ్వకాల్లోనూ ఎఐ కీలక పాత్ర పోషిస్తుందని పెరూలో జియోగ్లిఫ్స్ అన్వేషణ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయి. వందలాది రహస్యమైన నాజ్కాలైన్లను ఎఐ సాయంతో కనుగొన్నారు. సాధారణమైన జంతులకంటే అతి పెద్ద జంతువులు, మొక్కలు, ఊహాత్మకమైన జీవులను వరించడానికి ప్రసిద్ధి చెందిన సమూహాలాలను నాజ్కాలైన్స్‌గా పేర్కొంటారు. జియోగ్లిఫ్స్ అనేవి రాళ్లు, ధూళి లేదా కలప పరికరాలను ఉపయోగించి నేలపై వేసిన డిజైన్లు. దక్షిణ పెరూ ఉపరితలంపై రెండు సహస్రాబ్దాల క్రితం గీసిన జియోగ్లిఫ్స్ విభిన్న విషయాలను అందిస్తున్నాయి. ప్రధానంగా మొక్కలు, జంతువుల చిత్రాలు వాటిలో కనిపిస్తున్నాయి. వీటితోపాటు త్రిభుజాలు, ట్రాపెజాయిడ్‌లు, స్పిరల్స్ వంటి జామితీయ ఆకారాలు కూడా ఉన్నాయి. కొన్ని నమూనాలు ఖగోళ సంబంధమైన అంశాలను వివరించేందుకు సృష్టించినవిగా అంచనా వేస్తున్నారు. ఈ లైన్లను 1994లో యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశంగా ప్రకటించింది. ఆ ప్రాంతాలలోనే ఎఐ సాయంతో జియోగ్లిఫ్స్ అన్వేషణ కొనసాగుతున్నది.

**బిఎస్ఎస్ మైత్రేయి**

## చిక్కుల్లో సెలబ్రిటీలు

ఈవారంలో తెలుగు చలన చిత్ర రంగానికి చెందిన పాత, కొత్తతరం సెలబ్రిటీలిరువురు– మంచు మోహన్‌బాబు, అల్లు అర్జున్ వార్తల్లో వ్యక్తులయ్యారు. మొదటి ఘటనకు మూలం కుటుంబ తగాయిదా కాగా, రెండవది సినిమా థియేటర్ వద్ద తొక్కిసలాటలో ఒక మహిళ మృతి, ఆమె కుమారుడు తీవ్రగాయాలతో మృత్యువుతో సాగిస్తున్న పోరాటం ఉదంతం. ఈ రెండూ వాస్తవానికి విస్తృత ప్రజానీకానికీ, వారి జీవన సమస్యలకు సంబంధించినవి కావు. అయితే ఇద్దరు ఆకర్షణీయమైన సినీ రంగానికి చెందిన ప్రముఖులు కావటం, ఎలక్ట్రానిక్ మీడియా అధిక ఫోకస్ పెట్టటం అవి ప్రజల్లో పెద్ద చర్చనీయాంశాలైనాయి. ప్రభుత్వాన్ని బదనాం చేయటమే పనిగా పెట్టుకున్న ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి నాయకుల వ్యాఖ్యలు, నిందారోపణలు ఆ పార్టీల డొల్లతనాన్ని బహిర్గతం చేశాయి.

మోహన్‌బాబు దాడి కేసు– ఆఘటన, కొద్దిరోజుల ముందు నుంచి ఆయన–చిన్న కుమారుడు మనోజ్ మధ్య జరుగుతున్న ఆస్తి గొడవల కొనసాగింపు. మోహన్‌బాబు నివాసం ఉంటున్న జల్‌పల్లిలోని భవనంలో భాగానికో, మొత్తానికో మనోజ్ కొంతకాలంగా ఘర్షణ పడుతున్నట్లు, మోహన్‌బాబు, పెద్ద కుమారుడు విష్ణు ఒక పక్షంగా, మనోజ్ డిమాండ్‌ను తిరస్కరిస్తున్నట్లు వెల్లడవుతోంది. కుటుంబానికి ఇష్టం లేని మనోజ్ వివాహం దరిమిలా మనస్పర్థలు మొదలైనట్లున్నది. మోహన్‌బాబు ఇంట్లో ఘర్షణలో మనోజ్‌కు కాలికి గాయమై అతను చికిత్సకై ఆసుపత్రికి రావటంతో ఈ ఉదంతం వెలుగు చూచింది. ఈలోపు మోహన్‌బాబు, మనోజ్ ఇద్దరూ ప్రైవేటు సెక్యూరిటీ (బౌన్సర్లు) పెట్టుకున్నారు. తర్వాత మనోజ్ తన బౌన్సర్లను, మీడియా వారిని వెంటపెట్టుకుని మోహన్‌బాబు ఇంటికి వెళ్లి గేటు తీయకపోవటంతో దాన్ని విరగొట్టుకుని లోపలికి చొరబడటం, ఆగ్రహోదగ్రుడైన మోహన్‌బాబు టివి9 రిపోర్టర్ నుండి మైకు లాక్కుని దానితో అతన్ని బలంగా కొట్టటం, అంతకుముందే పోలీసుల వద్ద కేసులు పెట్టుకోవటంతో ఈ ప్రైవేటు కుటుంబ వైరం పబ్లిక్ ఇష్యూ అయింది. రిపోర్టర్ రింజిత్‌కు కన్ను–చెవి మధ్య సున్నితమైన ఎముక చిట్లడంతో ఆపరేషన్‌తో సరిచేశారు. మీడియాపై దాడి చేసినందుకు మోహన్‌బాబు బహిరంగ క్షమాపణ చెప్పాలని జర్నలిస్టు సంఘాలు ఆందోళన చేసినా మోహన్‌బాబు చలించకపోవటం అతని మూర్ఖత్వానికి నిదర్శనం. దాంతో ఆయనపై హత్యాయత్ననేరంతో కేసు నమోదైంది. రెండ్రోజులు ఆసుపత్రిలో పడుకుని ఆరోగ్యంతో ఆయన ఇంటికి తిరిగి వచ్చినా పోలీసు ఇంటరాగేషన్‌కు శనివారం సాయంత్రం వరకు ఆయన దొరక లేదు. అస్వస్థులుగా ఉన్నారని కుటుంబం పోలీసులకు సమాచారం ఇచ్చింది. మోహన్ బాబును పోలీసులు అరెస్టు చేస్తే, అల్లుఅర్జున్ అరెస్టుపై వ్యాఖ్యాల్లాగా, అది తప్పని రాజకీయ నాయకులు ఖండించకపోవచ్చు. ఎందుకంటే ఇది మీడియాపై దాడి కేసు కదా! చట్టం తన పని తాను చేసుకుపోవాలి.

**ప్రజాపక్షం 15-12-2024, ఆదివారం**

అల్లుఅర్జున్‌పై హత్య కేసు—అది ఇరుపక్షాల విషాదం. పుష్ప– 2, దిరూల్ అఖండ విజయాన్ని తనివి తీరా అనుభవించకుండా హత్య కేసులో నిందితుడిగా నమోదు కావటం ఆయనకు విషాదమైతే, ఆ సినిమా ప్రీమియర్ షో చూసి తరించాలని సినిమా థియేటర్‌కు వచ్చిన సాధారణ అభిమాని కుటుంబంలో భార్య తొక్కిసలాటలో మృతి చెందటం, కుమారుడు జీవన్మరణ పోరాటంలో ఉండటం, ఆ కుటుంబానికి పెను విషాదం. రెండ్రోజుల తర్వాత అల్లు అర్జున్ ఆ దుర్ఘటన తెలుసుకుని, ఆకుటుంబానికి సంతాపం తెలియజేస్తూ, రూ.25లక్షలు ఆర్థిక సహాయం ప్రకటించి, ఆ కుటుంబానికి అండగా ఉంటానని చెప్పటం మానవత్వం. అయితే హతురాలి భర్త ఫిర్యాదు చేసినందున పోలీసులు తమ ప్రాథమిక దర్యాప్తు ప్రకారం 11 మందిపై కేసు నమోదు చేశారు. వారిలో 11వ నిందితుడు అల్లు అర్జున్. ఇది క్రిమినల్ కేసు కాబట్టి అరెస్టులు తప్పనిసరి.

లీగల్ మార్గాలను వినియోగించుకోవటమే నిందితునికున్న అవకాశం. శుక్రవారం అదే జరిగింది. ట్రయిల్ కోర్టు జుడీషియల్ రిమాండ్ విధించినా—హైకోర్టు 4వారాల తాత్కాలిక బెయిలు మంజూరు చేసింది. ఆయన దాఖలు చేసిన క్యాష్ పిటిషన్‌ను హైకోర్టు అనుమతిస్తే అర్జున్ అప్పుడు కేసు నుంచి డిచ్ఛార్జి అవుతారు. లేదా కేసుపై విచారణ, తీర్పు పర్యవసానాన్ని నిర్ణయిస్తుంది.

తొక్కిసలాటకు అల్లు అర్జున్ బాధ్యుడా, కాదా అనేదే ఈ కేసులో తేలాల్సిన ముఖ్యమైన అంశం. ఆయన సెలబ్రిటీ కాబట్టి అరెస్టును తప్పుపట్టటం సరైంది కాదు. ప్రతిపక్ష పార్టీల ఆరోపణలకు సమాధానంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చెప్పినట్లు సామాన్యులకు, సెలబ్రిటీలకు వేర్వేరు చట్టాలుండవు కదా! ఫిర్యాదుల విచారణ ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి చర్యలు తీసుకుంటారు. చట్టపాలనను అందరూ గౌరవించాలి

## త్యాగాలతో పునీతమైన భారత కమ్యూనిస్టు పార్టీ



సురవరం సుధాకరరెడ్డి
సిపిఐ మాజీ ప్రధాన కార్యదర్శి
మాజీ ఎంపి


భారత కమ్యూనిస్టు పార్టీ ఈ డిసెంబర్ 26వ తేదీన 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని 100వ సంవత్సరంలోకి అడుగుపెడ్తుంది. మనం మన ప్రియమైన కమ్యూనిస్టు పార్టీ శత వార్షికోత్సవం జరుపుకోబోతున్నాం. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఆ తర్వాత దేశ ప్రజల సామాజిక, రాజకీయ, ఆర్థిక హక్కుల కోసం సుదీర్ఘమైన, గర్వకారణమైన పోరాటాలు అనేకం నడిపింది. ప్రపంచంలోని అనేకానేక ఇతర కమ్యూనిస్టు పార్టీల లాగా 1917లో రష్యాలో జరిగిన మహా విప్లవం స్ఫూర్తితో ఈ దేశంలో కమ్యూనిస్టు పార్టీని నిర్మించుకున్నాం. 1925కు ముందు కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు చేయడానికి విదేశాలలో కొన్ని ప్రయత్నాలు జరిగినాయి. అయితే సఫలం కాలేదు. విప్లవకారులైన యువకులు ఈ ప్రయత్నాలు చేశారు కానీ అవి విజయవంతం కానందున 1925 డిసెంబర్ 26 మనం భారత దేశంలో అప్పటికే కమ్యూనిస్టు అభిప్రాయాలు కలిగినవారు దేశం నలుమూలల నుండి కాన్పూర్‌లో సమావేశమై భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావాన్ని ప్రకటించారు.

బ్రిటిష్ సామ్రాజ్యవాదులు కమ్యూనిస్టులను అరెస్టు చేసి అనేక తప్పుడు కేసులు పెట్టి దశాబ్దాల పాటు జైళ్లలో పెట్టారు.అంతకు ముందు అనేకమంది విప్లవకారులు బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటాలు నడిపారు. వారి లక్ష్యం దేశ స్వాతంత్ర్యం, వలసవాదాన్ని పారద్రోలడమేగాక భారతదేశాన్ని వర్గదోపిడీ నుండి నిర్మూలించేందుకు విప్లవ పార్టీ ఆవశ్యకత దాన్ని గుర్తించిన మేధావులు, సమరశీల యువకులు భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భావానికి పూనుకున్నారు. సి.పి.ఐ. సుదీర్ఘమైన పోరాటాలతో స్వాతంత్ర్యం కోసం పోరాడింది.స్వాతంత్ర్యం తరువాత ప్రధాన ప్రతిపక్షంగా పార్లమెంటులో పనిచేసింది. వాస్తవానికి పార్టీపై నిషేధం ఎత్తివేతకు తొలి ఎన్నికలకు ఎక్కువ సమయం లేకపోయినా పార్టీ ఈవిజయాలు సాధించడానికి ప్రధానమైన కారణం దేశవ్యాపితంగా అనేక పోరాటాలు సాగించడమే.సంస్థానాల విలీనంలో ప్రధాన పోరాటం కమ్యూనిస్టులది.భారతదేశంలో అతిపెద్ద దైన నైజాం సంస్థానం అత్యంత నికృష్ట పరిస్థితుల్లో ఉండింది. వెట్టిచాకిరి, తీవ్రమైన దోపిడీ, లక్షలాది ఎకరాల భూ కేంద్రీకరణ ప్రజలను తీవ్ర దారిద్ర్యానికి గురిచేసింది.

సి.పి.ఐ. నాయకత్వం మాత్రమే మహత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం జరిపించింది. అలాగే కేరళలో పొన్నప్రవాయలార్ పోరాటం కమ్యూనిస్టుల నాయకత్వం కిందనే జరిగింది. మణిపూర్‌లో రాచరికానికి వ్యతిరేకంగా కమ్యూనిస్టుల నాయకత్వాన సాయుధ పోరాటం జరిగింది. ఇవి కాక అనేక ఇతర రాష్ట్రాల్లో జాతీయ ఉద్యమంతో కలిసి పోరాడింది. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమాలు, మహోత్తర ఉద్యమాలు నడిపింది. శ్రామికులను సమీకరించి యూనియన్లు ఏర్పాటుచేసి వారి హక్కుల కోసం, ఎనిమిది గంటల పనిదినం కోసం, న్యాయబద్ధమైన వేతనాల కోసం, ఉద్యోగ భద్రత కోసం, సామాజిక భద్రత కోసం పోరాడిరది. విద్యార్థి సంఘాలు ఏర్పాటుచేసి ఉద్యమాలు నిర్వహించింది. రైతు సంఘాల ద్వారా దున్నేవాడికి భూమి కోసం, న్యాయమైన ధరల కొరకు పోరాటాలు నిర్వహించింది. మహిళా సంఘాల ద్వారా వారిలో చైతన్యం పెంపొందించి వారికి హక్కులు, సమాన వేతనాలు, వీటన్నింటి కోసం పోరాడింది. అందువల్లే స్వతంత్ర భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఒక ముఖ్యమైన రాజకీయ పార్టీగా రూపొందింది. 1946లో బొంబాయిలో జరిగిన నావికుల తిరుగుబాటుకు మద్దతిచ్చింది. వారికి ఆహారం అందజేసింది. పార్టీ ప్రధానంగా స్వతంత్ర ప్రజాసంఘాలను నిర్మించి, వాటి ద్వారా ప్రజా సమస్యల మీద పోరాటాలు నడిపింది.1936 నుండి ప్రధాన కార్యదర్శిగా ఉన్న పి.సి. జోషి నాయకత్వాన ప్రజా సంఘాలు పెరిగి విస్తృతమైన పార్టీ నూతన ప్రాంతాలకు విస్తరించింది. తర్వాత వచ్చిన నాయకులందరు పార్టీని బలోపేతం చేశారు. దేశంలో చాలా ప్రతిష్ట పొందిన గొప్ప రచయితలు, కవులు, మేధావులు, సైంటిస్టులు ఇలాంటి వారంతా కమ్యూనిస్టు పార్టీ వెనుక ఉండి పని చేశారు. మన ప్రజా పోరాటాలలో అనేక వేలమంది ప్రాణ త్యాగం చేశారు. జైళ్ళకు వెళ్ళారు. చిత్రహింసలపాలయ్యారు.

కమ్యూనిస్టు పార్టీ పుట్టుక నుండి అనేక రకాలైన తప్పుడు ఆరోపణలకు గురైంది. విదేశీ సిద్ధాంతమని, విదేశీ ఏజెంట్లు విదేశీ డబ్బులతో పనిచేస్తారని తదితర ప్రచారాలు చేశారు. కమ్యూనిస్టులు కుటుంబ వ్యవస్థను నమ్మరని దేశం నాశనం అవుతుందని ప్రచారాలు చేశారు. వీటికి తమ పోరాటాల ద్వారా కమ్యూనిస్టు పార్టీ జవాబు చెప్పింది జోషి, గాంధీ లేఖలు ఈ రకమైన ఆరోపణలకు కచ్చితమైన జవాబులు చెప్పాయి.ఆ తర్వాత కాలంలో పార్టీ అనేక రకాలైన ఇబ్బందులకు, చీలికలకు గురైంది. పార్టీ నష్టపోయింది. పార్టీలో చీలిక పార్టీని బలహీనం చేసింది. ప్రాంతీయ పార్టీల ఆవిర్భావం, పెట్టుబడిదారీ వ్యవస్థ ప్రాథమిక అభివృద్ధి వీటివల్ల ప్రజల్లో కొంత విభజన వచ్చింది. అయినాదేశవ్యాప్తంగా కమ్యూనిస్టులు వేరువేరుగా, ఐక్యంగా పోరాటాలు సాగిస్తూ వచ్చారు. కేరళ, పశ్చిమ బెంగాల్, త్రిపుర రాష్ట్రాలలో కమ్యూనిస్టు ప్రభుత్వాలు ఏర్పడ్డాయి. అంతేకాకుండా మన నినాదాలు ఇతర బూర్జువా పార్టీలు అంగీకరించాల్సి వచ్చింది. భూ సంస్కరణలు ప్రభుత్వాలు అరకొరగానైనా అమలుచేయాల్సి వచ్చింది. కార్మికులకు ఎనిమిది గంటల పని దినం, ఉద్యోగ భద్రత, పెన్షన్లు తదితరం కమ్యూనిస్టుల పోరాటాల వల్లనే సాధించబడ్డాయి. సంక్షేమ కార్యక్రమాలు కమ్యూనిస్టుల వల్లే సాధింపబడ్డాయి.

వంద సంవత్సరాలలో మీరేం సాధించారని మన ప్రత్యర్థులు, వ్యతిరేకులు గేలి చేస్తారు. అధికారంలోకి రాలేదు కదా అని ప్రశ్నిస్తారు. అధికారంలోకి రాకపోయినా ప్రజలను చైతన్యవంతులను చేసి ప్రశ్నించడం నేర్పించాము. వర్గ దోపిడీకి వ్యతిరేకంగా, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాటాలు నేర్పించాము. వారి హక్కుల సాధనకు అండగా నిలబడ్డాము. 8 గంటల పనిదినం, శ్రమజీవులకు ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కొంత మేరకు సాధించాము. తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా హైదరాబాదు సంస్థాన రాచరిక ఫ్యూడల్ పాలన బద్దలుగొట్టి భారత యూనియన్‌లో విలీనం చేయటంలో ప్రధాన పాత్ర వహించాము. భూ సంస్కరణలను దేశ అజెండాలోకి తెచ్చాము. ప్రభుత్వాలు భూముల్ని పంచడానికి నిరాకరిస్తే, సి.ఆర్. నాయకత్వాన భూపోరాటాల ద్వారా లక్ష ఎకరాల భూమిని పేద




ప్రజలకు పంచాము. భాషాప్రయుక్త రాష్ట్రాల కోసం పోరాడి సాధించాము. పంజాబులో, కాశ్మీర్‌లో వేర్పాటువాదులకు వ్యతిరేకంగా దేశ భౌగోళిక సమగ్రతను కాపాడాము. సెక్యులర్ భారత్ కోసం పోరాడాము.ఫాసిజానికివ్యతిరేకంగా ప్రజలను చైతన్యవంతులను చేశాము. మతోన్మాద బి.జె.పి.ని అధికారంలోకి రాకుండా నిలువరించేందుకు బిజెపియేతర రాజకీయ పార్టీలను ఏకంచేసి, కొంతకాలం బి.జె.పి. అధికారంలోకి రాకుండా నిలువరించాము. రాజభరణాలు రద్దు చేయించాము. బ్యాంకులను జాతీయకరణ చేయించాము.

ప్రపంచంలో మొదటిసారి ఎన్నికల ద్వారా కేరళలో, ఆ తర్వాత బెంగాల్, త్రిపుర రాష్ట్రాలలో అధికారంలోకి వచ్చాము. ప్రతిపక్షంలో వుండి పార్లమెంటు, శాసనసభల్లో ప్రజా సమస్యలపై ప్రభుత్వాలను నిలదీశాము. ఈ 100వ సంవత్సరంలో మనం మన పార్టీని ఎలా బలోపేతం చేసుకోవాలో చర్చించుకోవాల్సిన సమయం. దేశంలో ఆర్.ఎస్.ఎస్. నియంత్రణలో ఉన్న బి.జె.పి. ఫాసిస్టు పాలన సాగిస్తున్నది. ప్రభుత్వరంగాన్ని ప్రైవేటురంగానికి అమ్మేస్తున్నది. పౌర హక్కులు కాలరాస్తున్నది. నియంతృత్వ పాలన సాగిస్తున్నది. కార్మికులు సుదీర్ఘ పోరాటాల ద్వారా సాధించుకున్న సౌకర్యాలు, హక్కులు, రిజర్వేషన్లు రద్దు చేస్తున్నది. ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడింది. రాజ్యాంగ సంస్థలను తమ పార్టీ అనుబంధ సంఘాలుగా మార్చి అధికార దుర్వినియోగం చేస్తున్నది. వీటికి వ్యతిరేకంగా సమరశీల పోరాటాలు, ఐక్య ఉద్యమాలు చేయాల్సి వుంది. తాత్కాలిక అపజయాలను అధిగమించి దోపిడీలేని సోషలిస్టు భారతాన్ని సాధించేందుకు అరుణ పతాకం సాక్షిగా సాగిపోదాం.

మన గత చరిత్ర గర్వకారణమైనది. అయితే మా తాతలు నేతులు తాగారని గొప్పలు చెప్పుకుంటే ప్రజలు సమీకరణకారు. మళ్ళీ మనం యుద్ధరంగంలోకి దిగాలి. ప్రజా సమస్యల మీద సమరశీల పోరాటాలు నడపాలి. సూత్రబద్ధమైన కమ్యూనిస్టు ఉద్యమ పునరైక్యత సాధించాలి. దాని ప్రాతిపదికపై విశాలమైన ప్రజాతంత్ర సెక్యులర్ ఐక్యత సాధించాలి. భారతదేశాన్ని ఫాసిస్టుల నుండి మనం రక్షించుకోవాలి. మనం ప్రజా పోరాటాలకు, కమ్యూనిస్టు ఉద్యమ వ్యాప్తికి పునరంకితం అవుదామని ప్రతిజ్ఞ చేద్దాం.

## 'తెలంగాణ తల్లి' పరిణామక్రమం

### రాజధాని సందడి

– బొమ్మగాని కిరణ్‌కుమార్

ఏడాది ప్రజాపాలన విజయోత్సవాల ముగింపు సందర్భంగా డిసెంబర్ 9 న రాష్ట్ర పరిపాలనా కేంద్రం డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో తెలంగాణ తల్లి 20 అడుగుల విగ్రహాన్ని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆవిష్కరించారు. ప్రతి ఏటా డిసెంబర్ 9వ తేదీన తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తామని అదే రోజు ఉదయం శాసనసభలో, సాయంత్రం విగ్రహావిష్కరణ సభలోనూ ప్రకటించారు. బిఆర్ఎస్ మినహా దాదాపు రాజకీయ పార్టీలు తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటును స్వాగతించాయి. బిజెపి సైతం చిన్నచిన్న అభ్యంతరాలు మినహా తప్పుబట్టలేదు. బిఆర్ఎస్ మాత్రం ఈ అంశాన్ని పెద్ద ఎత్తున ప్రజల్లోకి తీసుకెళ్ళి, భావోద్వేగ అంశంగా మార్చాలనే ప్రయత్నం చేసినప్పటికీ, సఫలం కాలేదు. ఇప్పటికే ఉన్న తెలంగాణ తల్లి విగ్రహాన్ని మారుస్తూ కొత్త విగ్రహం పెట్టడమేమిటని ఆపార్టీ ప్రశ్నిస్తోంది. ఎవరైనా భార్యను మార్చినోడు ఉన్నడు తప్ప తల్లిని మార్చారా? అని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు చేసిన వ్యాఖ్యల క్లిపింగ్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. దీంతో తెలంగాణ తల్లి విగ్రహం చర్చనీయాంశమైంది. బిఆర్ఎస్ కార్యాలయంలో తెలంగాణ భవన్‌లో ఉన్నదే తెలంగాణ తల్లి విగ్రహమా? అనే చర్చకు కూడా తెరలేచింది. అనేక మంది లోతుల్లోకి వెళ్ళారు.

### నాలుగు రకాల విగ్రహాలు

గతం నుంచి వర్తమానం వరకు పరిశీలిస్తే, తెలంగాణ తల్లికి సంబంధించి నాలుగు విగ్రహాలు ఉన్నాయి. అందరు కూడా ఉద్యమకాలంలో టిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటైన తెలంగాణ తల్లి విగ్రహమే మొదటిదని భావిస్తున్నారు. కానీ, అంతకంటే ముందే ఇంకో ఆకృతిలో తెలంగాణ తల్లి విగ్రహం ఉంది. బిజెపితో రాజకీయ రంగ ప్రవేశం చేసిన ప్రముఖ సినీ నటి విజయశాంతి తెలంగాణ విషయంలో ఆ పార్టీ వైఖరి పట్ల అసంతృప్తితో గుడ్‌బై చెప్పారు. ఆ తరువాత ఆమే సొంతంగా తల్లి తెలంగాణ పేరుతో 2005 జనవరి మాసంలో పార్టీ పెట్టి తెలంగాణ కోసం ఉద్యమానికి ప్రత్యక్షంగా రంగంలోకి దిగారు. మొట్టమొదటి సారిగా తెలంగాణ తల్లి విగ్రహం ఆవిష్కరింపబడింది.ఆమె చేతుల మీదుగానే.ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజపేట మండలం బేగంపేటలో సూదగాని వెంకటేశ్ అనే ఉద్యమకారుడి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటైంది. ఆవిగ్రహాన్ని 2007జనవరి 25న విజయశాంతి ఆవిష్కరించారు. ఆ విగ్రహానికి ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అధికారికంగా ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి విగ్రహానికి దగ్గరి పోలికలు ఉన్నాయని శాసనమండలిలో చర్చ సందర్భంగా పట్టభద్రుల ఎంఎల్‌సి మల్లన్న కూడా చెప్పారు. ఇక బిఆర్ఎస్ నేతలు చెబుతున్న తెలంగాణ తల్లి విగ్రహం మొదటి కాదు, రెండవది. ఈ విగ్రహానికి నిర్మల్‌కు చెందిన బి.వి.ఆర్. చారి రూపకల్పన చేశారు. తలపై కిరీటంతో ఉండే ఈ విగ్రహాన్ని తొలిసారిగా తెలంగాణ భవన్‌లో 2007 నవంబర్ 15న టిఆర్ఎస్ అధ్యక్షుడు కె.చంద్రశేఖర్‌రావు ఆవిష్కరించారు. ఇక మూడవ విగ్రహం, 2022 సెప్టెంబర్ 17న గాంధీ భవన్‌లో ఆవిష్కరించారు నాటి టిపిసిసి అధ్యక్షుడుగా ఉన్న రేవంత్ రెడ్డి. ఈ విగ్రహం కాంగ్రెస్ జెండా రంగులతో పోలిన మూడు రంగుల్లో ఉంటుంది. తెలంగాణ తల్లి ఒక చేతిలో కట్టె ఉంటుంది. ఇక నాలుగవ విగ్రహం, తాజాగా డిసెంబర్ 9న అసెంబ్లీలో ప్రకటన, దానిపై సకల పార్టీల చర్చ, తరువాత జివొ ద్వారా అధికార ముద్రతో సచివాలయంలో ఏర్పాటైంది.










నాలుగు విగ్రహాలలో, తెలంగాణ భవన్‌లో ఏర్పాటైన విగ్రహం మినహా మూడు దాదాపు దగ్గరగా ఉంటాయి. ఆ విగ్రహాలకు కిరీటం ఉండదు. చేతిలో తెలంగాణలో పండే వరి, కంకి, సజ్జ పంటలు పట్టుకుని ఉంటుంది. బేగంపేట విగ్రహంలో అది కుడి చేతిలో ఉంటే, మిగతా రెండు విగ్రహాలలో ఎడమ చేతిలో ఉంటాయి. ఈ మూడు కూడా సామాన్య తెలంగాణ మాతృమూర్తి ప్రతిరూపానికి దగ్గరగా ఉన్నాయి. ఉద్యమకాలం నాటి విగ్రహం కుడి చేతిలో మక్క, సజ్జ కంకులు, ఎడమ చేతిలో బతుకమ్మ, తలపై కిరీటం ఉంటుంది. ఈ విగ్రహంపై కెసిఆర్ స్వంతంగా నిర్ణయం తీసుకున్నారని నాటి తెలంగాణ జెఎసి, నేటి ఎంఎల్‌సి కోదండరామ్ అన్నారు. తాను ఉద్యమకారులతో చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు సిఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

### ప్రయోజనం ఎవరికి?

మొత్తానికి తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు సందర్భంగా బిఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య పరస్పర ఆరోపణల యుద్ధమే జరిగింది. ఆ విగ్రహం తెలంగాణ తల్లి కాదు.. కాంగ్రెస్ తల్లి అని, దానిని తిరిగి గాంధీభవన్‌కు పంపిస్తామని బిఆర్ఎస్ నేతలు అన్నారు. బిఆర్ఎస్ ఎందుకంత తీవ్రస్థాయిలో స్పందించిందనే ప్రశ్నలు తలెత్తాయి. కిరీటంతో ఉండే తెలంగాణ తల్లి విగ్రహం తెలంగాణలో ఏర్పాటు చేసుకున్నారు. 2009 డిసెంబర్ 9న తెలంగాణ ఏర్పాటు ప్రకటన, తరువాత పరిణామాలతో ఇలాంటి నమూనాలో ఉండే విగ్రహాలేతెలంగాణలో చాలా చోట్ల ఏర్పాటయ్యాయి. తెలంగాణ ప్రక్రియ వెనక్కిపోవడంతో నాడు ప్రజలంతా జెఎసి ఆధ్వర్యంలో ఒక్కటై, అప్పటికే ఉద్యమ పార్టీగా ఉన్న టిఆర్ఎస్ ఆధ్వర్యంలో రూపొందించిన విగ్రహాన్నేఆవిష్కరించుకున్నారు. ఆ విగ్రహాన్ని మార్చితే ఉద్యమంతో తమ బంధం తగ్గుతుందేమోనని బిఆర్ఎస్ భావించింది. అందుకే ఆ అంశాన్ని పెద్ద ఎత్తున లేవనెత్తినా ఆ పార్టీ ఆశించిన స్థాయిలో ప్రజామద్దతు రాలేదు. కేవలం బిఆర్ఎస్ శ్రేణులకే అది పరిమితమైంది. ఎందుకంటే అధికారికంగా కొత్తగా సచివాలయంలో తెలంగాణతల్లి ఏర్పాటుద్వారా తెలంగాణ సమాజానికి కొత్త విషయాలు తెలిసాయి. పాత విగ్రహమే అధికారకమైందనే భావనలో చాలా మంది ఉన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్థాపించిన తెలంగాణ తల్లి విగ్రహమే అధికారయుతమైనదని తేలింది. అంతేకాకుండా పదేళ్ళ ఉద్యమ పార్టీ ప్రభుత్వంలో నాటి తెలంగాణ తల్లికి అధికారిక ముద్ర పడలేదని తెలిసి అందరూ ఆశ్చర్యపోయారు. అలాగే చర్చల సందర్భంగా అప్పటిదే తొలి తెలంగాణ విగ్రహం కాదని, బేగంపేటలో ఏర్పాటు చేసింది తొలి విగ్రహమనే విషయం కూడాచాలా మందికి ఇప్పుడే ఎరుకలోకి వచ్చింది. దీంతో బిఆర్ఎస్ వాదనకు బలంచేకూరలేదు.ఇక ఉద్యమ కాలంలో అందరి ఏకాభిప్రాయాన్ని పొందిన అందెశ్రీ విరచిత ''జయ జయహే తెలంగాణ జననీ జయకేతనం''పాటకు అధికారిక రాష్ట్ర గేయం ప్రతిపత్తి గత ప్రభుత్వ పాలనలో ప్రకటించలేదు. ఒక విధంగా డిసెంబర్ 9న అధికారికంగా తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేయడం, ప్రతిఏటా ఆ రోజున తెలంగాణ తల్లి ఆవరణ దినోత్సవాలు చేస్తామని ప్రకటించడం వ్యూహాత్మకమే. తెలంగాణ ఏర్పాటు ఘనతను తిరిగి తమ వైపునకు తిప్పుకునే ప్రయత్నం. డిసెంబర్ 9వ తేదీకి తెలంగాణలో ఒక ప్రాముఖ్యత ఉన్నది. 2009 డిసెంబర్ 9న కేంద్ర ప్రభుత్వం తరుపున హోంమంత్రి చిదంబరం తెలంగాణ ఏర్పాటు ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు చారిత్రాత్మ ప్రకటన చేశారు. ఆ తరువాత అనేక ఆటంకాలు ఏర్పడినా ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు ఆ ప్రకటనే ఊతం. తెలంగాణ స్వప్నాన్ని సాకారం చేసిన కాంగ్రెస్ అగ్రనేత సోనియాగాంధీ జన్మదినం డిసెంబర్ 9నే. తెలంగాణ వచ్చాక పదేళ్ళు పాటు టిఆర్ఎస్/ బిఆర్ఎస్ రాష్ట్ర ఏర్పాటు ఘనతను తమ ఖాతాలోనే వేసుకుంది. ఆ ఖ్యాతిలో కాంగ్రెస్‌దే ప్రధాన పాత్ర అని చెప్పేందుకు, అందులో సోనియాగాంధీ ప్రాధాన్యతను కూడా గుర్తు చేసుకునేందుకు ఏటా డిసెంబర్ 9న తెలంగాణ తల్లి అవతరణ దినోత్సవాలు కాంగ్రెస్ పార్టీకి ఒక వేదిక కానుంది. సచివాలయంలో విగ్రహావిష్కరణ రోజునే తొమ్మిది మంది తెలంగాణ ఉద్యమకారులు, రచయితలు, కవులను గుర్తిస్తూ, వారిని తామ్ర పత్రం, 300గజాలస్థలం, కోటి రూపాయల నగదుతో సత్కరిస్తామని ముఖ్యమంత్రి ప్రకటన చేయడం కూడా ప్రశంసలు అందుకున్నది. ఎందుకంటే ప్రభుత్వం గుర్తించినట్లు ప్రకటించిన గూడఅంజయ్య, గద్దర్,బండి యాదగిరి, అందెశ్రీ, గోరేటి వెంకన్న, సుద్దాల అశోక్ తేజ, జయరాజ్, పాశంయాదగిరి, ఎక్కాయాదగిరిరావులకు టిఆర్ఎస్ ఒకింత ప్రధాన పాత్ర పోషించిన మలి దశ ఉద్యమంలోనే కాకుండా అంతకుముందు నిర్బంధాలలో ఉద్యమానికి భూమిక వేసేందుకు జరిగిన కృషిలో విశేష పాత్ర పోషించారు. తెలంగాణ అంటే కేవలం గత ప్రభుత్వగుర్తించిన ఉద్యమకారులే కాదని, వెలుపల ఉన్న వారు కూడా ఉన్నారనే సంకేతాలను సమాజానికి ఇవ్వాలనే కాంగ్రెస్ లక్ష్యం నెరవేరింది. తెలంగాణ ఉద్యమం ఏ కొందరి సొంతమో కాదనే సందేశాన్ని జనంలోకి తీసుకెళ్ళగలిగింది. ప్రజాపాలన వారోత్సవాలు, తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వానికి సానుకూలత ఒనగూరింది. స్థూలంగా యాదాద్రి భువనగిరి జిల్లాలోని బేగంపేటలో తొలిసారిగా స్థాపించిన తెలంగాణ తల్లి విగ్రహంతో ఇటీవల ప్రభుత్వరం ఏర్పాటు చేసిన తెలంగాణ తల్లి అధికార విగ్రహానికి సమీప పోలికలు ఉన్నాయి.

# కెబిఆర్ పార్కు చుట్టూ ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు

ప్రాజెక్టుల నిర్మాణం కోసం భూసేకరణ ప్రక్రియ షురూ
మాజీ మంత్రి జానారెడ్డి, సినీ నటుడు బాలకృష్ణ ఇళ్లకు మార్కింగ్
భూసార పరీక్షలకు సన్నద్ధం అవుతున్న జిహెచ్ఎంసి



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** కెబిఆర్ పార్కు చుట్టూ చౌరస్తాలలో ఫ్లైఓవర్‌ల నిర్మాణానికి భారీగా మహానగర పాలక సంస్థ (జిహెచ్ఎంసి) భూసేకరణ జరుపుతోంది. సినీ నటుడు, ఎపి ఎంఎల్ఎ నందమూరి బాలకృష్ణ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీమంత్రి కె.జనారెడ్డి కుమారుడు, తదితరుల ఇళ్లను భూసేకరణలో తొలగించాల్సి వస్తోంది. బంజారాహిల్స్ ఫించన్ ఆఫీసు చౌరస్తా నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు వరకు రహదారిని 120 అడుగుల మేర విస్తరించే పనులకు మరో వందకు పైగా నిర్మాణాలను కూల్చాల్సి ఉందని అధికారులు చెపుతున్నారు. ఎవరెవరి ఇళ్లను ఎంత మేర తొలగించాలనే విషయమై తిరిగి సర్వే చేస్తున్నామని, త్వరలోనే రోడ్డు అభివృద్ధి ప్రణాళిక (ఆర్‌డిపి) రూపొందించి, భూసేకరణ చట్టం ద్వారా ఆస్తులను సేకరిస్తామంటున్నారు.

**గతంలోనే మార్కింగ్..**

జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 45లో కిలోమీటరు పొడవున పైవంతెన నిర్మాణ పనులు చేపట్టిన సమయంలోనే ఆ రోడ్డు కూడళ్లలోని కట్టడాలకు మార్కింగ్ చేశారు. ఆయా మార్కింగ్‌లపై మళ్ళీ వివాదాస్పందమవుతోంది. అధికారులను ఈ విషయమై వివరణ కోరగా రోడ్డు నెంబర్ 45లోని దివంగత సినీ నటుడు శ్రీహరి ఇంటిని చాలా వరకు తొలగించామని చెప్పారు. ఆయన కుటుంబ సభ్యులు మొదటి దఫాలోనే భూసేకరణకు ఒప్పుకున్నారు. అలాగే బాలకృష్ణను కూడా అడిగామని, ఆయన దాదాపుగా అంగీకారం తెలిపారు. బాలకృష్ణ ఇంట్లోని భద్రతా సిబ్బంది గది వరకు భూసేకరణ చేపట్టాల్సి ఉంటుందన్నారు.

**అసంతృప్తిలో బాలకృష్ణ, జానారెడ్డి ?**
కెబిఆర్ పార్కు చుట్టూ ట్రాఫిక్ సమస్యను పరిష్కరించేందుకు ఫ్లైఓవర్లు, అండర్ పాసులు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈక్రమంలో రోడ్ల విస్తరణలో భాగంగా బంజారాహిల్స్‌లో రోడ్ నెంబర్ 12లోని జానారెడ్డి ఇంటి కాంపౌండ్, జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్ 45లో ఉన్న బాలకృష్ణ ఇంటికి అధికారులు మార్కింగ్ చేశారు. బాలకృష్ణ ఇంటికి సుమారు ఆరు ఫీట్ల వరకు మార్కింగ్ చేశారు. అయితే తమ ఇళ్లకు మార్కింగ్ వేయడంపై జానారెడ్డి, బాలకృష్ణ అసంతృప్తిగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. కెబిఆర్ పార్కు చుట్టూ మొత్తం ఆరు జంక్షన్లలో ఆరు అండర్ పాస్‌లు రానున్నాయి. అలాగే ఒక పక్క నుంచి మరో పక్కకు ట్రాఫిక్ సమస్య లేకుండా 8 చోట్ల స్టీల్ బ్రిడ్జిలను నిర్మించనున్నారు. ఏడాదిన్నరలో ఈ పనులు పూర్తిచేయాలని జిహెచ్ఎంసి అధికారులు లక్ష్యం నిర్దేశించుకున్నారు. 2026 ఫిబ్రవరిలో జిహెచ్ఎంసి ఎన్నికలు జరిగే అవకాశముంది. ప్రస్తుతం ఉన్న పాలక మండలి గడువు అదే నెల 10న ముగియనుంది. ఈ లోపు పార్కు చుట్టూ కొన్నిచోట్ల అందుబాటులోకి తీసుకొచ్చే అవకాశం ఉంది.
కెబిఆర్ పార్కు చుట్టూ జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు, రోడ్ నెంబర్ 45, ఫిలింనగర్, మహారాజ్ అగ్రసేన్, క్యాన్సర్ ఆస్పత్రి, కెబిఆర్ పార్క్ ప్రవేశ మార్గం జంక్షన్లు ఉన్నాయి. ఇందులో జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ జంక్షన్, కెబిఆర్ ఎంట్రన్స్ జంక్షన్ల వద్ద రెండు చొప్పున స్టీల్ బ్రిడ్జిలు రానున్నాయి. మిగిలిన నాలుగు జంక్షన్లలో ఒక్కో స్టీల్ బ్రిడ్జిని నిర్మించనున్నారు. జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వద్ద ఒకదానిపై మరో ఫ్లైఓవర్ రానున్నాయి. చిరంజీవి బ్లడ్ బ్యాంక్ నుంచి రోడ్డు నెంబర్ 45 వైపు వచ్చే ఫ్లైఓవర్ పై భాగంలో 2 లేన్‌లలో ఉంటుంది. కెబిఆర్ పార్కు నుంచి రోడ్ 36 వైపు వెళ్లే 4 లేన్‌ల ఫ్లైఓవర్ కింద నుంచి వెళ్లనుంది. వీటికి సంబంధించి అన్ని అడ్డంకులు తొలగినట్లు అధికారులు చెబుతున్నారు. రోడ్ల విస్తరణ కోసం 87 ఆస్తులను సేకరిస్తున్నారు. ఇందులో మాజీ మంత్రి జానారెడ్డితో పాటు సినీ నటుడు బాలకృష్ణకు ఆస్తులు కూడా ఉన్నాయి. ఇప్పటికే ఈ ప్రాంతాలో ఓ దఫా మార్కింగ్ జరిగింది. టెండర్లు పూర్తికాగానే పనులు ప్రారంభించాలని అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. కెబిఆర్ పార్కుతో పాటు రోడ్ నెంబర్ 12ను విస్తరించనున్నారు. 100 అడుగుల మేర ఉన్న రోడ్డును 120 అడుగులకు పెంచనున్నారు. బాలాజీ టెంపుల్ జంక్షన్‌తో పాటు రోడ్డు విస్తరణకు ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.150 కోట్లను కేటాయించింది.

**నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కేసుతో జాప్యం..**
అయితే అండర్‌పాస్‌లు, ఫ్లైఓవర్ల నిర్మాణంతో కెబిఆర్ పార్కు గ్రీనరీపై ప్రభావం పడుతుందని పలువురు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్(ఎన్జీటి)ని ఆశ్రయించారు. ఎటువంటి ప్రభావం పడకుండా పనులు చేస్తామని, ఒకవేళ చెట్లు తొలగించాల్సి వస్తే వాటిని వేరేచోట ట్రాన్స్‌లోకేషన్ చేస్తామని అధికారులు చెబుతున్నారు. ఇక్కడ ఫ్లైఓవర్లు నిర్మించేందుకు ఆరేళ్ల కిందటే టెండర్లు ఆహ్వానించారు. కాంట్రాక్టరు ఎంపిక కూడా పూర్తయింది. పనులు ప్రారంభించే సమయంలో కథ అడ్డం తిరిగింది. పర్యావరణవేత్తలు జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించడంతో గుత్తేదారు పనులు చేపట్టలేకపోయారు. అప్పట్లో ఆరు కూడళ్లలో రూ.586కోట్లతో ఫ్లైఓవర్లు నిర్మించాలని జిహెచ్ఎంసి ప్రణాళికలు రూపొందించింది. గ్రీన్ ట్రిబ్యునల్ పనులు చేపట్టేందుకు అంగీకరం తెలపలేదు. తీర్పు వెలువడిన కొన్ని రోజులకు జిహెచ్ఎంసి టెండర్ల రద్దుకు గుత్తేదారును ఎంపిక చేసింది. అప్పటి నుంచి ఇప్పటి ఇటీవలి న్యాయస్థానంలో వాదోపవాదనలు జరిగాయి. ఫలితం లేదనుకున్న కొత్త ప్రభుత్వం, పాత ప్రణాళికను పక్కన పెట్టి హైదరాబాద్ సిటీ ఇన్నొవేటివ్ అండ్ ట్రాన్స్‌ఫర్మేటివ్ ఇన్‌ఫ్రాస్టక్చర్(హెచ్‌సిటీ)పేరుతో ఆరు కూడళ్లను కొత్తగా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. అంచనా వ్యయాన్ని కూడా రూ.1,200కోట్లకు పెంచింది. అందులో రూ.400కోట్ల మేర భూసేకరణ వ్యయం అయ్యే అవకాశం ఉందని అధికారుల అంచనాగా ఉంది.

**భూసార పరీక్షలకు మార్కింగ్..**

ఫ్లైఓవర్ నిర్మాణం చేపట్టే భూసార పరీక్షలు జరిపేందుకు మార్కింగ్ చేశారు. ఇందుకోసం సాంకేతికతను వినియోగించుకుంటున్నారు. భూసార పరీక్షలు జరిపే ప్రాంతంలో పిల్లర్లు వేయడానికి ఆ ప్రాంతం అనువుగా ఉంటుందా? ఉండదా? అనే విషయంపై తొలుత ఈ పరీక్షలు జరపనున్నారు. ఇందుకోసం ఎక్కడెక్కడ భూ పరీక్షలు చేపట్టాలో అందుకోసం స్థలాలను గుర్తించి, మార్కింగ్ చేశారు. ఇందుకు సంబంధించిన పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. కెబిఆర్ పార్కు చౌరస్తా నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్టు మీదుగా రోడ్డు నెంబర్45 బాలకృష్ణ ఇంటివైపు, సివిఆర్ న్యూస్ చౌరస్తా, భారతీయ విద్యాభవన్స్ స్కూల్ వైపు, అగ్రసేన్ చౌరస్తా, బంజారాహిల్స్ రోడ్డు నెంబర్ 12 వైపు ఈ ఫ్లైఓవర్లను నిర్మించే ప్రతిపాదనలు రూపొందించారు.




## రాష్ట్రంలోని అన్ని వసతి గృహాలకు ఒకే విధమైన డైట్‌ప్లాన్

స్పీకర్ ప్రసాద్‌కుమార్

**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి :** రాష్ట్రంలోని అన్ని సంక్షేమ హాస్టళ్లలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఒకే విధమైన డైట్ ప్లాన్‌ను ప్రవేశపెట్టారు. వికారాబాద్ జిల్లాలోని అన్ని వసతి గృహలకు ఒకే విధమైన డైట్ ప్లాన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రాంలోని మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాలలో, పాఠశాలలోని మహిళలు ఏర్పాటు చేసిన కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా హాజరైన స్పీకర్ మాట్లాడుతూ మైనార్టీ కళాశాల, పాఠశాలలోని స్టోర్‌రూమ్, వంటగది, సన్నబియ్యం నాణ్యతను పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.
రాష్ట ముఖ్యమంత్రి చేపట్టిన 40శాతం డైట్ చార్జీలు పెంచడం 200కాస్మొటిక్ చార్జీలు పెంచిన దానిని ప్రారంభించడం జరిగిందన్నారు. విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరారు. రాష్ట ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సద్వినియెగం చేసుకుని ఉన్నత లక్ష్యాల దిశగా ముందుకుసాగాలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడమే ప్రభుత్వ ముఖ్యలక్ష్యం అన్నారు. విద్యార్థులు మంచి స్థానంలో ఉండి తల్లిదండ్రుల కలలు నిజం చేయాలన్నారు.
**విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ :** వికారాబాద్ జిల్లా ఏడు మైనార్టీ గురుకుల కళాశాలలు ఉన్నాయని ఉపాధ్యాయుల సంకల్పంతో ముందుకు సాగాలని అన్నారు. విద్యార్థుల కోసం రాష్ట ప్రభుత్వం 40 శాతం పెంచి విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికమైన ఆహారం అందిచాలనే ఉద్దేశంతో కామన్ డైట్ ప్లాన్‌ను ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి నారాయణరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల, ఆర్‌డిఒ వాసుచంద్ర, కళాశాల ప్రిన్సిపల్ మహబూబ్ పాతిమా, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## 16న రాష్ట్ర వ్యాప్తంగా ఎంసిపిఐ (యు), ఎఐసిటియుల నిరసన

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** దేశ వ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16వ తేదీన రాష్ట వ్యాప్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ఎంసిపిఐ(యు), ఎఐసిటియుల సంయుక్త ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జరుగుతున్న ధర్నాలలో కార్మికవర్గం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంసిపిఐ(యు) తెలంగాణ రాష్ట కార్యదర్శి గాదగోని రవి విజ్ఞప్తి చేశారు. సంఘటిత రంగంలో ఉన్న కోట్ల మంది కార్మికవర్గం సృష్టించిన సంపదతో పెట్టుబడిదారులు బడా కార్పొరేట్ శక్తులుగా అభివృద్ధి అవుతూ ప్రపంచ కుబేరుల జాబితాలో చేరుతున్నారు అని, అదే ఉత్పత్తి సృష్టించిన కార్మికుడు మాత్రం చాలి చాలని వేతనాలతో కుటుంబంభారం మోసేక్రమంలో అప్పు ల ఊబిలో కూరుకు పోతున్నారన్నారు. అదే విధంగా అసంఘటిత రంగంలోని కోట్లాది మంది కార్మిక వర్గం కూడా ఎలాంటి కనీస వేతనం లేక, కార్మిక సంక్షేమ బోర్డులు లేక, పని గ్యారంటీ లేక అడ్డా మీది కూలీ పని, భవన నిర్మాణ రంగంలో, ఆటో కార్మికులుగా, షాప్‌లలో వర్కర్స్‌గా శ్రమ దోపిడీకి గురిచేస్తున్నారని తెలిపారు. నేటి నూతన ఆర్థిక, పారిశ్రామిక, కార్పొరేట్ విధానాలతో కార్మికవర్గం నిలువు దోపిడీకి గురవుతున్నదని, వస్తువు ఉత్పత్తి ద్వారా సంపద సృష్టించిన శ్రమజీవుల పోరాటాల ద్వారా వచ్చిన కార్మిక చట్టాలను రద్దు చేసి 4 కోడులుగా తీసుకువచ్చారన్నారు. అసంఘటిత కార్మికవర్గం కోసం సమగ్ర చట్టాలు తీసుకురావాలని, కనీస వేతన చట్టం అమలు చేయాలని నాలుగు కోడులను రద్దు చేసి గత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16న జిల్లా కలెక్టర్ ఆఫీసుల ముందు ప్రదర్శనలు, ధర్నాలను జయప్రదం చేయాలని కోరారు.

## నిఫ్ట్‌లో అడ్మిషన్ల కోసం ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లకు ఆహ్వానం

**ప్రజాపక్షం/కరీంనగర్:** నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ (నిఫ్ట్) హైదరాబాద్‌లో జులై 2025 విద్యాసంవత్సరానికి అడ్మిషన్లకు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్లు ప్రారంభమైనట్లు నిఫ్ట్ ప్రొఫెసర్లు అనంతఫణి, రామకృష్ణ, నరేష్‌కుమార్‌లు పేర్కొన్నారు. ఇప్పటికే అడ్మిషన్ల క్యాలెండర్ ప్రకటించడం జరిగిందన్నారు. శనివారం కరీంనగర్ ప్రెస్‌భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మెరుగైన ఉద్యోగ, ఉపాధి అవకాశాలున్న ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సు పట్ల తెలంగాణ రాష్ట్రంలో అవగాహన లేకపోవడం విచారకరమన్నారు. ఉత్తర భారతదేశం నుంచే అధిక సంఖ్యలో ఈ కోర్సు పట్ల అవగాహన ఉండి ఉన్నతంగా ఎదిగారని పేర్కొన్నారు. భారత ప్రభుత్వ టెక్స్‌టైల్స్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన నిఫ్ట్ ద్వారా ఎటువంటి డొనేషన్లు, మేనేజ్‌మెంట్ సీట్లు లేకుండా ఎంట్రన్స్ పరీక్షలో ప్రతిభ ఆధారంగానే సీట్లు కేటాయించబడతాయన్నారు. ఈ కోర్సులో అండర్ గ్రాడ్యుయేట్స్ ఫ్యాషన్ డిజైన్, టెక్స్‌టైల్, డిజైన్, యాక్సెరీ డిజైన్, నిట్‌వేర్ డిజైన్, లెదర్ డిజైన్, ఫ్యాషన్ కమ్యూనికేషన్, ఫ్యాషన్ టెక్నాలజీ ఉన్నాయని తెలిపారు. ఇంటర్మీడియట్, ఆపై అర్హతతో నిఫ్ట్‌లో అడ్మిషన్ పొందే అవకాశముంటుందన్నారు. అభివృద్ధి చెందుతున్న ప్రపంచంలో ఫ్యాషన్ వ్యాపారంలో నాయకత్వ స్థానాలను చేపట్టడానికి నిపుణులను అభివృద్ధి చేస్తుందన్నా రు. నిఫ్ట్ ద్వారా అద్భుతమైన ప్లేస్‌మెంట్ అవకాశాలతో గ్రాడ్యుయేషన్ స్థా యి, పోస్ట్ గ్రాడ్యుయేషన్ స్థాయి, డాక్టోరల్ ప్రోగ్రాంలలో కోర్సులను అందిస్తుందన్నారు. 2025 విద్యాసంవత్సరానికి గాను నవంబర్ 20 నుంచే ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రారంభమైందని, 6 జనవరి 2025తో గడువు ముగుస్తుందని తెలిపారు. రూ.5వేల ఫైన్‌తో జనవరి 7 నుంచి 9 వరకు ఆన్‌లైన్ రిజిష్ట్రేషన్‌కు అవకాశం ఉందన్నారు. ఫిబ్రవరి 9న ఎంట్రన్స్ పరీక్ష ఉంటుందని తెలిపారు. ఏప్రిల్ చివరిలో ఫలితాలు ప్రకటించి జూన్‌లో సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు www. nift.ac.in/admission లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ ఫీజు రూ.2500 ఉంటుందని, లేట్ ఫీజు రూ.5 వేలు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

# ఆరోగ్యకరమైన ఆహార విధానాన్ని తీసుకోవాలి

కమిషనర్ సివి ఆనంద్



**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఆరోగ్యకరమైన ఆహార విధానాన్ని తీసుకోవాలని.. క్రీడల వంటి పాఠ్యేతర కార్యకలాపాలలో పాల్గొనాలని.. ఇది ఆరోగ్యకరమైన వ్యక్తిత్వాన్ని నిర్మించడంలో సహాయపడుతుంది.. ఇది జీవితంలో రాబోయే సవాళ్లను ఎదుర్కోవడంలో, విభిన్న వ్యక్తుల ఆలోచనలతో వ్యవహరించడంలో సహాయపడుతుందని హైదరాబాద్ పోలీసు కమిషనర్ సివి ఆనంద్ విద్యార్థులకు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం గురుకులాలలో ఉన్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు, రాజకీయ నేతలు వసతి గృహాలను సందర్శించాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించడంతో శనివారం సివి ఆనంద్ ముషీరాబాద్‌లోని తెలంగాణ అల్పసంఖ్యాకుల గురుకుల పాఠశాలను సందర్శించారు. అక్కడ ఉన్న విద్యార్థులతో వారి సమస్యలు ,వారికి ఉన్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఇస్తున్న బ్రేక్ ఫాస్ట్, లంచ్, స్నాక్స్, డిన్నర్ విషయమై ప్రిన్సిపల్‌తో చర్చించారు. పిల్లలకు ఏ విధమైన డైట్ ఇస్తున్నారు వారిని అడిగి తెలుసుకున్నారు. ప్రిన్సిపాల్ కె.వాణిశ్రీ, సోషల్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ కె.చల్లా దేవి, పాఠశాలల్లోని వంటగది, బాత్‌రూమ్‌లు, సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, రోబోటిక్ ల్యాబ్, స్పోర్ట్స్ రూమ్, డార్మిటరీలు పోలీస్ కమిషనర్‌కి ప్రత్యక్షంగా చూపించారు. ఈ సందర్భంగా సివి ఆనంద్ స్కూల్ విద్యార్థులకు బోధిస్తున్న విధానము గురించి అడిగి తెలుసుకున్నారు. గురుకుల పాఠశాలలో ఉన్న అన్ని అంతస్తులు క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్కడ ఉన్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సివి ఆనంద్ విద్యార్థులతో మాట్లాడుతూ ప్రతి రోజూ ఈ సంస్థలోని విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం వారికి అందిస్తున్న సౌకర్యాలు, వస్తువులు (విద్య, ఆహారం, క్రీడలు, మౌలిక సదుపాయాలు మొదలైనవి) మెచ్చుకో తగ్గవిగా ఉన్నవి అని తెలిపారు. అన్ని సాంఘిక మైనారిటీ సంక్షేమ హాస్టళ్లు, పాఠశాలల్లో మరింత మంచి పోషకమై నదిగా చేయడానికి 500 కోట్ల రూపాయల బడ్జెట్‌తో సౌందర్య సాధనాలను అందించడానికి ఏర్పాట్లు చేశారనిని తెలిపారు.
నీట్ వంటి జాతీయ స్థాయి ప్రవేశ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించినందుకు విద్యార్థులను అభినందించారు. ఈ విద్యాసంస్థ ఉపాధ్యాయుల కృషి వల్లనే విద్యార్థులు ఇంతటి గొప్ప విజయాలు సాధించారు అని తెలిపారు. ఈ సంస్థల విద్యార్థులు కూడా సివిల్ సర్వీసెస్ పరీక్షల కోసం ప్రయత్నించాలన్నారు.'ఆరోగ్యంగా ఉండండి, సురక్షితంగా ఉండండి, కష్టపడి చదువుకోండి, మీ తల్లి దండ్రులు, ఉపాధ్యాయుల కోరికలను నెరవేర్చండి, వారి ఆశలపై నిలబడండి.' అని విద్యార్థులను కోరారు.

# తెలంగాణ త్యాగధనులకు అండగా ఉంటాం

లబ్ధి పొందిన కళాకారులకు మళ్లీ అవార్డులు సరికాదు
పేద కవులు, కళాకారులను గుర్తించకపోవడం వివక్షే
ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ



**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** తెలంగాణ నిజమైన ఉద్యమకారులకు, నికార్సైన త్యాగధనులకు న్యాయం జరిగేంతవరకు అండగా ఉంటామని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్‌పిఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ అన్నారు. శనివారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ కవులు, కళాకారులలో తొమ్మిది మందికి అవార్డులు ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. కానీ, త్యాగధనుల పేరిట ఇప్పటికే లబ్ధిపొందిన వారికే మళ్లీ అవార్డులు ప్రకటించడం విడ్డూరంగా ఉన్నదన్నారు. తెలంగాణ కోసం ఉద్యోగాలు వదిలేసి, జీవితాన్ని త్యాగం చేసిన నిజమైన బడుగు, బలహీనవర్గాల పేద కవులు, కళాకారులకు అవార్డులు ఇవ్వకపోవడం పట్ల వివక్షకు గురిచేయడమే అవుతుందని మండిపడ్డారు. తొంభైశాతం దళిత బిడ్డలు తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషిస్తే అవార్డుల్లో అవకాశం కల్పించకపోవడం రాష్ట్ర ప్రభుత్వ పక్షపాత ధోరణికి నిదర్శనమని విమర్శించారు. ప్రభుత్వం గుర్తించిన తొమ్మిది మంది కళాకారుల్లో, ప్రముఖుల్లో మహిళలకు స్థానం లేకపోవడం దారుణమన్నారు. విమలక్క, తేలు విజయ, మధు ప్రియ, గిద్దె రాంనర్సయ్య, నేర్నాల కిశోర్, దర్వుల ఎల్లన్న, మిట్టపల్లి సురేందర్, వేముల పుష్ప వంటి కళాకారులు పాడిన పాటలు తెలంగాణ ఉద్యమాన్ని ఉగ్రూతలూగించాయని, అయినా వీరిని ప్రభుత్వం గుర్తించకపోవడం అన్యాయమన్నారు. తెలంగాణ పోరాటాన్ని ముందుండి నడిపించిన టిఎన్ సదా లక్ష్మీ ని తెలంగాణ ప్రముఖుల్లో గుర్తించకపోవడం విచారకమన్నారు. కెసిఆర్ పెట్టిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని, రేవంత్ రెడ్డి పెడుతున్న విగ్రహాన్ని తెలంగాణ తల్లులుగా తాము అంగీకరించబోమని, తెలంగాణ తల్లి అంటే చాకలి ఐలమ్మ మాత్రమే అని స్పష్టంచేశారు. అణగారిన వర్గాల తల్లుల జీవన విధానాలకు ప్రతిరూపంగా ఉండే తెలంగాణ తల్లి విగ్రహాన్ని తామే స్థాపించుకొంటామని మందకృష్ణ స్పష్టంచేశారు.

## జనవరి 3న ఇఎస్‌సిఐ కాన్వొకేషన్

గవర్నర్ జిష్ణు దేవ్ వర్మకు ఆహ్వానం

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఇఎస్‌సిఐ)లో జనవరి 3వ తేదీన జరగనున్న కాన్వొకేషన్ కార్యక్రమానికి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను ఆహ్వానించారు. రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను ఇఎస్‌సిఐ డైరక్టర్ జి. రామేశ్వర్ రావు, ఎస్.లక్ష్మి కాంతరావు, ప్రిన్సిపల్ జగన్‌మోహన్ రెడ్డి, ఎ.రాజు బృందం శనివారం కలిశారు. గవర్నర్‌కు ఆహ్వానపత్రం అందచేశారు. తమ ఆహ్వానం మేరకు కాన్వొకేషన్ కార్యక్రమానికి వచ్చేందుకు అంగీకరించారని రామేశ్వర్ రావు తెలిపారు.

## హైకోర్టు ఆదేశాలు హర్షణీయం

ఆర్‌టిసి బోర్డు మాజీ డైరెక్టర్ నాగేశ్వరరావు

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** ఆర్‌టిసిఉద్యోగుల పదవీ విరమణ బకాయిలను 24శాతం వడ్డీతో చెల్లించాలన్న హైకోర్టు ఆదేశాలు హర్షణీయమని ఆర్‌టిసి బోర్డు మాజీ డైరెక్టర్ సీనియర్ ట్రేడ్ యూనియన్ నాయకులు ఎం.నాగేశ్వరరావుఅన్నారు. సంవత్సరాల తరబడి అర్జిత సెలవులతో సహా అనేక చెల్లింపులు జాప్యాన్ని సుమోటోగా హైకోర్టు గమనంలోకి తీసుకొని ఆర్‌టిసి యాజమాన్యానికి ఆదేశాలిచ్చి ఆర్‌టిసి కార్మికులకు సమన్యాయం చేయాలని నాగేశ్వరరావు శనివారం ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.




## తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీస్తే సహించం

రౌండ్ టేబుల్ సమావేశంలో ఎంఎల్‌సి కవిత

**ప్రజాపక్షం/హైదరాబాద్ :** తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీస్తే సహించబోమని తెలంగాణ జాగృతి, బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత అన్నారు. సోమాజిగూడలోని హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో 'తెలంగాణ జాగృతి' ఆధ్వర్యంలో శనివారం రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కవితతో పాటు బిఆర్‌ఎస్ ఎంఎల్‌సి వాణిదేవి, వి.ప్రకాశ్, బిసి కమిషన్ మాజీ చైర్మన్ వకుళాభరణం కృష్ణమోహన్, ప్రముఖ కవయిత్రి గోగు శ్యామల, బ్రాహ్మణ పరిషత్తు మాజీ చైర్మన్ కె.వి.రమణాచారి, తెలంగాణ తల్లి రూపకర్త బివి.ఆర్ చారి, జమాతే ఇస్లామీ హింద్ అధినేత హామీద్ మహమ్మద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ తల్లిపై ప్రేమలేదని అందుకే 'తెలంగాణ రూపం' మార్చారని ఆరోపించారు. తెలంగాణ తల్లి చేతిలో బతుకమ్మ లేకపోతే సమాజంలో స్నేహశీలత, సుహృద్భావం ఎలా కనిపిస్తుందని ప్రశ్నించారు. తెలంగాణ ఉద్యమం, తెలంగాణ పునర్నిర్మాణంలో రేవంత్ రెడ్డి ఎక్కడా లేరని ఆరోపించారు. ఒక చేతిలో జొన్నకర్ర, మరొక చేతిలో బతుకమ్మ ధరించిన తెలంగాణ తల్లి వైభవంపై పద్యాలు, కవితలు రచించి పుస్తకాలు వెలువరిస్తామన్నారు. తెలంగాణ తల్లి విగ్రహాలను గ్రామగ్రామాన ప్రతిష్టిస్తామని పునరుద్ఘాటించారు.

# పాఠశాలల్లో మెనూ ప్రకారం భోజనాలు

మంత్రి కొండా సురేఖ



**ప్రజాపక్షం/సంగారెడ్డి ప్రతినిధి :** రాష్ట్రంలోని సంక్షేమ గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన పౌష్టికాహారం అందించేలా ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాలు సంక్షేమ గురుకుల పాఠశాలలను నేటి నుంచి నూతన మెనూ అమల్లోకి తీసుకు వచ్చిందని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా హత్నూర మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్ అంబెద్కర్ సెంచరీ జూనియర్ కళాశాల, ప్రభుత్వ హాస్టల్లో విద్యార్థులకు అందించే డైట్ చార్జీల పెంపు కామన్ డైట్ మెనూ కార్యక్రమాన్ని మంత్రి కొండా సురేఖ జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. రాష్ట వ్యాప్తంగా గురుకుల పాఠశాలలో వసతి గృహాలలో శనివారం నూతన మెనూ ప్రకారం భోజనాన్ని ప్రారంభిస్తుననట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని ప్రజాప్రతినిధులు అధికారులు భాగస్వాములు అయ్యారన్నారు. గురుకుల విద్యార్థులకు సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు గత ప్రభుత్వం పట్టించుకున్నపాపాన పోలేదన్నారు. ఆడపిల్లలకు మంచి డైట్ ఇవ్వాలన్నారు. 16 సంవత్సరాలుగా పెరుగని డైట్ చార్జీలను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం పెంచిందన్నారు. ప్రతి రోజు విద్యార్థులకు అందించే భోజనాలు నూతన మెనూ ప్రకారం చికెన్, గుడ్డు ,మటన్, లలో ఏదో ఒకటి ఉండేలా మెనును రూపొందించినట్లు మంత్రి తెలిపారు. మెను ప్రకారం తప్పని సరి భోజనాలు అందించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కాంట్రాక్టర్లు విద్యార్థులకు సరైన భోజనం అందించకుంటే వెంటనే తొలగించాని మంత్రి ఆదేశించారు. పిల్లలకు చదువుతో పాటు నాణ్యమైన బోజనం అందించడానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు తెలిపారు. బాగా చదివే విద్యార్థులకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. పట్టుదల కృషి ఏకాగ్రత ఉంటే అనుకున్న గమ్యాన్ని సాధించవచ్చునన్నారు. సందర్భంగా గురుకుల జూనియర్ కళాశాలలో స్టోర్ గదిని రికార్డులను మంత్రి పరిశీలించారు. అనంతరం కళాశాల విద్యార్థులతో మంత్రి మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వల్లూరి క్రాంతి మాట్లాడుతూ విద్యార్థులు వచ్చిన అవకాశాన్ని సద్వినియోంచేసుకొని ఉన్నత స్థాయి ఎదగాలన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ స్వప్న, ఆర్‌డిఓ రవీందర్ రెడ్డి, ప్రిన్సిపల్ మదుసూదన్ వైస్ ప్రిన్సిపల్, శ్రీకాంత్, ఆరోసిలు ఆర్ఐ శ్రీనివాస్, విద్యార్థులు తల్లిదండ్రులుఅధికారులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలి

**మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు**



**విజయవాడ:** క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడి పని చేయడం వంటివి ఎన్టీఆర్ నుంచి ప్రతి ఒక్కరూ నేర్చుకోవాల్సిన అంశాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు అన్నారు. విజయవాడలోని పోరంకిలో శనివారం నిర్వహించిన ఎన్టీఆర్ సినీ వజ్రోత్సవాల్లో వెంకయ్యనాయుడు పాల్గొన్నారు. వజ్రోత్సవాల్లో భాగంగా 'తారక రామం–అన్న గారి అంతరంగం' శీర్షికతో ఎన్టీఆర్ లిటరేచర్, సావనీర్, వెబ్ సైట్ కమిటీ ఒక పుస్తకాన్ని ప్రచురించింది. వెంకయ్యనాయుడు మాట్లాడుతూ.. ఎన్టీఆర్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన నటించిన ప్రతి సినిమా ఓ సందేశాత్మకమని లోతుగా చూసిన వాళ్లకే అర్థమవుతుందన్నారు. నేటి తరం తెలుసుకోవాల్సిన అంశాలు ఎన్టీఆర్ అంతరంగం పుస్తకంలో ఉన్నాయన్నారు. ఎన్నో సందేశాలను సినిమా ద్వారా వివరించింది ఎన్టీఆర్ మాత్రమేనని కొనియాడారు. స్వర విన్యాసం, నట విశ్వరూపంలో ఆయనకు ఆయనే సాటి అని పేర్కొన్నారు. తెలుగు భాషా మాధుర్యాన్ని ఎన్టీఆర్ ప్రపంచానికి చాటారని వెంకయ్యనాయుడు కొనియాడారు.
ఎన్టీఆర్‌కు భారతరత్న సాధిస్తాం : చంద్రబాబు
పాత్రకు ప్రాణం పోసిన ఏకైక నటుడు .. ఎన్టీఆర్ అని సిఎం చంద్రబాబు కొనియాడారు. 'ఎన్టీఆర్ 300 చిత్రాల్లో నటించారు. ప్రతి పాత్రలో జీవించారు. ఆయనలా వైవిధ్యమైన పాత్రలు పోషించిన నటుడు మరొకరు లేరు. ఎన్టీఆర్ రూపంలో మనం దేవుడిని చూస్తున్నాం. అన్ని రకాల పాత్రలు పోషించి ప్రజలను మెప్పించారు. పరిశోధన చేసి మరీ వీరబ్రహ్మేంద్రస్వామి, శ్రీనాథుడు పాత్రలు పోషించారు' అని గుర్తు చేశారు. తెలుగుజాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ స్థాపించిన తెలుగు దేశం పార్టీ చిరస్థాయిగా ఉంటుందని తెలిపారు. తెలుగు జాతి ఆత్మగౌరవం, పౌరుషం అంటే గుర్తొచ్చేది ఎన్టీఆర్ అని అన్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో.. పేదరికం లేని సమాజం కోసం కృషి చేస్తున్నామని, స్వర్ణాంధ్ర –2047 విజన్ డాక్యుమెంట్ విడుదల చేశామని చెప్పారు. స్వర్ణాంధ్రప్రదేశ్ మన కల అని, అది సాధించే శక్తి మనదగ్గర ఉందని చెప్పారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వడమంటే తెలుగు జాతిని గౌరవించడమని, ఆయనకు భారతరత్న ఇచ్చే వరకు పోరాడుతాం.. సాధిస్తాం అని చంద్రబాబు స్పష్టం చేశారు. కార్యక్రమంలో సినీనటి జయప్రద, నిర్మాతలు సురేష్ బాబు, ఆదిశేషగిరిరావు, పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు పాల్గొన్నారు.



## మహిళల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం

### అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** మహిళల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. 14/12/2024 నాడు మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్‌నగర్ అర్బన్ మండలానికి చెందిన 230 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళా సంక్షేమానికి ఎన్నో పథకాలు అమలు చేసిందని, ఇంకా ఎన్నో కొత్త కొత్త పథకాలు తీసుకువచ్చేందుకు ప్రజాప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఆయన స్పష్టం చేశారు. మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతరం పనిచేస్తున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఇల్లు లేనివారికి డబుల్ బెడ్రూం ఇల్లు ఇస్తామని మోసం చేశారని ఆరోపించారు. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజాప్రభుత్వం ప్రతి సంవత్సరం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను కేటాయించిందని అన్నారు. అధికారులే అర్హులైన నిరుపేదలను గుర్తిస్తారని ఇల్లు లేని నిరుపేదలకు ఈ ప్రజా ప్రభుత్వం తప్పకుండా ఇందిరమ్మ ఇల్లు ఇస్తుందని ఆయన స్పష్టం చేశారు. గత పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్ర మొత్తం అప్పుల కుప్పగా మారినప్పటికీ, ఒక్కొక్కటిగా దాటుకుంటూ ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్, వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌కు కాంగ్రెస్ నాయకులు

ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధిఃబీఆర్ఎస్ ప్రభుత్వంలో నమోదైన ఓ కేసులో భాగంగా శనివారం జిల్లా కోర్టులో జరిగిన లోక్ అదాలత్ కు పలువురు కాంగ్రెస్ నాయకులు హజరయ్యారు. సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్ వంశీచంద్‌రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పోరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ బెక్కరి అనిత, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, నాయకులు ఎన్పీ, వెంకటేష్, ఎం సురేందర్ రెడ్డి, సీజే బెనహర్, సాయిబాబా, జహీర్ అఖ్తర్, దుష్యంత్ రెడ్డి, రాములు యాదవ్, అజ్మత్ అలీ, ఫయాజ్ పాల్గొన్నారు.


## యువజన కాంగ్రెస్ బలోపేతం

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** యువజన కాంగ్రెస్ విభాగాన్ని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మహ్మద్ అవేజ్ అహ్మద్ అన్నారు.జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో శనివారం యువజన కాంగ్రెస్ విభాగానికి నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికైన వారితో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లాఅధ్యక్షులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో యువజన విభాగానికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.త్వరలో జరిగే మున్సిపాలిటీ,గ్రామపంచాయితీ, జెడ్పీ ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలసంక్షేమానికి పనిచేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నసంక్షేమ పథకాలనుప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత యువజన కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలపై ఉందని అన్నారు. సమావేశంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శివంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మహేశ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ప్రధానకార్యదర్శులు లక్ష్మీకాంత్, ఇంతియాజ్, సంజీవ్, లక్ష్మణ్ నాయక్, సలావుద్దిన్, సురేష్, ఆయా అసెంబ్లీ అధ్యక్షులు ఎండి సల్మాన్, శ్రీకాంత్‌రెడ్డి, లక్ష్మి కాంత్‌రెడ్డి, వేణుగౌడ్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు , ప్రధాన కార్యదర్శులు, మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

## గ్రూప్ – 2 పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ అమలు

### ఎస్పీ జానకి

**ప్రజాపక్షం/ మహబూబ్‌నరగ్ ప్రతినిధి :** మహబూబ్ నరగ్ పట్టణం లో 54 పరీక్ష కేంద్రాల్లో 20,584 మంది అభ్యర్థులు డిసెంబర్ 15 నుండి 16 వరకు జరిగే టిజిపిఎస్‌సి గ్రూప్ – 2 పరీక్షలకు హాజరు అవుతారు. ఈ నేపథ్యంలో ఆయా పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బిఎన్ఎస్ఎస్ యాక్ట్ – 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని ఎస్పీ ఓ ప్రకటనలో తెలిపారు.గ్రూప్ – 2 పరీక్షల సందర్భంగా డిసెంబర్ 15 ఉదయం 6ః00 గంటల నుంచి డిసెంబర్ 16 సాయంత్రం 6ః00 వరకు అంక్షలు అమలులో ఉంటాయని.పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైనచర్యలు తీసుకోవడం జరుగతుందని తెలిపారు.



## జడ్చర్ల ఘనంగా సెమీ క్రిస్మస్

**ప్రజాపక్షం/జడ్చర్ల :** జడ్చర్ల నియోజకవర్గం పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ సంబరాలు జడ్చర్ల ఇందిరా నగర్ కాలనీలో హోసన్నా ప్రార్థన మందిరంలో నియోజకవర్గ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాస్టర్స్ కుటుంబ సభ్యులు అందరూ కలిసి సెమి వేడుకలు నిర్వహించడం జరిగినది గీతాలపన బైబిల్ ధ్యానాలు ప్రత్యేక ప్రార్థనలు జరిగింది. క్రిస్మస్ సందేశమును ముఖ్య ప్రసంగీకులు జి.పి జాస్పర్ అందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పాస్టర్స్ అధ్యక్షులు రెవ. విలియం బుత్, కార్యదర్శి ఏలియా, కోశాధికారి ప్రకాష్ సామెల్, రత్నం స్టీవెన్ రాజు, పాల్ చందర్, సువార్త రాజు, రాజారత్న, రాజ్ పాల్, సంతోష్, రాబర్ట్, పాస్టరమ్మలు అసోసియేషన్ పాస్టర్స్ పాల్గొన్నారు.

## నిర్వాసితులకు స్థల సేకరణ

**ప్రజాపక్షం / పెబ్బేరు :** పెబ్బేరు రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోయిన వారికి తగిన పరిష్కారం చూపాలన్న నేపథ్యంలో మున్సిపల్ పాలకవర్గం సమక్షంలో పిజెపి కెనాల్ పరిసర ప్రాంతాల్లో ఉన్న నిరుపయోగంగా ఉన్నటువంటి ఖాళీ స్థలాన్ని ఇల్లు కోల్పోయిన నిర్వాసితులకు అందించాలని , జిల్లా కలెక్టర్ కి అభ్యర్థించగా వారు సానుకూలంగా స్పందించడంతో ప్రస్తుతం ఆ స్థలాల్లో నివాసముంటున్న వారిని సంప్రదించడంతో వారు కూడా ప్రజా ప్రతినిధులకు సహకరించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కర్రె స్వామి, కమిషనర్ గణేష్ బాబు, కౌన్సిలర్లు, పార్వతి మహేందర్ గౌడ్ , మేకల సుమతి, ఎల్లయ్యయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మెస్‌చార్జీల పెంపుతో విద్యార్థులకు ఎంతో ప్రయోజనం

### మంత్రి జూపల్లికృష్ణారావు



ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి : డైట్, కాస్మోటిక్‌చార్జీల పెంపుతో రాష్ట్రంలోని గురుకులాలతోపాటు బిసి, ఎస్సి,ఎస్టి సంక్షేమ వసతిగృహాల్లో ఉండి చదువుకునే విద్యార్థులకు ప్రయోజనం చేకూరుతుందని రాష్ట్ర పర్యాటక సాంస్కృతికశాఖమంత్రి జూపల్లికృష్ణారావు అన్నారు. శనివారం నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణకేంద్రంలోని సాంఘిక సంక్షేమశాఖ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో కామన్‌డైట్‌ప్లాన్‌ను కొల్లాపూర్ మున్సిపల్‌చైర్మన్ మేకలరమ్య, వివిధశాఖల అధికారులతోకలిసి మంత్రి జూపల్లికృష్ణారావు ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థినిలు, తల్లిదండ్రులతోకలిసి సహపంక్తి బోజనంచేశారు. అంతకుముందు అక్కడ ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో 16ఏళ్లతర్వాత డైట్,కాస్మోటిక్ చార్జీలు పెంచారన్నారు. రేపటి భావిభారతపౌరులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతోనే వసతిగృహాల్లో ఉంటూ చదువుకునే విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశ్యంతోనే విద్యార్థులడైట్, కాస్మోటిక్‌చార్జీలు రూ.500కోట్ల నిధులు కేటాయించి పెంచామని తెలిపారు. ప్రైవేట్ పాఠశాలలకుధీటుగా రాష్ట్రంలో ప్రభుత్వ గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు ఉండాలనేదే తన కోరిక అని లక్షలరూపాయలు వెచ్చించి చదువుకునేవారి కంటే ప్రభుత్వ పాఠశాలలోచదువుకునే విద్యార్థులు ఉన్నతస్థానంలో ఉండాలని విద్యార్థులను కోరారు. అనంతరం గురుకుల పాఠశాలలోని స్టోర్‌రూమ్‌లు, వంటశాలలను క్షుణ్ణంగా పరిశీలించి , నాణ్యతతోకూడిన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు. కార్యక్రమంలో వివిధశాఖల అధికారులు, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## లక్ష్యానికి అనుగుణంగా చదవాలి




**ప్రజాపక్షం/కల్వకుర్తి :** విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్ధేశించుకొని వాటికి అనుగుణంగా చదవాలని మున్సిపల్ కమీషనర్ షేక్‌మహ్మద్ అన్నారు. శనివారం రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ వసతిగృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలో డైట్, కాస్మోటిక్‌చార్జీలపెంపు ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా పట్టణంలోని మైనార్టీబాలికల గురుకుల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ చంద్రకళ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ కమీషనర్ షేక్ మహ్మద్ హాజరయ్యారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు శారీరక, మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే విధంగా ప్రభుత్వం కొత్తడైట్‌మెనూ ప్రారంభించిందని అన్నారు. ఈకొత్తడైట్ మెనూద్వారా విద్యార్థులకు చక్కటి ఆహారం లభించనుందన్నారు. ప్రభుత్వం వసతిగృహాల్లో చదువుకునే విద్యార్థులకు 40శాతం మెస్‌చార్జీలు దాదాపు 200శాతంం కాస్మోటిక్ చార్జీలు ప్రభుత్వం పెంచిందన్నారు. అనంతరం విద్యార్థులు వారి తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి బోజనం చేశారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ స్వప్న, అధ్యాపకబృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

కమిషనర్‌కు వినతి

తెలంగాణమైనార్టీ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో పనిచేస్తున్న నాన్‌టీచింగ్ ఉద్యోగులు శనివారం మున్సిపల్ కమీషనర్ షేక్ మహ్మద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా నాన్‌టీచింగ్ ఉద్యోగులు మాట్లాడుతూ గతప్రభుత్వం నాన్‌టీచింగ్ ఉద్యోగుల వేతనాలను పెంచుతామని నమ్మించి చేసిందని, చాలీచాలని వేతనాలతో కుటుంబపోషణభారమై ఆర్థిక సమస్యలతో సతమతమవుతున్నామని వారు ఆవేదన వ్యక్తంచేశారు. వెంటనే మాసమస్యలను గుర్తించి ఈఎస్ఐ, పిఎఫ్‌లను పునరుద్ధరించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో నాన్‌టీచింగ్ సిబ్బంది జహంగీర్, ముజిబ్, ఆస్మా,ఒబేదా,తస్లీమ్, సల్మా ఉన్నారు.

## మంచి విద్య తోటి పిల్లలు భవిష్యత్తు

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** మంచి విద్య తోటి పిల్లలు భవిష్యత్తు అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యేయెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని సాంఘీక సంక్షేమ రెసిడెన్సియల్ స్కూల్ కళాశాలలో శనివారం నాడు నూతన డైట్ మెనూ ఉండేదని, కానీ రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రి గా అయిన తరువాత 40శాతం అధికంగా డైట్ చార్జీలు పెంచడం జరిగిందని ఆయన తెలిపారు. గత 10 సంవత్సరాలుగా బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేశారని ఆయన మండిపడ్డారు. ప్రధానంగా పిల్లల భవిష్యత్తు కోసం ఏఏ కార్యక్రమాలు చేయాలో నిర్ణయించుకుని,ముఖ్యమంత్రి నుంచి ఎమ్మెల్యేలు,జిల్లాఅధికారులు, మండల అధికారులు సైతం శ్రమిస్తున్నారని ఆయన చెప్పారు. పిల్లల భవిష్యత్తు కోసం మన జిల్లాలోనే ఇంజనీరింగ్, మెడికల్, వెటర్నరీ, లా కళాశాలలు పెంచడం జరిగిందని, తల్లిదండ్రుల మీద భారం పడకుండా మా ప్రభుత్వంప్రయత్నిస్తోందని, రాజకీయాలకు అతీతంగా ప్రతి పాఠశాలలో కళాశాలలో అభివృద్ధి చేస్తున్నామని ఆయన ఉద్ఘాటించారు. తల్లిదండ్రులకు పిల్లల భవిష్యత్తు కంటే ముఖ్యం కాదని ఆయన స్పష్టం చేశారు. ప్రజా ప్రభుత్వం విద్యా వ్యవస్థలో మంచి మార్పులకు శ్రీకారం చుట్టుతుందని, అందులో భాగంగానే ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్స్ మంచి ఆహారం అందించడం, ఉపాధ్యాయుల కొరత లేకుండా 11 వేల మందిఉపాధ్యాయులను నియమించడం చేశామని, చదువుతో పాటుగా విద్యార్థుల్లో దాగిన నైపుణ్యాలను వెలికి తీసేందుకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పిస్తామని ఆయన స్పష్టం చేశారు.రెసిడెన్సియల్ స్కూల్స్, స్కూల్స్‌లను మేము అధికారులు సందర్శించి వసతులు ఏర్పాటుకు కృషి చేస్తామని ఆయన తెలిపారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే మంచిగా చదువుకోవాలని, మీ అందరి దృష్టి అంతా కూడా చదువు పైన కేంద్రీకరించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి అని ఆయన ఆకాంక్షించారు. మన ముఖ్యమంత్రి మన జిల్లాకు అనేక పెద్ద పెద్ద పరిశ్రమలు తీసుకురావడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఒక్క సంవత్సరంలోనే మన మహబూబ్‌నగర్ జిల్లాలోని కొడంగల్ లో ఇంజనీరింగ్,అగ్రికల్చర్ కళాశాల, జడ్చర్లలో దేవరకద్రలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ స్కూల్, మహబూబ్‌నగర్ లో లా కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల, డిగ్రీ కళాశాల తెచ్చామని ఆయన స్పష్టం చేశారు. మీ తల్లిదండ్రులు ఎంతో శ్రమ కోర్చి మిమ్మల్ని ఇక్కడ చదివిస్తున్నారని, వారి శ్రమ త్యాగం వృధా కాకుండా మీరు మంచి స్థాయిలో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగాచిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అతిథులను అలరించాయి. అనంతరం విద్యార్థులతో కలిసి ఆయన భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వాణి శ్రీ, మహబూబ్‌నగర్ గ్రామీణ తహసీల్దార్ సుందర్‌రాజ్, రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ లయన్ నటరాజు, సిఐ అప్పయ్య, డిసిసి కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, కౌన్సిలర్ ఖాజాపాషా, శ్రీనివాస్ యాదవ్, విద్యార్థులు తల్లిదండ్రులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్-2 పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

### కలెక్టర్ బదావత్‌సంతోష్



ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌ప్రతినిధి ః నాగర్‌కర్నూల్ జిల్లాలో గ్రూప్2 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామని పరీక్ష ప్రశాంతవాతావరణంలో ఈనెల 15,16న నిర్వహించే గ్రూప్2పరీక్షలకు ఏర్పాట్లుపూర్తిచేసినట్లు జిల్లా కలెక్టర్ బదావత్‌సంతోష్ శనివారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో గ్రూప్2 పరీక్షలు ప్రశాంతంగా , సజావుగాజరిగేలా అవసరమైన అన్నిరకాల ఏర్పాట్లు పూర్తిచేసినట్లు, టిజిపిఎస్సి సూచనలప్రకారం 32పరీక్షాకేంద్రాల్లో అన్నిరకాల పకడ్బందీగా ఏర్పాట్లతో పరీక్షలు నిర్వహించేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. గ్రూప్2 అభ్యర్థులు పరీక్షకేంద్రానికి సకాలంలో చేరుకోవాలని, 12రకాల గుర్తింపుకార్డుల్లో ఏదో ఒకటి ఒక ఒరిజనల్ తీసుకొని రావాలన్నారు. ఉదయం 10నుంచి 12.30లకు, మధ్యాహ్నం 3నుంచి 5.30వరకు పరీక్షలు ఉంటాయని తెలిపారు. అభ్యర్థులు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 2.30కి పరీక్షా కేంద్రాలకురావాలని, ఒక్క నిమిషం ఆలస్యమైనా లోపలికి అనుమతి ఉండదన్నారు. అభ్యర్థులు బ్లూలేదా బ్లాక్‌బాల్ పాయింట్‌పెన్ను, హాల్‌టికెట్, ఏదైనా గుర్తింపుకార్డు తప్పమరే విధమైన వస్తువులు పరీక్షకేంద్రంలోకి తీసుకురాకూడదన్నారు. సెల్‌ఫోన్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు, పేజర్స్, టాబ్లెట్స్, పెన్‌డ్రైవ్, బ్లూటూత్, గడియారం, గణితటేబుల్ , లాగ్‌పట్టికలు, పర్స్,పరీక్షప్యాడ్, నోట్‌బుక్స్‌లేదా విడిపేపర్లు , ఆభరణాలు, హ్యాండ్‌బ్యాగులు, పౌచ్‌లు తీసుకొనిరావొద్దనివాటిని ఎట్టిపరిస్థితుల్లోను అనుమతించేది లేదన్నారు.



పౌష్టికాహారం అందించేందుకే

## మెస్‌చార్జీల పెంపు

### ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి

**ప్రజాపక్షం/నాగర్‌కర్నూల్‌టౌన్ :** సాంఘిక వసతిగృహాలలో విద్యనభ్యసించే విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించడమే లక్ష్యంగా కాంగ్రెస్‌ప్రభుత్వం మెస్‌చార్జీలను పెంచడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్‌రాజేష్‌రెడ్డి అన్నారు. నియోజకవర్గంలోని బిజినేపల్లి మండలకేంద్రంలోని సోషల్‌వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్‌ప్రభుత్వం అధికారంలోకివచ్చిన తర్వాత విద్యార్థుల సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు గత 16సంవత్సరాలక్రితం నిర్ణయించిన మెస్‌చార్జీలను పెంచడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందిస్తే విద్యపై దృష్టిసారించి విద్యతోపాటుక్రీడల్లో కూడా రాణించవచ్చని అందువల్లే ప్రభుత్వం తీసుకువచ్చిన అన్ని పథకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తనదృష్టికి తీసుకువస్తే పరిష్కరించడమే లక్ష్యంగా పనిచేస్తానని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి సహపంక్తి బోజనం చేశారు. ఈ సమావేశంలో ప్రిన్సిపాల్‌తోపాటు తహసీల్దార్ , ఎంపిడిఓ, మండలస్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శివునిగుట్టపై బోర్‌డ్రిల్లింగ్ పనులు

**ప్రజాపక్షం/వెల్దండ :** మండలకేంద్రంలోని ఎంతోపురాతనమైన శివాలయం ఉండటంతో అక్కడికివెళ్లే భక్తులకు సేదతీర్చుకోవడానికి మంచినీటి సౌకర్యం లేకపోవడంతో నూతనంగా బోర్‌డ్రిల్లింగ్‌ను మండలకేంద్రానికి చెందిన స్వర్గీయ పాలాది వెంకట్‌రాములు జ్ఞాపకార్థం అతని తనయుడు పాలాదిరంగనాథం వేయించాడు. డ్రిల్లింగ్ పనులను వెల్దండ మాజీసర్పంచ్ భూపతిరెడ్డి, సింగిల్‌విండోడైరెక్టర్ మట్టవెంకటయ్యగౌడ్ భూమిపూజచేసి పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయానికి రహదారి సౌకర్యం లేకపోవడంతో భక్తులకు ఇబ్బందులు ఉండటంతో సింగిల్‌విండోడైరెక్టర్ మట్ట వెంకటయ్యగౌడ్ తన వ్యక్తిగతంగా నిధులు వెచ్చించి రహదారి సౌకర్యాన్ని ఏర్పాటుచేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో గ్రామస్తులు కిష్టాలు, తిరుపతిరెడ్డి, రంగయ్య, దేవేందర్, శేఖర్,పురుషోత్తమచారి, మట్టభరత్‌గౌడ్ పాల్గొన్నారు.

## చదువుకు మించిన ఆస్తి లేదు

### ఎమ్మెల్యే మేఘారెడ్డి



**ప్రజాపక్షం/పెద్దమందడి :** చదువుకు మించిన ఆస్తి లేదని.... ఉన్నత చదువులను అభ్యసిస్తే భవిష్యత్తులో ఉన్నతంగా ఉంటుందని విద్యార్థులు ఉన్నతమైన చదువుపై దృష్టి సారించాలని ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నతమైన విద్య అందించేందుకు పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిందన్నారు. శనివారం వనపర్తి నియోజకవర్గ పరిధిలోని పెద్దమందడి మండలం వెల్టూరు గ్రామంలో మహాత్మజ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, వనపర్తి మున్సిపాల్టీ పరిధిలోని నాగవరంలో బిసి వసతి గృహాలను ఎమ్మెల్యే సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడుతూ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్యాభివృద్ధి కోసం పలు చర్యలు చేపట్టిందని, విద్యార్థులకు కాస్మోటిక్ మిస్ చార్జీలను 40 శాతం పెంచి ఇస్తోందని ఆయన తెలిపారు. గతంలో 3వ తరగతి నుంచి 7వ తరగతి వరకు చెల్లించే డైట్ చార్జీలను రూ. 950 నుంచి రూ. 1330కి పెంచిందని, 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు రూ. 1100 నుంచి రూ. 1540 వరకు పెంచింది. ఇంటర్ నుంచి పీజీ వరకు రూ. 1500 నుంచి 2000 వరకు పెంచినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. అదేవిధంగా కాస్మోటిక్ చార్జీలను 8వ తరగతి నుంచి పదవ తరగతి వరకు 11 సంవత్సరాలపై బడ్డ బాలికలకు రూ. 75 నుంచి 275 లకు కాస్మోటిక్ చార్జీలను పెంచారు. 3వ తరగతి నుంచి 7వ తరగతి వరు బాలుర కటింగ్ చార్జీలను రూ. 62 నుంచి రూ. 150లకు పెంచింది. 8వ తరగతి నుంచి పదవ తరగతి వరకు 11 సంవత్సరాల పైబడిన బాలురలకు రూ. 62 నుంచి 200 వరకు కటింగ్ చార్జీలను పెంచినట్లు ఎమ్మెల్యే తెలియజేశారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో విద్యావ్యవస్థ నిర్వీర్యం అయిపోయిందని నేడు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఉన్నత విద్యతో పాటు క్రీడలపై కూడా ప్రత్యేక దృష్టి సారించి తగిన చర్యలు చేపడుతుందని ఎమ్మెల్యే అన్నారు. నాలుగవ తరగతి నుంచి పిజి విద్య వరకు ఒకే చోట ఉన్నత విద్యను అభ్యసించేందుకు వీలుగా రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ స్కూల్‌లను ఏర్పాటు చేస్తుందని దాంతో తెలంగాణ రాష్ట్రంలో విద్య వ్యవస్థ మరింత పటిష్టంగా మారబోతుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఎమ్మెల్యే సమక్షంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి తూడి మేఘారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెల్టూరు మండలం నాయకులు మాజీ ఎంపీపీ రఘుప్రసాద్ , మాజీ జడ్పీటీసీ వెంకటస్వామి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బాలచంద్రయ్య, మాజీ ఎంపీటీసీ రామచంద్రయ్య, వనపర్తి పట్టణం బీసీ వసతి గృహల్లో కాంగ్రెస్ పార్టీ పీసీసీ డెలిగేట్ తైలం శంకర్ ప్రసాద్ , పట్టణ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్ , మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్ , మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్లు , దిశా కమిటీ సభ్యురాలు ధనలక్ష్మి, కాంగ్రెస్ పార్టీ నాయకులు , కార్యకర్తలు , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి వసతి గృహం అధికారుల సందర్శన

**ప్రజాపక్షం / పాన్‌గల్ :** రాష్ట్ర ప్రభుత్వం హాస్టల్ విద్యార్థుల మెస్ చార్జీలను, కాస్మోటిక్ చార్జీలను పెంచిన నేపథ్యంలో శనివారం పాన్‌గల్‌లోని ఎస్సీ హాస్టల్‌లో సంబరాలు నిర్వహించారు. వసతి గృహాన్ని వనపర్తి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గోవర్ధన్ సాగర్ , డిఆర్డీఓ ఉమాదేవి సందర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వసతి గృహం విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచిందని, నాణ్యమైన భోజనం అందించాలని ఉద్దేశంతో ప్రభఉత్వం పెంపు నిర్ణయం తీసుకున్నట్లు చైర్మన్ తెలిపారు. శ్రద్ధగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. విద్యకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. అనంతరం విద్యార్థులలో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గోవిందరావు, ఎంఈఓ శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ, వెంకటేష్ నాయుడు, మాజీ జడ్పిటిసి కేతేపల్లి రవి, నాయకులు రాముయాదవ్ , బ్రహ్మయ్య, కాంట్రాక్టర్ తిరుపతయ్య సాగర్ , మాజీ సర్పంచ్ జయరాములు సాగర్ , నరేందర్ గౌడ్ , నాగరాజు, నిరంజన్ , లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యకు అధిక ప్రాధాన్యం

**ప్రజాపక్షం / కొత్తకోట :** కొత్తకోట మున్సిపాల్టీ పరిధిలోని ఎస్సీ హాస్టల్‌ను తహసీల్దార్ వెంకటేశ్వర్లు కాంగ్రెస్ నాయకులతో కలిసి సందర్శించారు. విద్యార్థులకు అందుతున్న విద్యను, భోజన సదుపాయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ చర్లపల్లి శేఖర్ రెడ్డి విద్యార్థులతో మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యన్ని ఇస్తూ మీరు మంచి విద్యను నేర్చుకొని మీ తల్లిదండ్రులు గర్వపడే విధంగా అభివృద్ధి చెందాలని కోరారు. హాస్టల్ లో భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. దీంతో ఎనిమిదేళ్ల తర్వాత డైట్ చార్జీలు 40 శాతం పదహారేళ్ల తర్వాత కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంచిన్నందుకు సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. పెరిగిన మెస్ చార్జీలతో విద్యార్థులకు కలిగిన లాభాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు పోతుల పల్లి శ్రీనివాస్ , సిడిసి చైర్మన్ గొల్లబాబు, కిసాన్ సెల్ వేముల శ్రీనివాస్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్ ఎన్జే బోయేజ్ , మండల ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, జేఎం మీషెక్ , జేసిబి రాములు, మోహన్ రెడ్డి, సుభాష్ , గోకరయ్య, తిరుపతయ్య, వనపర్తి కృష్ణారెడ్డి, నాగరాజు, నవీన్ పాల్గొన్నారు.

## హాస్టల్‌లో వసతుల పరిశీలన

**ప్రజాపక్షం / పెబ్బేరు :** పెబ్బేరు మండలంలోని జ్యోతిరావు పూలే సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆదేశాల మేరకు హాస్టల్ సందర్శించడం జరిఇగింది. హాస్టల్‌లో వసతులు , హాస్టల్‌లో తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మెస్ , కాస్మోటిక్ చార్జీలు పెంచడం జరిగింది. హాస్టల్‌లో పలు సమస్యలకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. పెబ్బేరు సాంఘిక సంక్షేమ హాస్టల్‌లో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. విద్యార్థులు మంచి ప్రదర్శన చేయడం జరిఇగింది, ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ రవీందర్ , మార్కెట్ చైర్మన్ ప్రమోదిని, వైస్ చైర్మన్ విజయవర్ధన్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాసులుగౌడ్ , వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేసాగర్ , మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ , మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్ , మండల యువజన సంఘం అధ్యక్షుడు రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో కలిసి భోజనాలు



**ప్రజాపక్షం / మద్దూరు :** రాష్ట్ర ప్రభుత్వం గురుకుల పాఠశాలలో , హాస్టల్‌లో ఉంటున్న 6.75 లక్షల మంది విద్యార్థుల కోసం కామన్ డైట్ మెనూ చార్జీలు 40 శాతం కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంచి ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా వివిధ శాఖ అధికారులు ప్రత్యేకంగా హాస్టల్ లో సందర్శించి అక్కడ జరుగుతున్న అంశాలను అర్థం చేసుకోవాలనే భావంతో కామన్ డైట్ మెనూ ప్రతి హాస్టల్ లో అమలు జరగాలని తెలిపారు. మద్దూరు మండల పట్టణ కేంద్రంలో ప్రభుత్వ గురుకుల పాఠశాల ఎంఈఓ బాల కిష్టప్ప, బాలుర హాస్టల్‌లో తహసీల్దార్ మహేష్ గౌడ్ , ఎంపీడీఓ నర్సింహరెడ్డి, ఎంపీఓ రామన్న, బాలికల హాస్టల్ లో కొత్తపల్లి మండల తహసీల్దార్ అనిల్ కుమార్ సందర్శించి అక్కడే మధ్యాహ్న భోజనం చేశారు. హాస్టల్ లో ఎలాంటి వసతుల కొరత ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ నర్సిములు, ఆయా హాస్టల్ అధికారులు పాల్గొన్నారు.

## సంకల్పం మంచిదైతే విజయం తథ్యం

### ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి

**ప్రజాపక్షం/మహబూబ్‌నగర్ ప్రతినిధి :** సంకల్పం మంచిదైతే విజయం తథ్యం అని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం నాడు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో నిర్మాణ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఇన్ఫోసిస్ సహకారంతో నిర్వహిస్తున్న యూత్ ఎంప్లాయిమెంట్ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ప్రభుత్వం పరంగా ఎలాంటి సహాయం కావాలన్నా అందుకు సహకారం నానుంచి ఉంటుందని ఆయన హామీఇచ్చారు. దేశం మొత్తం 25 రాష్ట్రాల్లో నిర్మాణ్ ఆర్గనైజేషన్ లను ఏర్పాటు చేస్తున్న ఈ సంస్థ మన మహబూబ్‌నగర్ జిల్లా లో మొదటి కేంద్రాన్ని ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని ఆయన అన్నారు. మన మహబూబ్‌నగర్ నుంచే రానున్న రెండు సంవత్సరాల్లోనే 2600 మంది యువతకు ప్లేస్ మెంట్ ఇస్తామనే లక్ష్యం నిర్ణయించుకుని పని చేస్తున్నందుఉకు నేను వీరిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామని ఆయన చెప్పారు. ఈ సంస్థకు ఈరోజు నుంచి నేను వాలంటరీగా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా వీరి శ్రమ, త్యాగం, అంకితభావంతో చేస్తున్న సోషల్ సర్వీస్ ను అభినందిస్తున్నానని ఆయన అన్నారు.మొదటి సంస్థనే మహబూబ్‌నగర్ లో మొదటి సెంటర్‌గా ఏర్పాటుచేసినందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు అభినందనలు తెలియజేస్తున్నామనిఅన్నారు. ఈ అవకాశాన్ని మహబూబ్‌నగర్ యువత వినియోగించుకుని జీవితంలో స్థిరపడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నిర్మాణ్ ఆర్గనైజేషన్ సిఈఓ మయూర్,సిఓఓ అనురాధ, సీనియర్ మేనేజర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సంపూర్ణ ఆహారం అందించేందుకు కృషి

**ప్రజాపక్షం / దోమ:** సంపూర్ణ ఆహారం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీడీవో మహేష్‌బాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థుల తల్లీదండ్రులతో ఎంపీడీవో అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు కాస్మొటిక్ చార్జిలు, డైట్ మెను చార్జీలు 40 శాతం మేరకు పెంచి విద్యార్థులకు మంచి భోజనాన్ని అందించేందుకు కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్‌కుమార్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రదాన కార్యదర్శి రమేష్‌గౌడ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# మహానగరి

## వైద్యం కోసం ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/మల్కాజిగిరి :** అనారోగ్యంతో బాధపడుతున్న మహిళ వైద్యం కోసం సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక సహాయాన్ని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖరరెడ్డి శనివారం అందచేసారు. ఓల్డ్‌మల్కాజిగిరి ప్రాంతానికి చెందిన నిహారిక గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధ పడుతూ పేదరికం కారణంగా చికిత్స జరిపించుకోవటంలో ఎదురవుతుండటంతో ఆర్థిక సాయం కావాలంటూ సిఎం రిలీఫ్ ఫండ్ కోసం ఎమ్మెల్యే ద్వారా ధరఖాస్తు చేసుకొంది. దీంతో ఆమెకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.2 లక్షల చెక్కును ఆయన అందించారు. మాజీ కార్పొరేటర్ జగదీష్, నీలం సతీష్, జనార్థన్, చిన్న యాదవ్ పాల్గొన్నారు.

## మేడ్చల్ జిల్లా స్థాయి కబడ్డీ జూనియర్ బాల, బాలికల జట్ల ఎంపిక పోటీలు

**ప్రజాపక్షం/ నిజాంపేట్ :** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన జిల్లా స్థాయి కబడ్డీ జూనియర్ బాల, బాలికల జట్ల ఎంపిక పోటీలు జరుగుతాయని జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చంద్రహాస్ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా చంద్రహాస్ మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని బాచుపల్లి కాసాని కబడ్డీ అకాడమి కార్యాలయంలోజిల్లా స్థాయి జూనియర్ బాల, బాలికల కబడ్డీ ఎంపిక పోటీలు రాష్ట్ర కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు కాసాని వీరేశ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరుగుతాయని, ఎంపిక పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు సంబంధిత పదవ తరగతి మెమో, ఒరిజినల్ ఆధార్ కార్డుతో మధ్యాహ్నం మూడు గంటలకు కాసాని కబడ్డీ అకాడమికి రావాలని కోరారు. పోటీల్లో పాల్గొనే క్రీడాకారులు బాలికలు 65కేజీలు, బాలురలు 70కేజీలు ఉండాలని తెలిపారు. ఇతర వివరాలకు ఫోన్ నంబర్లు 9908205333, 7396748888లను సంప్రదించాలని సూచించారు.

## లెప్రా, బిపిహెచ్‌ఆర్‌సి సిల్వర్ జూబ్లీ వేడుకలు

**ప్రజాపక్షం/చర్లపల్లి:** లెప్రా, బిపిహెచ్‌ఆర్‌సి ప్రభుత్వ ఆరోగ్య, విద్యాసంస్థలు, ఎజిఒ, కార్పొరేట్లతో పని చేస్తుందని లెప్రా సొసైటీ సిఇఒ ప్రశాంత్‌కుమార్, ఇంటర్నేషనల్ లెప్రాసీ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ నర్సింహరావులు అన్నారు. శనివారం చర్లపల్లి లెప్రా బిపిహెచ్‌ఆర్‌సి క్యాంపస్‌లో సిల్వర్ జూబ్లీ కార్యక్రమం సందర్భంగా సావనీర్‌ను విడుదల చేశారు. సంస్థ వివిధ రాష్ట్రాల్లో కుష్టు, క్షయ,ఫైలేరియాసిస్,ఉష్ణమండల వంటి వ్యాధుల కమ్యూనిటీలతో సన్నిహితంగా పని చేస్తుందన్నారు. చర్లపల్లిలోని చమురు, గ్యాస్ కంపెనీ కార్మికులు,ప్రభుత్వ పాఠశాల,నర్సింగ్ కళాశాల విద్యార్థులు,సంఘాలతో కుష్టు,టిబి,హెచ్ఐవిలపై అవగాహన కల్పిస్తుందని వారు అన్నారు. బిపిహెచ్‌ఆర్‌సి వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ సుజై సనీత,ఇన్‌చార్జ్ డాక్టర్ మైథేల్ సకుమార్,అపర్ణ శ్రీకాంతం,రమేష్,సంజీవ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సాయిబాబా ఆలయంలో యజ్ఞశాల ప్రారంభం




**ప్రజాపక్షం/శామీర్‌పేట :** మూడుచింతలపల్లి మండలం ఉద్దెమర్రిలో శ్రీషిరిడి సాయిబాబా ద్వారకమయి ఆలయంలో శనివారం మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఆలయ వ్యవస్థాపకులు యజ్ఞశాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే విచ్చేసి సాయిబాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. మాజీ సర్పంచ్ జాం రవి, మాజీ ఎంపిటిసి నాగరాజు, బిఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మల్లేష్‌గౌడ్, నాయకులు వంగ వెంకటరెడ్డి, రవీందర్‌రెడ్డి, నవీన్, దప్పు సురేష్, శావుకారి,పాల్గొన్నారు.

## మెస్, కాస్మోటిక్ చార్జీల పెంపుపై విద్యార్థుల హర్షం

**ప్రజాపక్షం/బషీరాబాద్/తాండూరు:** ప్రభుత్వం మెస్, కాస్మోటిక్ చార్జీల పెంపుతో పాటు నూతన మెను విధానాని నేటి నుండి అమలు చేయడం పట్ల విద్యార్థులు హర్శం వ్యక్తం చేస్తున్నారు. నూతన మెనూ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా శనివారం తాండూరు పట్టణ శివారు శెనిగేష్‌పూర్ రోడ్డు వారగా ఉన్న బషీరాబాద్ ఎంజెపి బిసి గురుకుల బాలికల వసతి గృహంలో ప్రిన్సిప్ శివగీత ఆద్వర్యాన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులతో కలసి సహపంక్తి భోజనంలో పాల్గొన్నారు. అంతకు ముందు విద్యార్థులు చేసిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శివగీత మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంతో పాటు వారికి ఉన్నతమైన విద్యను అందజేస్తామన్నారు. విద్యార్థి జీవితాలలో మార్పు కోసమే ప్రభుత్వం మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచడం జరిగిందని గుర్తు చేశారు. అనంతరం వివిధ క్రీడలలో ఎంజెపి విద్యార్థులు రాష్ట్ర, జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు మెమోంటోను అందించడంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఒ, ఎంజెపి బిసి గురుకుల ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గోన్నారు.

## అయ్యప్ప పడిపూజలో మైనంపల్లి



**ప్రజాపక్షం/అల్వాల్:**మచ్చ బొల్లారం డివిజన్ లోని మైకేల్ స్కూల్ దగ్గర అశోక్ అయ్యప్ప స్వామి 18వ మహా పడిపూజ కార్యక్రమంలో మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హాజరై స్వాములవారికి శుభాభినందనలు తెలిపారు. పరిసరాలు అయ్యప్ప పాటలతో భక్తి వాతావరణం నెలకొల్పింది. ఈ పూజలో అయ్యప్ప స్వాములు పెద్ద ఎత్తున హాజరై స్వామివారికి ఆశీస్సులు అందజేశారు

## నేటి విద్యార్థులే రేపటి తెలంగాణ పునాదులు

### విద్యార్థులతో కలసి భోజన చేసిన ఎమ్మెల్యే బుయ్యాని

**ప్రజాపక్షం/తాండూరు:** విద్యారంగాన్ని మరింత బలోపేతం చేయాడనికే రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి మేస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాడని తాండూరు ఎంఎల్‌ఎ బుయ్యాని మనోహర్‌రెడ్డి అన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో వసతులపై అధ్యాయనం చేసె పక్రియలో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు శనివారం తాండూరు పట్టణంలోని మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ స్కూల్‌లో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో ఎంఎల్‌ఎ మనోహర్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా నూతన మెనూ ప్రతాన్ని ఎంఎల్‌ఎ ప్రపారంభించారు. అనంతరం సహపంక్తి భోజనంలో భాగంగా విద్యార్థులతో కలసి ఎంఎల్‌ఎ భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి తెలంగాణ పునాదులని అన్నారు. విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తుగా ప్రజా ప్రభుత్వం భావిస్తోందన్నారు. ప్రభుత్వం విద్యార్థులపై ఖర్చు పెట్టె ప్రతి పైసా అది ఖర్చు కాదని రేపటి బంగారు తెలంగాణకు పెట్టుబడి లాంటిదని స్వయంగా సిఎం ప్రకటించారన్నారు. రాబోయో రోజుల్లో తెలంగాణ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకమని, వారి ఆలోచన విధానాలను తెలుసుకోవాలనే ఉద్దేశంతో మాక్ అసెంబ్లి నిర్వహించి స్వయం గా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విద్యార్థులతే మాట్లాడరని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటి చైర్మన్ పట్లోల బాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న పరిమళ్, కౌన్సిలర్ నిరాజబాల్‌రెడ్డి, మమత, సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, నాయకులు రావుఫ్, డిఎస్‌పి బాలకృష్ణారెడ్డి, మై నార్టీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చెత్త వేయద్దంటూ సిసి కెమెరాలు, మైకుల్లో ఆకాశవాణి హెచ్చరికలు

### చెత్తరహిత ప్రాంతాలే లక్ష్యంతో విన్నూత యత్నం

### కాలనీ, బస్తీ అసోసియేషన్‌ల భాగస్వామ్యం, సత్ఫలితాలు





**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిథి :** 'హలో! ఇక్కడ చెత్త పడేయద్దు..కెమెరాల ద్వారా మిమ్మల్ని చూస్తున్నాం...వేస్తే మాత్రం రూ.1000 జరిమానాగా చెల్లించాల్సి ఉంటుంది' అంటూ పలు కూడళ్లలో స్థంభాలకు అమర్చిన సిసి కెమెరాలతో పాటు మైకుల ద్వారా ఆకాశవాణి హెచ్చరికలు జిహెచ్‌ఎంసి కాప్రా సర్కిల్ పరిధిలో వినపడుతున్నాయి. పలు ప్రాంతాల్లో రోడ్ల పక్కన, గోడల పక్కన ఎన్ని సార్లు చెప్పినా వినకుండా విచక్షణారహితంగా పడేస్తున్న చెత్తాచెదారాలతో నిండి పోతుండటాన్ని అరికట్టి చెత్త రహిత ప్రాంతాలుగా తీర్చి దిద్దేందుకు జిహెచ్‌ఎంసి యంత్రాంగం చేపట్టిన విన్నూత పథకం సత్ఫలితాలనిస్తోంది. స్థానికులు, అసోసియేషన్లు, వ్యాపారస్తులను భాగస్వామ్యం చేస్తూ చెత్త పేరుకొని పోయే ప్రాంతాలుగా గుర్తించిన కూడళ్లలో సిసి కెమెరాలు, మైకులను ఏర్పాటు చేసారు. రేయింబవళ్లు ఈ మైకుల ద్వారా నిరంతరం హెచ్చరికలు వినపడుతుండటంతో అక్కడ చెత్త వేసేందుకు వచ్చే వారు భయంతోనో అవగాహనతోనో చెత్తాచెదారాన్ని పడేయటం మానుకొంటున్నారని జిహెచ్ ఎంసి కాప్రా సర్కిల్ శానిటరీ ఇనస్పెక్టర్ సుదర్శనం తెలిపారు. వివరాల్లోకి వెళితే.... జిహెచ్‌ఎంసి పరిధిలో ఇళ్లల్లో ఉండే చెత్తా చెదారాలను తీసుకొని వెళ్లేందుకు గాను స్వచ్ఛ ఆటోలు, రిక్షాల ద్వారా ప్రతి రోజు తెల్లవారు జామునే తీసుకొని వెళ్లి ట్రాన్స్‌ఫార్మేషన్ సెంటర్లకు తీసుకొని వెళ్లి అక్కడి నుండి పెద్ద వాహనాల్లో డంపింగ్ యార్డుకు తరలిస్తుంటారు. కాగా వ్యాపార సంస్థలు, హోటళ్లు, చిరు వ్యాపరస్తులు, మద్యం దుకాణాల సమీప ప్రాంతాల్లో కాస్త ఖాళీ ప్రదేశం కనపడితే చాలు ప్రజలు విచక్షణారహితంగా చెత్తాచెదారాన్ని తీసుకొని వచ్చి పదేస్తుండటంతో అనేక ప్రాంతాల్లో గార్బేజి నిండి పోయి పలు సందర్భాల్లో రహదార్లు సగం వరకు పేరుకు పోయి అపరిశుభ్రంగా తయారై అనారోగ్యాలకు దారి తీస్తోంది. ఇలాంటి పరిస్థితిని అరికట్టేందుకు జిహెచ్‌ఎంసి అధికారులు, సిబ్బంది ఎంత చెప్పినా, అవగాహన కల్పిస్తున్నా పరిస్థితుల్లో మార్పు కనపడటం కరువైంది. దీంతో జిహెచ్‌ఎంసి అధికారులు రహదార్లపై అస్తవ్యస్తంగా ఎక్కువ మొత్తంలో చెత్తాచెదారాలతో నిండి పోతున్న ప్రాంతాలను తొలిదశగా గుర్తించి ఆ సమీప స్థంభాలకు సిసి కెమెరాలు, మైకులను ఏర్పాటు చేశారు. ఈ మైకుల ద్వారా చెత్త వేయవద్దని, చెత్త వేస్తే జరిమానాలు విధిస్తామని, ఇక్కడి సిసి కెమెరాల ద్వారా చెత్త వేసే వారిని తమ కార్యాలయం నుండి గమనించి వారి నుండి జరిమానాలు వసూలు చేస్తామంటూ హెచ్చరికలు రికార్డు చేసి వినిపించేలా ఏర్పాటు చేస్తున్నారు. ఈ విధంగా సిసి కెమెరాలు, మైకుల ఏర్పాటు కోసం అయ్యే వ్యయాన్ని ఆ ప్రాంత బస్తీలు, కాలనీల అసోసియేషన్‌లు భరించే విధంగా వీటిని ఏర్పాటు చేశారు. ఈ విన్నూనత విధానాన్ని జిహెచ్‌ఎంసి ఉప్పల్ సర్కిల్‌లో నాలుగు మాసాల క్రితం ప్రయోగాత్మకంగా ప్రారంభించి సత్ఫలితాలు వచ్చాయి. నెల రోజుల క్రితం జిహెచ్‌ఎంసి కాప్రా సర్కిల్ డిప్యూటి కమిషనర్ జగన్ సర్కిల్ పరిధిలోనూ అమలు చేసేందుకు రంగం సిద్ధం చేశారు. సర్కిల్ పరిధిలోని నాచారం, హెచ్‌బి కాలనీ, మల్లాపూర్, ఏఎస్‌రావు నగర్, చర్లపల్లి డివిజన్ పరిధిలో చెత్త తీవ్రంగా పేరుకొని పోయే ప్రాంతాల్లో కూడళ్లలో 100 సిసి కెమెరాలు, మైకులు ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో నెల రోజుల క్రితం ప్రారంభించి ఇప్పటి వరకు ఎల్లారెడ్డిగూడ, కుషాయిగూడ, వంపుగూడ, కమలనగర్, జైజవాన్ కాలనీ ప్రాంతాల్లో 62 ఏర్పాటు చేశారు. అప్పటి నుండి చెత్తా చెదారాలతో పేరుకొని పోయే ప్రాంతాలు అక్కడికి చెత్త వేసేందుకు వచ్చే వారు భయంతో చెత్తను వేయటం మానేస్తున్నారు. చాలా కాలంగా చెత్తచెదారాలతో అసహ్యంగా కనపడే కుషాయిగూడ సమీపంలోని గొల్ల శివయ్య ప్లాట్ ప్రాంతం ప్రస్తుతం చెత్తరహిత ప్రాంతంగా కనపడుతుండటంతో రెండు రోజుల క్రితం ఆదే స్థలంలో డిప్యూటీ కమిషనర్ జగన్, స్వచ్ఛ భారత్ విభాగ డాక్టర్ శంకర్, ఇతర అధికారులు, సిబ్బంది, స్థానిక అసోసియేషన్ ప్రాంత ప్రతినిధులతో కల్సి భోజనాలు చేసి సంబరాలు గడిపి చెత్త రహిత ప్రాంతంగా కాప్రా సర్కిల్‌ను తయారు చేసేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఇదే విధంగా టీ స్టాల్స్, తోపుడు బండ్లపై విక్రయించే చిన్న హోటళ్ల వద్ద అక్కడ ఉండే వాడిన ప్లేట్లు, ప్లాస్టిక్ గ్లాసుల్లాంటివి పడేసేందుకు వ్యాపారస్తులు చెత్తబుట్టల్లో మాత్రమే పడేయాలని, చెత్త బుట్టలను చిరు వ్యాపారులు ఏర్పాటు చేయకపోతే రూ.1000 జరిమానా, కింద పడేస్తే రూ. 500 జరిమానా విధిస్తామన్న రికార్డెడ్ వాయిస్‌తో ఉన్న మైకులను వ్యాపారస్తుల ద్వారా మరో 150 ఏర్పాటు చేస్తున్నారు. చెత్త ఎక్కడ పడేస్తే అనారోగ్యాలకు దారి తీస్తుందని, అంటు రోగాలు ప్రబలుతాయని కాప్రా సర్కిల్ శానిటరీ సూపర్‌వైజర్ సుదర్శన్ తెలిపారు. కాలనీ, బస్తీ అసోసియేషన్ ప్రతినిధులు తమ కూడలి ప్రాంతాల్లో సిసి టివిలు, మైకులను ఏర్పాటు చేసేందుకు తనను 9121868940 ద్వారా సంప్రదించాలని ఆయన కోరారు.

## విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం

### మేడ్చల్ కలెక్టర్ గౌతం



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిధి/ఘట్‌కేసర్ :** రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ హాస్టళ్లలో మెస్ చార్జీలను 40 శాతానికి పెంచిన నేపథ్యంలో ఇకపై సరి కొత్త ఆహార పదార్థాతో కూడిన ఆహారాన్ని విద్యార్థులకు అందిస్తారని జిల్లా కలెక్టర్ గౌతం పేర్కొన్నారు. జిల్లాలని అన్ని గురుకుల పాఠశాలలు, సంక్షేమ హాస్టళ్లలో ఒకే విధమైన డైట్ మెనూ (రోజు వారీ ఆహార పదార్థాల వివరాలు) తయారు చేసి అమలు చేయనున్నామన్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం, ఇతర సదుపాయాలను అంద చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఎనిమిదేళ్ల అనంతరం మెస్ చార్జిలు ప్రభుత్వం పెంచిందన్నారు. శనివారం ఘట్‌కేసర్‌లోని తెలంగాణా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఫైన్ ఆర్ట్ స్కూల్‌ను సోషల్ వెల్ఫేర్ జిల్లా అధికారి వినోద్‌కుమార్‌తో కల్సి కలెక్టర్ సందర్శించి మెస్ చార్జిలు పెరిగిన సంబరాల్లో పాల్గొన్నారు.. విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడి వంటకాలు, సదుపాయాలు ఎలా ఉన్నాయని అడిగి తెల్సుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రాంతాల నుండి తల్లిదండ్రులు తమ పిల్లలను విద్య కోసం నమ్మకంతో ఏళ్ల తరబడి ప్రభుత్వ హాస్టళ్లలలో చేర్పిస్తున్నారని, వారి నమ్మకాలకు అనుగుణంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూసుకోవాలని సూచించారు. పరిశుభ్రమైన వాతావరణంలో హాస్టళ్ల నిర్వహణతో పాటు వంటలు చేసే వారికి ప్రత్యేక శిక్షణ ఇప్పించనున్నామని తెలిపారు. పెరిగిన మెస్ చార్జిలు నేటి నుండే అమలులోకి వస్తున్నాయని, వీటికి అనుగుణంగా విద్యార్థులకు సబ్బులు, కొబ్బరి నూనెలాంటి కాస్మొటిక్స్ వస్తువులను మరి కొన్నింటిని అందిస్తామన్నారు. వంట గదులు, వంటలకు ఉపయోగించే కూరగాయలు, నూనె, పప్పు దినుసలు శుభ్రమైన వాతావరణంలో ఉండాలన్నారు. విద్యార్థులతో పాటు కలెక్టర్ గౌతం ఇతర అధికారులు కల్సి భోజనం చేశారు.

**ఘట్‌కేసర్ :** మున్సిపల్ పరిధిలోని ప్రిన్స్టన్ గురుకుల కళాశాలలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనాన్ని అందిచాలని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. శనివారం ప్రిన్స్టన్ గురుకుల్ కళాశాలల్లో తెలంగాణ రాష్ట్ర డ్రగ్ ఎంపొరుమెంట్ కమలహాసన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ గౌతమ్, ఎసిపి చక్రపాణి, ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావనిజంగయ్య యాదవ్‌తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగదిని డైనింగ్ హాల్‌ను వంట పాత్రలను, కూరగాయలు, పప్పులు, ఇతర సామగ్రిని పరిశీలించిన అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ముల్లి పావనిజంగయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం గురుకులల అభివృద్ధి విద్యార్థులకు పౌష్టికాహారమైన ఆహారం మెరుగైన సదుపాయాలు పిల్లలకు అందించలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మార్వో కాళాశాల ఉపాధ్యాయులు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌లో లక్ష 59 వేల 476 కేసులు పరిష్కారం




**ప్రజాపక్షం/చర్లపల్లి:** రాజీ మార్గమే రాజ మార్గమని జిల్లా జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్,హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుజోయ్ పాల్ అన్నారు. శనివారం కుషాయిగూడ జిల్లా కోర్టు సముదాయ భవనంలో జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఢిల్లీ,తెలంగాణ ఆదేశానుసారం జాతీయ లోక్ అదాలత్‌ను ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. నిర్వహించారు.ఎగ్జిక్యూటివ్ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బాలభాస్కర్‌రావులు కమ్యూనిటీ సెంటర్స్, మధ్యవర్తిత్వం గూర్చి ప్రసంగించారు. ఇందులో ముఖ్యంగా సివిల్, రాజీ పడదగిన క్రిమినల్, వాహన ప్రమాద కేసులు, బ్యాంకు రికవరీ, చెక్ బౌన్స్, గృహ హింస, భూ వివాద కేసులు జిల్లా వ్యాప్తంగా 24 బెంచుల్లో 456 సివిల్ కేసులు, 1 లక్ష 59 వేల,476 కేసులు పరిష్కరింపబడ్డాయి. ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించబడ్డాయి.ఈ జాతీయ లోక్ అదాలత్ ద్వారా రూ13కోట్లు పరిహారం చెల్లించబడినవని తెలిపారు. మెం బర్ సెక్రెటరీ,రాష్ట్ర న్యాయ సేవాధికారి పంచాక్షరీ,రఘునాథ్‌రెడ్డి, విక్రమ్, కిరణ్ కుమార్, డిసిపి వెంకటరమణ, ఎసిపి మహేష్ పాల్గొన్నారు.

## వాడవాడలా సిపిఐ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### జిల్లా పార్టీ కార్యదర్శి సాయిలుగౌడ్



**ప్రజాపక్షం/మేడ్చల్ ప్రతినిథి :** సిపిఐ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను వాడవాడలా ఘనంగా నిర్వహించాలని మేడ్చల్ జిల్లా పార్టీ కార్యదర్శి డి.జి. సాయిలు గౌడ్ పిలుపిచ్చారు. శనివారం ఈసిఐఎల్‌లోని పార్టీ కార్యాలయంలో శంకరరావు అధ్యక్షతన జరిగిన జిల్లా పార్టీ కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ 1925 డిసెంబరు 25న ఆవిర్భవించిన సిపిఐ పార్టీ 99ఏళ్లు పూర్తి చే సుకొని 100ఏళ్లలోకి అడుగిడుగుతోందని. ఈ సందర్భంగా జిల్లాలోని మండలాలు, గ్రామాల వారీగా జెండా ఆవిష్కరణలు, సభలు, సమావేశా లు నిర్వహించి విజయవంతం చేయాలని కోరారు. పార్టీ చేసిన పోరాటా లు, త్యాగాలు, బలిదానాలను ప్రజలకు వివరించాలన్నారు. పార్టీ జిల్లా సహాయ కార్యదర్శులు దామోదర్‌రెడ్డి, ఉమా మహేష్, కార్యవర్గ సభ్యులు లక్ష్మి , దశరథ్, కృష్ణమూర్తి, ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్‌కు రేవంత్‌రెడ్డి శ్రీరామచంద్రుడు

### విద్యార్థులతో కలిసి భోజనం చేసిన తిరుపతిరెడ్డి, గురునాథ్‌రెడ్డిలు



**ప్రజాపక్షం / కొడంగల్:** వెనుకబడిన కొడంగల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు వచ్చిన శ్రీరామచంద్రుడు మన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ ఆర్. గురునాథ్‌రెడ్డి అన్నారు. శనివారం కొడంగల్ పట్టణంలోని పాతకొడంగల్ గ్రామంలోని ట్రైబల్ వెల్ఫేర్ బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సోదరుడు కొడంగల్ నియోజకవర్గ ఇన్‌చార్జి తిరుపతిరెడ్డి, పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డిలు ఆయా శాఖల అధికారులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించేందుకు ప్రతీ ఒక్కరు తెలంగాణ పునర్నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. గురుకుల పాఠశాలలో చదివిన ప్రతీ ఒక్కరు ఉన్నత స్థాయిలలో ఉన్నారని ఆరోపించారు. ప్రతి రోజు విద్యార్థులకు మెను ప్రకారం భోజనం అందిస్తారని అన్నారు. విద్యా వ్యవస్థను సమూల ప్రక్షాళన చేసి విద్యా ప్రమాణాలు పెంచాలన్న దృఢ సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం డైట్, కాస్మోటిక్, మౌలిక వసతులకు సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని ఆరోపించారు. ప్రతి నాల్గవ శనివారం విద్యార్థుల తల్లీదండ్రులను ఆహ్వానించి భోజన వసతిని సందర్శించేవిధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గురునాథ్‌రెడ్డి మాట్లాడుతు వెనుకబడిన కొడంగల్ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు వచ్చిన రేవంత్‌రెడ్డి శ్రీరామ చంద్రుడు అంటు వాఖ్యానించారు. శ్రీరాముడు అంటే దైవంతో సమానమని ప్రతి ఒక్కరు రామచంద్రుడికి ఎలా ఆరాదిస్తారో మనందరం కూడా అభివృద్ధి చేస్తున్న రేవంత్‌రెడ్డిని అభిమానించాల్సిన అవసరం ఉందన్నారు. కొడంగల్‌లో మె డికల్ కాలేజ్, నర్సింగ్ కాలేజ్, వెటర్నరీ కాలేజ్‌లు ఏర్పాటు కానున్నాయన్నారు. ఇప్పటికే కోస్గి పట్టణంలో ఇంజనీరింగ్ కాలేజ్ ప్రారంబం అయిందని గుర్తు చేశారు. వికారాబాద్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాజేశ్, నారాయణపేట గ్రంథాలయ చైర్మన్ వార్ల విజయ్‌కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ పట్నం అంబయ్యగౌడ్, పిఎసిఎస్ చైర్మన్ కట్కం శివకుమార్‌గుప్త, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్, మూడవ వార్డు కౌన్సిలర్ శంకర్‌నాయ క్, అదనపు కలెక్టర్ సుదీర్, కొడంగల్ స్పేషలాఫిసర్ డిఎఫ్ఒ జ్ఞానేశ్వర్, గురుకుల పాఠశాల ప్రిన్సిపల్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అన్ని వసతి గృహాలకు ఒకే విధమైన డైట్ ప్లాన్

### స్పీకర్ ప్రసాద్‌కుమార్




**ప్రజాపక్షం/వికారాబాద్ ప్రతినిధి:** రా ష్టంలోని అన్ని సంక్షేమ హాస్టల్లో ప్ర భుత్వం ప్రతిష్టాత్మకంగా ఒకే విధ మై న డైట్ ప్లాన్‌ను ప్రవేశపెట్టారు. వికారాబాద్ జిల్లాలోని అన్ని వసతి గృహలకు ఒకే విధమైన డైట్ ప్లాన్‌ను ప్రా రంభించారు. ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా కేంద్రాంలోని మైనార్టీ గురుకుల జూనియర్ కళాశాలలో ,పాఠశాలలోని మహి ళలో ఏర్పాటు చేసిన కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హజరైన స్పీకర్ మాట్లాడుతూ మైనార్టీ కళాశాల ,పాఠశాలలోని స్టోర్‌రుమ్, వంటగది, సన్న బియ్యం నాణ్యతను పరిశీలించారు. విద్యారులతో కలిస భోజనం చేశారు. రాష్ట ముఖ్యమంత్రి చేపట్టిన 40శాతం డైట్ చార్జీలు పెంచడం 200కష్మొటీక్ చార్జీలు పెంచిన దానిని ప్రారంభించాడం జరిగింది అన్నారు. విద్యార్థులు భగా చదువుకోని ఉన్నత స్థానాలను అధిరోహించాలని కోరారు. రాష్ట ప్రభుత్వం అందిస్తున్నసాదుపాలయాలను సద్వినియె గం చేసుకుని ఉన్నత లక్ష్యాల దిశగా ముందుకుసాగలన్నారు. విద్యార్థులకు నాణ్యమైన బోజనం అందించడ మే ప్రభుత్వ ముఖ్యలక్ష్యం అన్నారు. మం చి స్తానంలో ఉండి తల్లిదండ్రుల కలలు నిజం చేయాలన్నారు.

తెలుగులో, ఉర్థులో, ఇంగ్లీష్‌లో మాట్టాడం ఎవరికి సాద్యం కాదు ,మైనార్టీ గురుకల పాఠశాల విద్యార్థులకే సాధ్యం అని విద్యర్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ **ప్రతీక్‌జైన్ :** వికారాబాద్ జిల్లా ఏడు మైనార్టీ గురుకుల కళాశాలు ఉన్నాయని ఉపాధ్యాయుల సంకల్పంతో ముందుకు సాగాలని అన్నారు. విద్యార్థుల కోసం రాష్ట ప్రభుత్వం 40 శాతం పెంచి విద్యార్థులకు నాణ్యమైన ఫౌష్టికమైన అహరం అందిచాలనే ఉద్దేశంతో కామాన్ డైట్ ప్లాన్ ను ప్రారంభించింది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి నారాయణరెడ్డి , మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల , ఆర్‌డిఓ వాసుచంద్ర , కళాశాల ప్రిన్సిపల్ మహబూబ్ పాతిమా ,ఉపాధ్యాయులు ,విద్యార్థులు ,తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

**ప్రజాపక్షం/శామీర్‌పేట :** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరూ హెల్మెట్‌లు ధరించాలని రోడ్డు నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని మేడ్చల్ ట్రాఫిక్ ఎసిపి వెంకట్‌రెడ్డి అన్నారు. శనివారం తూంకుంట మున్సిపాలిటీ విజ్ఞాన భారతి స్కూల్లో ట్రాక్స్ ఎస్ రోడ్డు సొసైటీ ఇండియా ఆధ్వర్యంలో 360మందికి హెల్మెట్ లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే ట్రాపిక్ నిబంధనలపై విద్యార్థులు అవగాహన కల్గి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట ఇన్స్‌పెక్టర్ శ్రీనాథ్, ట్రాఫిక్ సిఐ హనుమాన్ గౌడ్, ట్రాక్స్ ఎస్ సైసైటీ ప్రాజెక్ట్ మెనేజర్ రాజేష్, విజ్ఞాన భారతి స్కూల్ కరస్పాండెంట్ గౌనె హన్మంతరెడ్డి, ప్రిన్సిపల్ జంగారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ వంశీ, ప్రధానోపాధ్యాయురాలు సంగీత, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థుల సంపూర్ణ ఆరోగ్యానికి మెనూ దోహదం

### డిసిపి పద్మజారెడ్డి



**ప్రజాపక్షం/శామీర్‌పేట :** విద్యార్థుల సంపూర్ణ ఆరోగ్యానికి ప్రభుత్వం అందజేస్తున్న నూతన భోజన మెనూ దోహదపడుతుందని మేడ్చల్ మల్కాజ్‌గిరి రాచకొండ డిసిపి పద్మజారెడ్డి అన్నారు. శనివారం మూడుచింతలపల్లి మండలం జగ్గంగూడలోని తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన నూతన భోజన మెనూను లాంచనంగా ప్రారంబించారు. ఈ సందర్భంగా డిసిపి పద్మజారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడుస్తున్నాయని అన్నారు. ప్రశాంత వాతావరణంలో కాలుష్యానికి దూరంగా గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేయడం హర్షనీయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిఒ మంగతయారు, పాఠశాల ప్రిన్సిపల్ కృష్ణ, ఆధ్యాపక బృంధం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మహానగరి

## డివిజన్ అభివృద్ధికి అధిక ప్రాధాన్యం

బిఎన్‌రెడ్డి నగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్:** డివిజన్ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని బిఎన్‌రెడ్డి నగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. శనివారం డివిజన్‌లోని హరిహరపురం కాలనీలో సీసీ రోడ్డు పనులను కాలనీ వాసులతో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ లచ్చిరెడ్డి మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధికి కాలనీ సంక్షేమ సం ఘాలు సహకారం ఉండాలని కోరారు. కార్యక్రమంలోశంకరయ్యగౌడ్, రాములు, సత్యనారాయణ, ముత్యాలు, వర్క్ఇన్స్పెక్టర్ సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత

దేప సురేఖాభాస్కర్‌రెడ్డి

**ప్రజాపక్షం/సరూర్ నగర్:** ఆధ్యాత్మికతో మానసిక ప్రశాంతత లభిస్తుందని రామకృష్ణపురం డివిజన్ మాజీ కార్పొరేటర్, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ దేప సురేఖా భాస్కర్‌రెడ్డి అన్నారు. శనివారం ఆర్‌కెపురం డివిజన్ అల్కాపురి కాలనీలోని శృంగేరీ జగద్గురు శంకరాచార్య మహాసంస్థానం శ్రారదా పీఠం శృంగేరీ శంకరమఠంలోని గురు దత్తాత్రేయ జయంతి సందర్భంగా ఆలయంలో దేప దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ధర్మాధికారి కెవి శ్రీనివాస్‌శర్మ, కెన్‌మూర్తి, గౌరీ భాస్కర్, కాలనీవాసులు, భక్తులు పాల్గొన్నారు.

## సిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దంత, కంటి పరీక్షల శిబిరం



**ప్రజాపక్షం/శేరిలింగంపల్లి:** హఫీజ్ పేటలోని మార్తాండ నగర్ మండల పరిషత్ ప్రైమరీ స్కూల్లో 1వ తరగతి నుండి 5వ తరగతి విద్యార్థులకు దంత మరియు కంటి పరీక్షలు సిఆర్ ఫౌండేషన్‌లోని ఎల్వీ ప్రసాద్ కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించారు. క్యాంపులో డెంటిస్టులు డాక్టర్ అజయ్ రావు ,డాక్టర్ ప్రశాంతి విద్యార్థులకు పరీక్షలు చేసి సహకరించారు. సి ఆర్ పాలీ క్లినిక్ సి ఓ ఓ శ్రీమతి విజయ, ఎల్ వి ప్రసాద్ హాస్పిటల్ నుండి 8మంది టెక్నీషియన్స్, తదితరులు పాల్గొన్నారు. సి ఆర్ ఫౌండేషన్ పాలీ క్లినిక్ డైరెక్టర్ డాక్టర్ కెరజిని బ్రెష్‌లు, పేస్టులు స్పాన్సర్ చేయగా వాటిని విద్యార్థులకు పంపిణీ చేశారు.

## క్రీడాకారుల అభివృద్ధికి సహకారం



**ప్రజాపక్షం/ శేరిలింగంపల్లి:** తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శిగా నియామకం అయిన కొండ విజయ్‌కుమార్‌ను చందానగర్ పీజేర్ స్టేడియంకు చెందిన వివిధ క్రీడల శిక్షకులు, క్రీడాకారులు అభినందించారు. శనివారం పీజేర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో సన్మానం చేశారు. చందానగర్‌కు చెందిన కొండ విజయ్ కు ఒలింపిక్ అసోసియేషన్ లో అవకాశం రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. క్రీడలు క్రీడాకారుల అభివృద్ధికి పాటుపడతానని కొండ విజయ్‌తో తెలిపారు. కార్యక్రమంలో లక్ష్మణ్, మహేష్, నవీన్, శ్రీకాంత్, వెంకటేష్, ప్రభాకర్ పాల్గొన్నారు.

## విద్యారంగాన్ని విస్మరిస్తే దేశ ప్రగతి కుంటుపడే దుస్థితి

టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య




**ప్రజాపక్షం/షాద్‌నగర్:** విద్యారంగాన్ని విస్మరిస్తే దేశ ప్రగతి కుంటుబడే దుస్థితి నెలకొందని, దేశ రాజకీయ విధానాలను బట్టి ఆర్థిక విధానాల్లో మార్పులు వచ్చే అవకాశాలు ఉంటాయని టిఎస్ యుటిఎఫ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కె.జంగయ్య అన్నారు. శనివారం షాద్‌నగర్‌లో నిర్వహించిన టిఎస్ యుటిఎఫ్ 6వ జిల్లా మహాసభలకు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు కె.జంగయ్య మాట్లాడుతూ విద్యారంగాన్ని పట్టిష్టం చేయడంతోపాటు ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు పడుతున్న ఇబ్బందులు దూరం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే బదిలీలు, పదోన్నతలు చేసినట్లు వివరించారు. విద్యా వ్యవస్థలో అనేక మార్పులు తీసుకురావడమే కాకుండా ప్రక్షాళన దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటి డైరెక్టర్ కరుణాకర్, టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రవిప్రసాద్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు గోపాల్‌నాయక్, ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, అములయ్య, అర్జున్‌రెడ్డి, వెంకటయ్య, శివారెడ్డి, నర్సింలు, శ్యామలదేవి, భువనేశ్వరీ, సుగంధ, శంకర్‌నాయక్,రాములయ్య, అర్జున్‌రెడ్డి, పి.వెంకటరమణలు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో అయ్యప్పపూజలు



**ప్రజాపక్షం/నందిగామ:** శనివారం నందిగామ మండల పరిధిలోని అయ్యప్పస్వామి దేవాలయంలో టిఎల్ఆర్ వెంచర్ యాజమాని తుండు లచ్చయ్య కుమారుడు శ్రీహన్సీ జన్మదినం సందర్భంగా అయ్యప్ప స్వాములకు బిక్ష కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటి చైర్మెన్ బాల్‌రెడ్డి, నందిగామ మండల బిసి సంఘం అధ్యక్షుడు తుమ్మల నర్సింలు యాదవ్, ఆలయ పూజారి షణ్ముఖం, చించేటి కృష్ణ, మాదారం పెద్ద నరసింహులు, మర్క రమేష్, గిరి ముదిరాజ్, శేఖర్ పాల్గొన్నారు.

## భాష్యం లిటిల్ ఛాంప్స్ వార్షికోత్సవాలు




**ప్రజాపక్షం/ఎల్‌బి నగర్:** భాష్యం లిటిల్ ఛాంప్స్ స్కూల్ 14వ వార్షికోత్సవాలను శనివారం సామ నగర్ భాష్యం బ్లూమ్స్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భాష్యం పాఠశాల సైంటిస్ట్ ఎఫ్.డి.ఆర్‌డి.ఓ రమేష్ కుమార్, బాష్యం విద్యా సంస్థల జోనల్ ఇంచార్జి అంకమ రావు, ప్రధానోపాధ్యాయురాలు సుజాత, హేమంత లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ ఎంతో ముఖ్యమని, క్రమశిక్షణ ఉంటేనే భవిష్యత్‌లో ఉన్నతమైన లక్ష్యాలను సాధిస్తామన్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్‌ను వినియోగించడం వలన విద్యార్థులలో చురకుదనం తగ్గి, చదువులపై ధ్యాశ ఆశక్తిని కనబరచలేకపోతున్నారని ఆయన పేర్కొన్నారు. సెల్ ఫోన్ తగ్గించడం ద్వారా విద్యార్థులలో సృజనాత్మకత పెరుగుతుందని, పోటీతత్వంతో ఎటువంటి కార్యమైనా అలవోకకంగా సాధించ వచ్చాన్నారు. తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థుల ఆట పాటలు ఆకట్టుకున్నాయి. గెలుపొందిన విద్యార్థులకు, పాఠశాలకు హాజరు శాతం ఎక్కువగా ఉన్న విద్యార్థులకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు పౌష్టికాహారం అందించేలా కామన్ డైట్

రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేశ్‌కుమార్

**ప్రజాపక్షం/యాచారం :** విద్యార్థులకు కామన్ డైట్ అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ లోకేశ్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం యాచారం మండల పరిధిలోని మహాత్మాగాంధీ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కామన్ డైట్ మెనూను ప్రారంభించారు. ఈ సంధర్భంగా అయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం వసతి గృహ విద్యార్థులకు డైట్ చార్జిలు 40 శాతం పెంచిందన్నారు. కామన్ డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు మంచి ఆహారం అందించాలని సిబ్బందికి సూచించారు. పాఠశాలలో గ్రౌండ్, కిచెన్, భోజన సామగ్రిని, క్లాస్ రూములను అయన పరిశీలించారు. ఈ సందర్భంగా లోకేశ్‌కుమార్ మాట్లాడుతూ విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఆటపాటలతో పాటు చదువుల్లో రాణించాలన్నారు. కార్యక్రమంలో డిపిఒ సురేశ్‌మోహన్, మండల ప్రత్యేకాధికారి సంధారాణి, ఎంపిడిఒ



నరేంధర్‌రెడ్డి, ఎంపిఒ శ్రీలత, సిఐ నర్సింహ్మారావు, ఎస్‌ఐ తేజం రెడ్డి, ప్రిన్సిపాల్ సోనికుమారి తదితరులు పాల్గొన్నారు.

### శంషాబాద్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించిన మహేష్ దత్త

మండల పరిధిలోని శంషాబాద్ గరుకుల పాఠశాలను శనివారం ప్రిన్సిపల్ సెక్రేటరి జెడిఎ మహేశ్ దత్త ఎకే సందర్శించి కామన్ డైట్ కార్యాక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డిఎస్ఒ శ్రీనివాస్, ఎంపిడిఒ నరేంధర్‌రెడ్డి, తహసీల్దారు అయ్యప్ప, ప్రిన్సిపల్ నరేంద్ర ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



### విద్యార్థులకు నాణ్యమైన భోజనం

హౌసింగ్ ప్రత్యేక కార్యదర్శి విపి గౌతం

**షాద్‌నగర్:** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే సహించేది లేదని హౌసింగ్ ప్రత్యేక కార్యదర్శి విపి గౌతం అన్నారు. శనివారం షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని 10వార్డులో ఉన్న బాలికల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థుల సమస్యలు అడిగి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం పెంచిన కామన్ డైట్, కాస్మోటిక్ చార్జ్‌ను ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా



గౌతం మాట్లాడుతూ ప్రభుత్వ వసతి గృహాలను అన్ని విధాల అభివృద్ధి చేయడంతోపాటు విద్యార్థులకు పౌష్టిక ఆహారం అంధించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని వివరించారు. నిర్వాహకులు విద్యార్థులకు మెను ప్రకారం నాణ్యమైన పౌష్టిక ఆహారం అంధించేందుకు చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకోవడంతోపాటు సస్పెండ్ చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె.శ్రీనివాస్, మున్సిపల్ కమీషన్ సిహెచ్ వెంకన్న, కౌన్సిలర్ శ్రావణి, ఎంఇఒ మనోహార్, డిప్యూటి తమశీల్దార్ ఆనంద్ సింగ్, ప్రిన్సిపాల్ కె.అనుషమ్మతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మైనార్టీల అభివృద్ధిలో ప్రభుత్వం విఫలం

తెహ్రిక్ ముస్లిం శబ్బన్ అధ్యక్షుడు మహ్మద్ ముస్తక్




**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** కాంగ్రెస్ ప్రభుత్వ ఏడాది పాలనలో మైనార్టీ ముస్లింల అభివృద్ధి, సంక్షేమాన్ని పట్టించుకోవడంలో విఫలమయ్యారని తెహ్రిక్ ముస్లిం శబ్బన్ అధ్యక్షులు మహ్మద్ ముస్తక్ మాలిక్ విమర్శించారు. శనివారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ కాంగ్రెస్ ఏడాది ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో ఎక్కడా కూడా ముస్లింల ప్రస్తావన రాకపోవడం దురదృష్టకరమన్నారు. కాంగ్రెస్ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ముస్లింలు మద్దతుగా నిలిచారని, కానీ, ఇప్పటివరకు మైనార్టీ ముస్లిం సామాజిక వర్గం నుంచి ఒకరు రాష్ట్ర మంత్రివర్గంలో తీసుకోకపోవడం విచారకరమన్నారు. ఇకనైనా, రాష్ట్ర ప్రభుత్వం ముస్లింల అభివృద్ధి, సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## డిటియు టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థుల ప్రకటన

**ప్రజాపక్షం/ఖైరతాబాద్ :** వచ్చే ఏడాది జరిగే ఉపాధ్యాయ ఎంఎల్‌సి ఎన్నికల్లో ధర్మ టీచర్స్ యూనియన్ (డిటియు) బరిలోకి దిగనున్నది. ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల టీచర్ ఎంఎల్‌సి నియోజక వర్గం నుంచి రిటైర్డ్ ఎంఇఒ రామరాజు, నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉమ్మడి జిల్లాల నియోజకవర్గం నుంచి రిటైర్డ్ ఐఎఫ్‌ఎల్ హెచ్‌ఎం బాబు నుంచి పోటీ చేయనున్నారని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు పాక లింగమల్లు యాదవ్ తెలిపారు. శనివారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఆయన మాట్లాడుతూ బిసి, ఎస్‌సి, ఎస్‌టి, డిఫ్‌సిల గొంతుకను శాసనమండలిలో వినిపించేందుకు డిటియు అభ్యర్థులను గెలిపించుకొనేందుకు ప్రతిఒక్క టీచర్ కృషిచేయాలని కోరారు. సమావేశంలో డిటియు రాష్ట్ర ప్రధానకార్యదర్శులు డి.ఉపేందర్, బి.సుధాకర్, కె.రాజు, ఉపాధ్యక్షులు పి.అశోక్, ఎన్.రమేశ్, సలహాదారులు ఆశన్న, కోశాధికారి పి.జనార్దన్, హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.




## నీటి సరఫరాలో అంతరాయం




**ప్రజాపక్షం/హైదరాబాద్ :** జలమండలి పరిధిలోని రెడ్ హిల్స్ రిజర్వాయర్‌కు ఆసిఫ్ నగర్ ఫిల్టర్ బెడ్స్ నుంచి నీటి సరఫరా 33 ఇంచుల పైప్ లైన్ ధ్వంసమైన కారణంగా జలమండలి అత్యవసర మరమ్మతులు పనులు చేపడుతోంది. ఆదివారం ఈ రిజర్వాయర్ పరిధిలోని పలు ప్రాంతాల్లో నీటి సరఫరాలో అంతరాయం కలుగుతుంది. సరఫరాలో అంతరాయం కలగనున్న వినియోగదారులు నీటిని పొదుపుగా వాడుకోవాలని జలమండలి అధికారులు సూచించారు.

**అంతరాయం ఏర్పడే ప్రాంతాలు..** రెడ్ హిల్స్ బజార్ ఘాట్, మల్లేపల్లి, సీతారాంబాగ్, నాంపల్లి రైల్వేస్టేషన్, నిలోఫర్ ఆసుపత్రి, ఎంఎన్‌జె కేన్సర్ ఆస్పత్రి, యూసుఫైన్ ధార్గా ఏరియా, ఏక్ మినార్, సుభాన్, గన్‌ఫౌండ్రీలోని కొంత భాగం, ఆదర్శ్ నగర్, బిజెఆర్ నగర్, 2 బిహెచ్‌కె, ఖైరతాబాద్, మింట్ కాంపౌండ్, పాత సిఐబి క్వ్యాటీఆర్ఎస్ ఏసీ గార్డ్స్, ఇన్ కమ్ ట్యాక్స్ క్వ్యాటీఆర్‌లో కొంత భాగం, విజయ్ నగర్ కాలనీలో కొంత భాగం.

# విద్యా వ్యవస్థ ప్రక్షాళనకు ప్రభుత్వం అడుగులు

షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**ప్రజాపక్షం/షాద్‌నగర్:** విద్యా వ్యవస్థను ప్రక్షాళనకు ప్రభుత్వం అడుగులు వేస్తుందని, ఇందుకు ప్రజలందరు సహకరించాలని ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. శనివారం ఫరూక్‌నగర్ మండల పరిధిలోని కమ్మదనం వద్ద ఉన్న తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ, పిజీ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం పెంచిన డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను దృష్టిలో పెట్టుకొని డైట్, కాస్మోటిక్ చార్జీలను పెంచినట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యలో ఉత్తీర్ణత శాతం పెంచేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అంధించేందుకు నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ డిప్యూటీ సెక్రటరీ లింగారెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ నీత, షాద్‌నగర్ ఆర్‌డిఓ సరిత, మార్కెట్ కమిటి వైస్ చైర్మెన్ బాబర్‌ఖాన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు చల్లా శ్రీకాంత్‌రెడ్డి, నేతలు చెంది తిరుపతిరెడ్డి, రఘునాయక్, నవీన్, శేఖర్‌రెడ్డి, శ్రీనివాస్ యాదవ్, ఖదీర్, ముబారక్ అలిఖాన్‌తోపాటు కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



### విద్యార్థులు ఇష్టపడి చదవాలి

**కొందుర్గు:** విద్యార్థులు కష్టపడి కాకుండా, ఇష్టపడి చదవాలని అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చునని షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, మండల ప్రత్యేకాధికారి రియాజ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఎస్సీ వసతి గృహం, బీసి వసతి గృహం, గురుకుల పాఠశాలలో కామన్ డైట్‌ను ఆమె ప్రారంభించారు. అనంతరం విద్యార్థులతో అధికారులు, నాయకులు కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఎంపిడిఒ అనురాధ, తహసీల్దార్ రమేష్ కుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, నాయకులు కావలి యాదయ్య,కె రాములు గౌడ్, చేవెళ్ల కృష్ణయ్య, బి నరేందర్,బి మాణయ్య, రాయికంటి రామస్వామి, సి మల్లయ్య, బి గోవర్ధన్ గౌడ్, పుర్ర రమేష్, జె ప్రవీణ్, వార్డెన్ రాములు, శ్రీనివాస్ విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

**ఎల్‌బి నగర్:** రెసిడెన్షియల్ విద్యార్థులకు నాణ్యతమైన భోజనం అందించాలని హయత్‌నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి అన్నారు. శనివారం డివిజన్‌లోని వసంత్ నగర్‌లో ఉన్న ప్రభుత్వ మైనార్టీ రెసిడెన్షియల్ స్కూల్‌ను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా పెంచిన కాస్మోటిక్ చార్ట్‌ను ప్రారంభించారు. విద్యార్థులకు విద్యతో పాటు నాణ్యతమైన భోజనం అందించాలని సూచించారు. కార్యక్రమంలో హయత్ నగర్ తహసీల్ధార్ జానకి, చీఫ్ ప్లానింగ్ స్పెషల్ యూనిఫామ్ డైట్ ఆఫీసర్ సౌమ్య, ఎడ్యుకేషన్ అడల్ట్ స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి , ప్రిన్సిపల్ దేవిరెడ్డి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

**రాజేంద్ర నగర్ :** బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఎన్ఎఫ్‌సీ కాలనీలో ఉన్న ఎస్సీ కళాశాల హాస్టల్ విద్యార్థులతో కలసి కమిషనర్ బి.శరత్ చంద్ర, గండిపేట్ మండల తహసీల్దార్ ప్రియాంక, అసిస్టెంట్ ఇంజనీర్ రాజ్ కుమార్ అధికారులు బృందం విద్యార్థులకు పెరిగిన కామన్ డైట్ చార్ట్‌ను ప్రారంభించారు. అనంతరం మెనూ ప్రకారం విద్యార్థులకు కలిసి భోజనం చేశారు. ఈసందర్భంగా కమిషనర్ శరత్ చంద్ర మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని తల్లిదండ్రులకు,గురువులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు.అనంతరం పెరిగిన మెస్‌చార్జీల మెనూను హాస్టల్ వార్డెన్ రామకృష్ణ చదివి వినిపించారు..

**కొత్తూరు:** విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించేందుకు నిర్వాహకులు చర్యలు తీసుకోవాలని కొత్తూరు తహసీల్దార్ రవీందర్‌రెడ్డి సూచించారు. శనివారం కొత్తూరు మున్సిపల్ పరిధిలోని ఎస్సీ బాలికల వసతి గృహం, ఇన్ముల్‌నర్వ గ్రామంలో ఉన్న ఎస్‌టి బాలుర వసతి గృహంలో ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన డైట్, కాస్మోటిక్ చార్జీల షీట్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో కొత్తూరు మున్సిపల్ కమీషనర్ బాలాజీ, మున్సిపల్ చైర్ పర్సన్ బాతుక లావణ్య దేవేందర్ యాదవ్, ఎస్సీ వసతి గృహం వార్డెన్ శ్రీలత, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాండగూడెం సుదర్శన్ గౌడ్, కౌన్సిలర్ స్వాములు నాయక్, ఆర్ఐ సంజీవ పాల్గొన్నారు.

**షాబాద్ :** డైట్ చార్జీలు పెంచడంతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తామని డిఎల్‌పిఒ లక్ష్మి నారాయణ అన్నారు. శనివారం షాబాద్‌లోని గురుకుల్ పాఠశాల వసతి గృహాలను మండల అభివృద్ధి అధికారిణి అపర్ణ, ఎంపిఒ శ్రీనివాస్‌తో కలిసి సందర్శించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో హాస్టల్ ప్రత్యేక అధికారి సూర్యనారాయణ, ప్రిన్సిపాల్ శివరంజిని, మండల రెవెన్యూ అధికారి విజయ్, కార్యదర్శి అనిత, విద్యార్థుల తల్లితండ్రులు ఉన్నారు.

**రాజేంద్ర నగర్ :** విద్యార్థుల బాగా చదువుకుని ఉన్నత శిఖారాలను ఆధిరోహించాలని తెలంగాణ మైనార్టీ రెసిడెన్సియల్ స్కూల్ ఎడ్యుకేషన్ సోసైటీ(బాలికల) ప్రత్యేక కార్యదర్శి తఫ్సీర్ ఇక్బాల్(ఐపిఎస్) అన్నారు. శనివారం బండ్లగూడ జాగీర్ మున్సిఫల్ కార్పొరేషన్ పరిధిలోని బైరాగి గూడలో ఉన్న తెలంగాణ మైనార్టీ గురుకుల పాఠశాలలో శనివారం కామన్ డైట్ మెనూ కార్యక్రమం జరిగింది. కార్యక్రమాకి ముఖ్య అతిథులుగా తఫ్సీర్ ఇక్బాల్‌తో మేయర్ లత ప్రేమ్ గౌడ్, తెలంగాణ మైనార్టీ రెసిడెన్సియల్ స్కూల ఎడ్యుకేషన్ సోసైటీ అసిస్టెంట్ కార్యదర్శి యూసుఫ్ అలీలతో కలిసి హాజరై నూతనంగా అమలు చేస్తున్న కామన్ డైట్ మెనూను పరిశీలించారు. ఈసందర్భంగా రెసిడెన్సియల్ స్కూల్, హాస్టల్‌ను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనాలు చేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ తలారి చంద్రశేఖర్, గండిపేట్ మండల విద్యాధికారి విజయ్ కుమార్, డిప్యూటీ ఇఇ జి.యాదయ్య, గురుకుల పాఠశాల ప్రిన్సిఫల్ వనిత తదితరులు పాల్గొన్నారు.

### ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్య

మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

**సరూర్ నగర్:** ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యను అందిస్తున్నట్లు మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ్మారెడ్డి తెలిపారు. శనివారం మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ గుర్రంగుడలోని టిజియంఆర్ఎస్ బాయ్స్ 1 స్కూల్‌లో కామన్ డైట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు విద్యను అందించడమే కాకుండా పౌష్టికాహారం అందజేయడానికి ప్రభుత్వం కృషిచేస్తుందన్నారు. అనంతరం విద్యార్థులలో కలసి భోజనం చేశారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ రాజు, డిప్యూటీ మేయర్ ఇబ్రహీం శేఖర్, మునిసిపల్ కమిషనర్ పి.సరస్వతి, కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, వంగేటి ప్రభాకర్, పెద్దబావి సుదర్శన్ రెడ్డి, దడిగ శంకర్, ఆర్ ఐ మహిపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ బాలరాజు, మహేశ్వరం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుభాన్ యాదవ్, విరకర్ణా రెడ్డి, గుర్రం లక్ష్మారెడ్డి, మురళీమోహన్ పాల్గొన్నారు.















## క్రీడ

తొలి రోజు ఆట రద్దు..

# 76 ఓవర్ల ఆటను మింగేసిన వరుణుడు!



ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో భాగంగా భారత్ వర్సెస్ ఆస్ట్రేలియా మధ్య జరుగుతున్న మూడో టెస్ట్‌కు వర్షం అంతరాయం కలిగించింది. బ్రిస్బేన్‌లోని గబ్బా స్టేడియం వేదికగా శనివారం ప్రారంభమైన ఈ మ్యాచ్ తొలి రోజు ఆటను అంపైర్లు రద్దు చేశారు. ఎడతెరిపి లేకుండా భారీ వర్షం కురువడంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. వర్షంతో మ్యాచ్ ఆగిపోయే సమయానికి ఆస్ట్రేలియా 13.2 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 28 పరుగులు చేసింది. ఓపెనర్లు ఉస్మాన్ ఖవాజా(19 బ్యాటింగ్), నాథన్ మెక్‌స్వీనీ(4 బ్యాటింగ్) ఆచి తూచి ఆడారు. జస్‌ప్రీత్ బుమ్రా, సిరాజ్, ఆకాష్ దీప్ బంతులను చాకచక్యంగా ఎదుర్కొన్నారు. రెండో రోజు ఆట భారత కాలమాన ప్రకారం ఆదివారం ఉదయం 5.20 గంటలకు ప్రారంభం కానుంది. ఆట సజావుగా సాగితే 98 ఓవర్లు ఆడించనున్నారు. అయితే రెండో రోజు కూడా వర్షం ముప్పు పొంచి ఉంది. దాంతో అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన టీమిండియా బౌలింగ్ ఎంచుకుంది. 5.3 ఓవర్ల పాటు ఆట జరగ్గానే వర్షం రావడంతో అంపైర్లు, ఆటగాళ్లు స్టేడియం నుంచి బయటకు వచ్చేశారు. వర్షం తగ్గడంతో తిరిగి ఆట ప్రారంభమైంది. కానీ మరో 7.5 ఓవర్ల పాటు ఆట జరగ్గా వర్షం మరోసారి అంతరాయం కలిగించడంతో అంపైర్లు ముందుగానే లంచ్ బ్రేక్ ప్రకటించారు. ఆ తర్వాత వర్షం ఎంతకీ తగ్గకపోవడంతో తొలి రోజు ఆటను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇక ఓవర్‌కాస్ట్ కండీషన్స్ నేపథ్యంలోనే బౌలింగ్ ఎంచుకున్నానని టాస్ సందర్భంగా టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ తెలిపాడు. 'మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. కొంచెం ఓవర్‌కాస్ట్ కండిషన్స్ ఉండటంతో పాటు పిచ్‌పై గ్రాస్ కూడా ఉంది. ఈ కండిషన్స్‌ను ఉపయోగించుకోవాలనుకుంటున్నాం. ఇప్పటికే మేం చాలా క్రికెట్ ఆడాం. గత రెండు మ్యాచ్‌ల్లో ఇరు జట్లు మెరుగైన ప్రదర్శన చేశాయి. ఈ మ్యాచ్ మాకు చాలా కీలకం.

## బుమ్రా.. టెస్ట్ క్రికెట్‌ను వదిలేయ్: షోయబ్ అక్తర్



టీమిండియా స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాకు పాకిస్థాన్ మాజీ పేసర్, రావల్పిండి ఎక్స్‌ప్రెస్ షోయబ్ అక్తర్ విచిత్రకరమైన సలహా ఇచ్చాడు. టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకోవాలని భారత స్టార్ పేసర్‌కు సూచించాడు. బుమ్రా టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకోని వైట్‌బాల్ క్రికెట్‌పై ఫోకస్ పెట్టాలన్నాడు. టెస్ట్ క్రికెట్‌లో కొనసాగితే బుమ్రా కెరీర్ దెబ్బతింటుందని హెచ్చరించాడు. సుదీర్ఘ ఫార్మాట్‌లో కొనసాగే సామర్థ్యం బుమ్రాకు లేదన్నాడు. టెస్ట్ క్రికెట్‌లో బుమ్రా కొనసాగాలనుకుంటే బౌలింగ్ వేగం పెంచాలని, ఎక్స్‌ట్రా పేస్ కోసం ప్రయత్నిస్తే గాయపడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని అభిప్రాయపడ్డాడు. ఓ పోడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో అక్తర్.. బుమ్రా బౌలింగ్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నాడు. 'వన్డే, టీ20ల్లో బుమ్రా అద్భుతమైన ఫాస్ట్ బౌలర్. ఎందుకంటే అతను లెంగ్త్‌ను బాగా అర్థం చేసుకుంటాడు. బంతిని రెండు వైపులా స్వింగ్ చేస్తూ పవర్ ప్లేలో.. డెత్ ఓవర్లలో అద్భుత ప్రదర్శన కనబర్చాడు. కానీ టెస్ట్ క్రికెట్‌లో మాత్రం సుదీర్ఘమైన స్పెల్స్ వేయాల్సి ఉంటుంది. అంతేకాకుండా బ్యాటర్లు డిఫెన్స్‌కు ప్రయత్నిస్తారు కాబట్టి ఎక్స్‌ట్రా పేస్‌తో బౌలింగ్ చేయాల్సి ఉంటుంది. లెంగ్త్‌తో పెద్దగా అవసరం ఉండదు. బౌలింగ్‌లో పేస్ లేకుంటే బంతి సీమ్, రివర్స్ స్వింగ్ కాదు. బౌలింగ్‌లో తడబడుతుంటే జనాలు ప్రశ్నించడం మొదలుపెడుతారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బుమ్రా టెస్ట్ క్రికెట్ నుంచి తప్పుకోవడమే ఉత్తమం. ఇప్పటికే టెస్ట్ క్రికెట్‌లో అతను చాలా వికెట్లు తీసాడు. న్యూజిలాండ్‌తో సిరీస్‌లో బుమ్రా దారుణంగా విఫలమయ్యాడు. ఒకవేళ బుమ్రా టెస్ట్ క్రికెట్‌లో కొనసాగాలనుకుంటే బౌలింగ్‌లో వేగాన్ని పెంచాలి. పేస్‌ను పెంచితే గాయపడే ప్రమాదం పొంచి ఉంది. నేనే బుమ్రా ప్లేస్‌లో ఉంటే మాత్రం టెస్ట్ క్రికెట్‌కు వీడ్కోలు పలికి పరిమిత ఓవర్లపై ఫోకస్ పెట్టేవాడిని. నేను నా మనసు మాట వినేవాడిని. నేను బాగున్నానని భావిస్తేనే ఆడేవాడిని. బుమ్రా టెస్ట్ క్రికెట్ మాత్రమే ఆడితే సమస్య లేదు. కానీ అతను ఐపీఎల్‌తో పాటు వన్డేలు, టీ20లు, టెస్ట్ క్రికెట్ కూడా ఆడాలనుకుంటున్నాను. వరల్డ్ బెస్ట్ పేసర్ అయిన బుమ్రాను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉంది. గాయాల బారిన పడకుండా చూసుకోవాలి.'అని షోయబ్ అక్తర్ చెప్పుకొచ్చాడు. టెస్ట్ క్రికెట్‌లో బుమ్రా ఇప్పటికే 42 మ్యాచ్‌లు ఆడి 20.01 సగటుతో 185 వికెట్లు పడగొట్టాడు. మూడు ఫార్మాట్లలో కలిపి 400 ప్లస్ వికెట్లు పడగొట్టాడు. బుమ్రా నిలకడగా గంటలకు 140 ప్లస్ కిలోమీటర్ల వేగంతో బౌలింగ్ చేస్తాడు. అలాంటి బుమ్రా బౌలింగ్‌లో పేస్ లేదని అక్తర్ చెప్పడం హాస్యాస్పదకంగా ఉందని నెటిజన్లు విమర్శలు గుప్పిస్తున్నారు.

## రింగ్స్ మార్చుకున్న పివి సింధు జంట

భారత స్టార్ షట్లర్ పీవీ సింధు తాజాగా తన ఎంగేజ్మెంట్ ఫొటోను అభిమానులతో షేర్ చేసుకున్నారు. శనివారం ఓ స్పెషల్ ఈవెంట్‌లో వెంకట దత్త సాయితో ఆమె నిశ్చితార్థం జరిగినట్లు తెలుస్తోంది. 'ఒకరి ప్రేమ మనకు దక్కినప్పుడు, మనం కూడా వారిని తిరిగి ప్రేమించాలి. ఎందుకంటే ఆ ప్రేమ తనంతట తానుగా ఏమీ ఇవ్వదు' అంటూ సింధు ఆ పోస్ట్‌కు క్యాప్షన్ జోడించింది. ప్రస్తుతం ఈ ఫొటో క్రీడాభిమానులను అలాగే నెటిజన్లను తెగ ఆకట్టుకుంటోంది.

**రాజస్థాన్‌లో వెడ్డింగ్**

ఇదిలా ఉండగా, ఈ ఇద్దరి పెళ్లి వేడుక ఈ నెల 22న రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్‌లో జరగనుంది. ఈ నెల 20 నుం చి సింధు పెళ్లి వేడుకలు మొదలు కానున్నాయని సమాచా రం. అయితే డిసెంబర్ 24న హైదరాబాద్‌లో రిసెప్షన్ ఏ ర్పాటు చేయనున్నారు. ఇక కాబోయే దంపతులు ప్రధాని నరేంద్ర మోదీ, సచిన్ తెందూల్కర్, కేంద్ర హోం మంత్రి అ మిత్ షాలను కలిసి వారిని తమ పెళ్లికి హాజరుకావాలని కోరారు. ఇక పీవీ సింధు కాబోయే వరుడు పోసిడెక్స్ టెక్నా లజీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, హైదరాబాద్‌కు చెందిన వెంకట దత్త సాయి. ఆయన బ్యాడ్మింటన్ ఆడరు కానీ ఆయనకు ఆటలపై బాగానే ఆసక్తి ఉంది. మోటార్ స్పోర్ట్స్‌లో తనకు ప్రవేశం ఉంది. డర్ట్ బైకింగ్, మోటార్ ట్రెక్కింగ్‌లో తరచూ పాల్గొంటుంటారు. ప్రస్తుతం సాయి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్న ప్రోసిడెక్స్ టెక్నాలజీస్ సంస్థను ఆయనే నెలకొల్పారు. సాయి తల్లి లక్ష్మి. ఆమె తండ్రి భాస్కరరావు హైకోర్టు జడ్జిగా పదవీ రిటైర్ అయ్యారు. భాస్కరరావు అన్న ఉజ్జిని నారాయణరావు సీపీఐ పార్టీ తరపున నల్గొండ జిల్లా మును గోడు మాజీ ఎమ్మెల్యేగా సేవలు అందించారు. జిందాల్ సౌత్ వెస్ట్ (జేఎస్‌డబ్ల్యూ)తో ప్రొఫెషనల్ కెరీర్‌ను ప్రారంభించిన సాయి, జేఎస్‌డబ్ల్యూ సహ యజమానిగా ఉన్న ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు వ్యవహారాల్ని చూసుకున్నారు.




## డాకు మహారాజ్.. అదిరిపోయిన ఫస్ట్ సాంగ్

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'డాకు మహారాజ్' సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రాన్ని దర్శకుడు బాబీ కొల్లి డైరెక్ట్ చేస్తుండగా పూర్తి మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ఈ సినిమా ప్రేక్షకులను ఆకట్టుకునేందుకు సిద్ధమవుతుంది. ఇక ఈ సినిమా పోస్టర్స్, వీడియో గ్లింప్స్‌లు ప్రేక్షకుల్లో ఈ సినిమాపై అంచనాలు పెంచేశాయి. తాజాగా ఈ చిత్రంలోని ఫస్ట్ సింగిల్ సాంగ్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ సాంగ్ ఆద్యంతం పవర్‌ఫుల్ మ్యూజిక్‌తో ఆడియెన్స్‌ను ఆకట్టుకుంది. థమన్ అందించిన సంగీతం ఈ సాంగ్‌ను ఇన్‌స్టంట్ చార్ట్ బస్టర్‌గా మార్చేసింది. ఇక అనంత్ శ్రీరామ్ ఈ పాటకు లిరిక్స్ అందించగా నకాశ్ అజీజ్, భరత్ రాజ్, రితేజ్ జి రావు, ప్రణతి పాడారు. ఇక ఈ సినిమాలో బాలకృష్ణతో పాటు ప్రగ్యా జైస్వాల్, శ్రద్ధా శ్రీనాథ్, చాందిని చౌదరి, బాబీ డియోల్ తదితరులు ఇతర ముఖ్య పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని నాగవంశీ, సాయి సౌజన్య ప్రొడ్యూస్ చేస్తున్నారు.

## ఎమోషనల్ కంటెంట్ తో 'బచ్చల మల్లి' ట్రైలర్..




హీరో అల్లరి నరేష్ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'బచ్చల మల్లి' ఇప్ప టికే ప్రేక్షకుల్లో మంచి బజ్ క్రియే ట్ చేసింది. ఈ సినిమా పోస్టర్స్, టీజర్ ప్రేక్షకుల్లో అంచనాలు పెం చాయి. అయితే ఈ సినిమా పై అంచనాలను రెట్టింపు చేసే విధంగా ఈ చిత్ర ట్రైలర్ వచ్చింది. నేచరల్ స్టార్ నాని చేతులమీదుగా ఈ ట్రైలర్ ని రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్ ఆద్యంతం మాస్ అంశాలతో పా టు ఎమోషన్స్ తో ఆకట్టుకుంది. ముఖ్యంగా ఈ ట్రైలర్ లో లవ్, ఫ్యామిలీ ఎమోషన్స్ ఆడియన్స్ ని ఇంప్రెస్ చేస్తున్నాయి. అటు టైటిల్ రోల్ లో అల్లరి నరేష్ పెర్ఫార్మన్స్ నెక్స్ట్ లెవెల్ లో ఉండటం ఈ ట్రైలర్ కి హైలైట్ అని చెప్పాలి. ఇందులో కొన్ని ఆకట్టుకునే డైలాగ్స్ కూడా మనల్ని స్ట్రైక్ చేస్తాయి. హీరోయిన్ అమృత అయర్ కి కూడా మంచి రోల్ దక్కింది. మొత్తంగా ఈ బచ్చల మల్లి ట్రైలర్ తో అల్లరి నరేష్ నుంచి మరో సాలిడ్ మూవీ వస్తుందని అర్థమవుతుంది. దర్శకుడు సుబ్బు మంగాదేవి డైరెక్ట్ చేసిన ఈ సినిమాకు విశాల్ చంద్రశేఖర్ మ్యూజిక్ అందిస్తున్నాడు.ఈ చిత్రాన్ని డిసెంబర్ 20న గ్రాండ్ రిలీజ్ చేయనున్నారు.

## రీల్




## సూర్య 45వ చిత్రంలో 'స్టార్ బ్యూటీ' త్రిష

తమిళ హీరో సూర్య రీసెంట్‌గా 'కంగువా' మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. ఈ సినిమా భారీ అంచనాల మధ్య రిలీజ్ అయ్యింది. అయితే, బాక్సాఫీస్ దగ్గర మాత్రం ఈ సినిమా ఫ్లాప్‌గా నిలిచింది. ఇక ఇప్పుడు సూర్య తన తరువాతి చిత్రాలపై ఫోకస్ పెట్టాడు. ఇప్పటికే కార్తీక్ సుబ్బరాజ్ డైరెక్షన్‌లో సూర్య తన 44వ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. ఇక ఈ సినిమా రిలీజ్ కంటే ముందే, సూర్య తన నెక్స్ట్ ప్రాజెక్ట్‌ని కూడా ప్రారంభించాడు. ఆర్‌జె బాలాజీ డైరెక్షన్‌లో సూర్య తన కెరీర్‌లోని 45వ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నాడు. ఈ చిత్రాన్ని ఇటీవల అధికారికంగా ప్రారంభించారు. అయితే, తాజాగా ఈ సినిమాలో హీరోయిన్‌గా స్టార్ బ్యూటీ త్రిష జాయిన్ అయ్యింది. ఈమేరకు మేకర్స్ అధికారికంగా వెల్లడించారు. ఇక ఈ సినిమాకు సాయి అభ్యంకర్ సంగీతం అందిస్తున్నాడు. సూర్య, త్రిష కాంబినేషన్‌కి మంచి క్రేజ్ ఉంది. గతంలో వీరిద్దరు కలిసి నటించిన సినిమాలు మంచి రెస్పాన్స్‌ను అందుకున్నాయి. మళ్లీ చాలారోజుల తరువాత ఈ కాంబినేషన్‌లో సినిమా వస్తుండటంతో అభిమానుల్లో ఈ మూవీపై మంచి బజ్ క్రియేట్ అవుతోంది.

## ఖర్చుకాదు... పెట్టుబడి

(మొదటి పేజీ తరువాయి)



సర్వేల్‌లో సంక్షేమ పాఠశాలను ప్రారంభించారని సిఎం గుర్తు చేశారు. సర్వేల్‌లో చదివిన ఐఎఎస్ బుర్ర వెంకటేష్ గౌడ్, ఐపిఎస్ మహేందర్ రెడ్డి తోపాటు అనేక మంది కీలక పదవులు నిర్వహిస్తున్నారు. గత ప్రభుత్వం 8 ఏళ్లుగా డైట్ ఛార్జీలు పెంచలేదన్న సిఎం రేవంత్, డైట్ ఛార్జీలు పెంచి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిస్తున్నామన్నారు. కాస్మోటిక్ ఛార్జీలు కూడా పెంచి విద్యార్థులకు అండగా ఉన్నామని భరోసా ఇచ్చారు. ఎక్కువ ఫీజులు ఉన్న ప్రైవేట్ స్కూల్స్‌లో ఎక్కువ మంది చదువుతున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందో ప్రభుత్వ ఉపాధ్యాయులు ఆలోచించాలని తెలిపారు. విద్యార్థుల మీద ప్రభుత్వం పెట్టేది ఖర్చు కాదు.. ఓ పెట్టుబడి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలోనే సంక్షేమ హాస్టల్స్‌పై తెలంగాణ ప్రభుత్వం ఫోకస్ పెట్టిందని అన్నారు. ముఖ్యమంత్రి, మంత్రులతో పాటు ప్రభుత్వ యంత్రాంగం అంతా హాస్టల్స్, గురుకులాల్లో తనిఖీలు చేపట్టాలని సిఎం పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి.. వాళ్లతో కలిసి భోజనాలు చేశారు. రంగారెడ్డి జిల్లా చిలుకూర్‌లో సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌ను సిఎం రేవంత్‌రెడ్డి పరిశీలించారు. అక్కడి నుంచే రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్టళ్లు, గురుకులాల్లో కామన్ డైట్ ప్లాన్ ప్రారంభించారు. అనంతరం, విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఇక నుంచి ప్రతినెల 10న గురుకులాలు, హాస్టల్స్ బకాయిల చెల్లింపు జరుపుతామని ముఖ్యమంత్రి ప్రకటించారు. గ్రీన్‌ఛానల్ ద్వారా నేరుగా అకౌంట్లలో జమ చేస్తామన్నారు. ఇకపై ప్రతినెలా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, మంత్రులు గురుకులాలు, హాస్టల్స్‌ను విధిగా పరిశీలిస్తారని సిఎం స్పష్టం చేశారు. గురుకులాలు, సంక్షేమ హాస్టల్స్‌కు ఉచిత విద్యుత్ అందించాలని నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి తెలిపారు. అలాగే, విద్యార్థుల్లో స్కిల్స్ కోసం టాటాగ్రూప్‌తో ఒప్పందం కుదుర్చుకున్నామని, ఇందులో భాగంగానే 75 ఐటిఐలను ఎటిసిలుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామని సిఎం ప్రకటించారు. ఎటిసిలో చేరితే ఉద్యోగం వస్తుందనే నమ్మకం కల్పిస్తామని సిఎం రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు.

**మెస్ మేనేజ్‌మెంట్ కమిటీలు**

విద్యార్థులతో మెస్ మేనేజ్‌మెంట్ కమిటీలు ఏర్పాటు చేసి వారిని భాగస్వాములను చేయడం ద్వారా వారికి అవసరమైన ఆహారాన్ని వారే ఎంపిక చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రతిసారీ విద్యా సంవత్సరం ప్రారంభంలో ఏదో ఒక సమస్య రాకుండా ముందుగానే పాఠ్య పుస్తకాలు, స్కూల్ యూనిఫామ్ వంటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించామని తెలిపారు. స్కూల్ యూనిఫామ్ బాధ్యతను రాష్ట్రంలోని మహిళా సంఘాలకు అప్పగించామని, కుట్టు పనికి ఇచ్చే రుసుమును కూడా రూ.25 నుంచి రూ.75 కు పెంచాం. స్కూళ్లకు ఉచిత విద్యుత్ సౌకర్యం కల్పించాం. వారంలో రెండు మూడు రోజులు రెసిడెన్షియల్ స్కూళ్లను సందర్శించాలని ప్రజాప్రతినిధులు, అధికారులను ఆదేశించామని అన్నారు. కార్యక్రమంలో ముందుగా విద్యర్థినీలతో వాయిద్య పరికరాలతో ప్రదర్శించారు. ప్రభుత్వ పాఠశాల నుండి మెరుగైన ర్యాంకులు సాధించిన విద్యార్థినీలకు ల్యాప్ ట్యాప్‌లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత, వివిధ శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**కామన్ డైట్ ను ప్రారంభించిన మంత్రులు**

రాష్ట్రంలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారిటీ సంక్షేమ హాస్టళ్లలో ఒకే సారి కామన్ మెనూ విజయవంతంగా అమలు ప్రారంభమైంది. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి స్వయంగా రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిల్కూరులోని టిజి సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్‌లో కామన్ డైట్ ప్లాన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొనగా, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మధిర నియోజక వర్గం బోనకల్ లోని మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలలో ప్రారంభించారు. రాష్ట్ర మంత్రులు, ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, కార్పొరేషన్ ఛైర్మన్లు, గ్రంథాలయ ఛైర్మన్లు ఇతర ప్రజాప్రతినిధులు, ఐఎఎస్, ఐపిఎస్, ఐఎఫ్‌ఎస్‌లు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కామన్ డైట్‌ను ప్రారంభించారు. రాష్ట్రంలోని అన్ని గురుకులాలు, సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు, తల్లితండ్రుల సమక్షంలో కామన్ డైట్ ప్లాన్‌ను ప్రారంభించి, విద్యార్థులతో కల్సి భోజనం చేశారు. వికారాబాద్ పట్టణంలోని మైనారిటీ సంక్షేమ హాస్టల్లో రాష్ట్ర శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కామన్ డైట్‌ను ప్రారంభించారు. తిరుమలాయపాలెం మండలం మహమ్మదాపురం గ్రామంలోని తెలంగాణ గిరిజన గురుకుల పాఠశాల, కళాశాల(బాలురు)లో విద్యార్థులకు డైట్ చార్జీల పెంపు, కామన్ డైట్ మెనూను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. హైదరాబాద్ షేక్‌పేట సాంఘిక సంక్షేమ శాఖ పాఠశాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ బాయ్స్ కళాశాలలో కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంభించారు. నిర్మల్ జిల్లా ఖానాపూర్ తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో మంత్రి దనసరి అనసూయ సీతక్క ప్రారం భించారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ బాలికల రెసిడెన్షి యల్ పాఠశాలలో కామన్ డైట్ ప్లాన్‌ను మంత్రి జూపల్లి కృష్ణారావు, గణపురం మండలం, గాంధీనగర్‌లో మహా త్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ పాఠశాలలో నూతన డైట్ కార్యక్రమాన్ని మంత్రులు దామోదర రాజనర్సిం హ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు ప్రారంభించారు. సంగారెడ్డి జిల్లా హత్నూర మండల కేంద్రంలోని డాక్టర్ బిఆర్.అం బేద్కర్ సెంచరీ జూనియర్ కళాశాల ప్రభుత్వ హాస్టల్‌లో మంత్రి కొండా సురేఖ, గండుగులపల్లి ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో మంత్రి తుమ్మల నాగేశ్వ రరావు, హైదరాబాద్ జిల్లా మహేంద్ర హిల్స్ బాలికల సంక్షేమ హాస్టల్‌లో మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి కామన్ డైట్‌ను ప్రారంభించారు.

## ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

సెంట్రల్ బ్యాంకుల ఉద్యోగుల అసోసియేషన్ (టిసిసిబిఇఎ) 4వ రాష్ట్ర మహాసభలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహాసభల ప్రారంభోత్సవ కార్యక్రమానికి టిసిసిబిఇఎ అధ్యక్షులు, ఎపిటిబిఇఎఫ్ ప్రధాన కార్యదర్శి బి.ఎస్.రాంబాబు అధ్యక్షత వహించగా, తెలంగాణ రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ (టిఎస్ కాబ్) అధ్యక్షులు మార్నేని రవీందర్‌రావు, ఎఐసిబిఇఎఫ్ చైర్మన్ తపన్ కుమార్ బోస్, ప్రధాన కార్యదర్శి కె.వి.ఎస్.రవి కుమార్, ఎపిటిబిఇఎఫ్ అధ్యక్షులు రవీంద్రనాథ్, కరీంనగర్ డిసిసిబి చైర్మన్ కొండూరు రవీందర్‌రావు, నల్లగొండ డిసిసిబి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, ఎఐటియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజ్, టిసిసిబిఇఎ చైర్మన్ కె.జానర్ధన్ రావు, ప్రధాన కార్యదర్శి పి.నాగేందర్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు షేక్ అలీముద్దీన్, బి.ప్రవీణ్, ఎఐబిఇఎ రాష్ట్ర నాయకులు పి.వి.కృష్ణారావు, ఎపిసిసిబిఇఎ వైఎస్ చైర్మన్లు కె.టి.రామారావు, వి.రాధాకృష్ణ మూర్తి, టి ప్యాక్స్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి షరీఫ్, ఉప ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాస్‌రావు తదితరులు ప్రసంగించారు. సహకార బ్యాంకుల యాజమాన్యం, ఉద్యోగులు, యూనియన్లు రాజకీయాలకు అతీతంగా ఐక్యంగా పనిచేయడం ద్వారా సహకార బ్యాంకింగ్ వ్యవస్థను మరింత బోలపేతం చేసుకోవాలని ఉద్భోదించారు. సభలో కూనంనేని సాంబశివరావు ప్రసంగిస్తూ సహకార బ్యాంకుల వ్యవస్థలో రెండంచెల వ్యవస్థను అమలు చేయాలనే ఉద్యోగుల డిమాండ్ న్యాయమైనదని, దీని వల్ల వ్యవస్థాపరమైన ఖర్చులు, వడ్డీ తగ్గి ప్రధాన లబ్ధిదారులైన రైతులకు మేలు జరుగుతుందని, ఈ దిశగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేయాలని కోరారు. వ్యవసాయ రంగానికి, రైతుకు, ప్రభుత్వానికి వారధులు సహకార బ్యాంకుల ఉద్యోగులని, వారి వేతనాల్లో అసమానతలు తగదని, వారికి కూడా ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతభత్యాలు చెల్లించి పెన్షన్, హెల్త్ కార్డులు, ఇతర సదుపాయాలు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఎఐటియుసి అగ్రనేతలు రాజ్‌బహదూర్ గౌర్, కెఎల్.మహేంద్ర, ఎఐబిఇఎ నేతలు తారకేశ్వర్ చక్రవర్తి తదితర నేతల పోరాటాల ఫలితంగానే నేడు బ్యాంకు ఉద్యోగులు మెరుగైన జీతభత్యాలు, సదుపాయాలను పొందగలుగుతున్నారని, సమస్యలపై అలాంటి పోరాటాలను కొనసాగించాలని యూనియన్లకు, ఉద్యోగులకు సాంబశివరావు సూచించారు. మార్నేని రవీందర్ రావు మాట్లాడుతూ గత పదేళ్లలో సహకార వ్యవస్థ నిర్వీర్యమైందని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం సహకార బ్యాంకింగ్ వ్యవస్థను పటిష్టం చేసేందుకు చర్యలు చేపట్టిందన్నారు. దేశానికి వెన్నెముక అయిన రైతును, వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బి.ఎస్.రాంబాబు అధ్యక్షోపన్యాసం చేస్తూ సహకార బ్యాంకుల పట్ల కేంద్ర ప్రభుత్వ వివక్షత ధోరణికి వ్యతిరేకంగా, ఉద్యోగుల సర్వీస్ కండీషన్ల మెరుగుదల కోసం పోరాడాలన్నారు. బ్యాంకు లావాదేవీలను మరింతగా పెంచేందుకు ఉద్యోగులు సిద్దంగా ఉన్నారని, ఇందు కోసం వారు చేసే శ్రమకు తగిన వేతన సవరణ చేయాలని ఆయన బ్యాంకుల యాజమాన్యాన్ని కోరారు. కొండూరు రవీందర్‌రావు ప్రసంగిస్తూ సహకార బ్యాంకుల యాజమాన్యం, ఉద్యోగుల సమిష్టి కృషి వల్లనే దక్షిణాదిలో ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో సహకార బ్యాంకింగ్ వ్యవస్థ పటిష్టంగా ఉందన్నారు. దేశంలో సహకార వ్యవస్థ బలంగా ఉన్న విషయాన్ని ఐక్యరాజ్య సమితి కూడా గుర్తించి ఇక్కడ సహకార సమ్మిట్‌ను నిర్వహించడానికి ముందుకు వచ్చిందన్నారు. కుంభం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ రైతులకు సేవలందిస్తున్న సహకార బ్యాంకుల ఉద్యోగులకు పెన్షన్, హెల్త్ కార్డుల సదుపాయాన్ని కల్పించే విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామన్నారు. కె.వి.ఎస్.రవికుమార్ మాట్లాడుతూ ఇప్పటివరకు వాణిజ్య బ్యాంకుల ప్రైవేటీకరణను అమలు చేస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సహకార బ్యాంకుల ప్రైవేటీకరణ దిశగా ప్రయత్నాలు చేస్తున్నదని, ఈ చర్యలను నిరసిస్తూ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద పెత్త ఎత్తున అందోళన చేపట్టనున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే కొన్ని రాష్ట్రాలలో సహకార బ్యాంకులలో ప్రైవేటు పెట్టుబడులను ప్రొత్సహిస్తున్నదని, ఈ ప్రయత్నాలను సహిస్తే అన్ని రాష్ట్రాలకు విస్తరించే ప్రమాదముందని, ఇలాంటి చర్యలను తిప్పకొట్టాలన్నారు. ఎస్.బాలరాజ్ మాట్లాడుతూ సహకార బ్యాంకులకు ఇచ్చే రుణాలపై వడ్డీ 6 శాతం రాయితీని, ఇతర ప్రొత్సాహకాలను యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం సహకార బ్యాంకుల ఉద్యోగులు చేసే ఉద్యమాలకు ఎఐటియుసి సంపూర్ణ మద్దతును ఇస్తుందని బాలరాజ్ చెప్పారు.

## చిరుత కదలికలపై నిఘా పెట్టండి

అధికారులను ఆదేశించిన మంత్రి కొండా సురేఖ

ప్రజాపక్షం/హైదరాబాద్:దాడికి పాల్పడిన చిరుత పు లి కదలికలపై నిఘా పెట్టాలని అటవీ శాఖ అధికారుల ను అటవీ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొం డా సురేఖ అదేశించారు. శనివారం ఆదిలాబాద్ జిల్లా బజార్హత్నూర్ మండలం డెడ్రా గ్రామంలో అర్క భూం బాయి (52) అనే మహిళ పై చిరుత పులి దాడి చేసి గాయపర్చిన ఘటన పట్ల మంత్రి సురేఖ దిగ్భ్రాంత్రి వ్య క్తం చేశారు. అటవీశాఖ పిసిసిఎఫ్ డోబ్రియాల్‌తో ఫోన్ లో మాట్లాడి చిరుత దాడికి సంబంధించిన వివరాలపై ఆరా తీశారు. మహారాష్ట్రకు సరిహద్దుగా వున్న ఈ గ్రామంలో ఉదయం వ్యక్తిగత పనుల నిమిత్తం గ్రామం చివరకు వెళ్ళిన మహిళ పై చిరుత దాడి చేసినట్లు పిసిసిఎఫ్ మంత్రికి తెలిపారు. ఈ చిరుత మహారాష్ట్ర సరిహద్దు నుండి ఆదిలాబాద్ లోకి ప్రవేశించినట్లు తెలిపారు. పశువుల మంద మేత మేస్తున్న సమయంలో వాటి పై దాడి చేయబోయిన చిరుత, మహిళ కదలికల ను గుర్తించి అకస్మాత్తుగా దాడి చేసినట్లు పిసిసిఎఫ్ మంత్రి సురేఖ గారికి వివరించారు. గాయపడిన మహిళలను వెంటనే ఆదిలాబాద్ పట్టణంలోని రిమ్స్ హాస్పిటల్ కు తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు. పూర్తిగా కోలుకున్నాక డిశ్చార్జ్ చేసి ఇంటికి పంపిస్తామ ని డాక్టర్లు తెలిపినట్లు పిసిసిఎఫ్ మంత్రికి వివరించారు. ఇప్పటికే వారికి ప్రభుత్వం తరపున ఆర్థిక సాయం అందించినట్లు స్పష్టం చేశారు.

## మళ్లీ భగ్నం

(మొదటి పేజీ తరువాయి)

మాటను ఖాతరు చేయకుండా రైతులు మొండిపట్టు పట్టారు. తమను ముందుకు వెళ్లడానికి అనుమతించాలంటూ నిరసనకారులు పోలీస్ ఉన్నతాధికారులను అర్థించారు. కొన్ని మీటర్ల దూరం పాదయాత్ర ముందుకు సాగుతున్న క్రమంలో హర్యానా భద్రతా బలగాలు ఏర్పాటు చేసిన బారికేడ్ల వద్ద 101మందితో కూడిన రైతుల జాతా బృందాన్ని అడ్డుకున్నారు. 'మేము శాంతియుతంగా ముందుకు సాగాలనుకుంటున్నాం. మా గొంతుకలను నలిపివేయొద్దు. దేశంలోని సగానికి పైగా జనాభా వ్యవసాయంతో ముడిపడి ఉంది. వారి గొంతులను మీరు అణిచివేయలేరు' అని ఒక రైతు నాయకుడు బారికేడ్లకు మరోవైపున ఉండి హర్యానా అధికారులతో వాదించాడు. శాంతియుతంగా కాలినడకన పాదయాత్ర చేస్తున్నామని, అందువల్ల ముందుకు సాగేందుకు అనుమతించాలని, రైతులు, కూలీల సమస్యలను రైతులు ఆలకించాలని, శాంతియుతంగా ఢిల్లీకి వెళ్లాలని కోరుతున్నామని ఆ నాయకుడు చెప్పాడు. అంబాల సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎస్ఎస్.భోరియా మాట్లాడుతూ రైతులు ఒకవేళ ఢిల్లీలో నిరసనలు తెలపాలనుకుంటే సంబంధిత అధికారుల నుండి అనుమతులు పొందాల్సి ఉంటుంది. 'అప్పుడు మేం కూడా మీరు అక్కడకు చేరుకునేందుకు సహాయం చేస్తాం' అని ఆయన చెప్పారు.'జులై 24వ తేదీనాటి సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం మీరు నిరసనలు తెలియజేసేందుకు నిలబడి ఉన్నటువంటి శంభు సరిహద్దులో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా యథాతథ స్థితిని కొనసాగించాలని మాకు ఆదేశాలు జారీచేయబడ్డాయి' అని భోరియా చెప్పారు. 'రైతులు హింసాత్మక ధోరణిని అనుసరించకూడదు. శాంతియుతంగా ఆందోళన చేయాలి. మీ ఫిర్యాదులను పరిశీలిస్తున్నందున నిరసనలను గాంధేయ పద్ధతిని అవలంభించాలి' అని శుక్రవారంనాడు సుప్రీంకోర్టు న్యాయమూర్తులు సూర్య కాంత్, ఉజ్జల్ భుయాన్‌లతో కూడిన ధర్మాసనం రైతులు, రైతునేతలకు మార్గనిర్దేశం చేసిన విషయం తెలిసిందే. శంభు సరిహద్దు పాయింట్ నుంచి దేశ రాజధాని ఢిల్లీ వైపు కవాతు నిర్వహించేందుకు నిరసన తెలిపిన రైతులు చేస్తున్న మూడవ ప్రయత్నం ఇది. డిసెంబరు 6, డిసెంబరు 8వ తేదీలలో వారు ఇలాంటి ప్రయత్నాలు చేశారు. అయితే హర్యానాలో భద్రతా సిబ్బంది వారిని ముందుకు వెళ్లనివ్వలేదు. సంయుక్త కిసాన్ మోర్చా (నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా (కెఎంఎం) బ్యానర్ కింద రైతులు కనీస మద్దతు ధరకు న్యాయపరమైన హామీ సహా పలు డిమాండ్లపై గత కొంతకాలంగా పోరాటం సాగిస్తున్నారు.

**ఢిల్లీ పాదయాత్రను నిలిపివేసిన రైతునేతలు**

శంభు సరిహద్దు పాయింట్ వద్ద హర్యానా భద్రతా సిబ్బంది శనివారం మధ్యాహ్నం 101మందితో కూడిన రైతుల జాతా మార్చ్‌పై భాష్పవాయుగోళాలు, నీటి ఫిరంగులు ప్రయోగించిన కారణంగా కొంతమంది గాయపడటంతో శనివారం నాటి తమ ఢిల్లీ పాదయాత్రను రైతులు వాయిదా వేసుకున్నారు.పంజాబ్‌కు చెందిన సర్వన్ సింగ్ పంధేర్ విలేకరులతో మాట్లాడుతూ రెండు రైతు ఫోరమ్‌లు సైతం 'మా జాతాను వెనక్కి పిలవాలని నిర్ణయించుకున్నాయి' అని తెలిపారు. హర్యానా భద్రతా సిబ్బంది ప్రయోగించిన భాష్పవాయుగోళాలు, నీటి ఫిరంగుల ప్రయోగంలో 1718మంది రైతులు గాయపడ్డారని పంధేర్ విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. భద్రతా సిబ్బంది రబ్బరు బుల్లెట్లను ప్రయోగించారని, ఒక రైతునాయకుడు తీవ్రంగా గాయపడ్డారని రైతు నాయకుడు మంజిత్‌సింగ్ రాయ్ ఆరోపించారు. ఈరోజు జాతాను వెనక్కి పిలవాలని రెండు ఫోరమ్‌లు నిర్ణయించుకున్నాయని, సమావేశం తర్వాత తదుపరి చర్య తీసుకోబడుతుందని రాయ్ చెప్పారు.రైతులను చెదరగొట్టడానికి గతంలో రసాయనిక మిశ్రమ నీటిని ఉపయోగించేవారని, ఈ సారి ఎక్కువగా భాష్పవాయుగోళాలను ప్రయోగించారని సర్వన్‌సింగ్ పంధేర్ ఆరోపించారు. అయితే అంబాలా కాంట్‌లోని డిఎస్‌పి రజత్ గులియా ఈ ఆరోపణలను తోసిపుచ్చారు. 'రాజ్యాంగాన్ని ఆమోదించి 75ఏళ్లు అవుతున్న సందర్భంగా పార్లమెంట్‌లో చర్చ జరుగుతున్న తరుణంలో పార్లమెంట్‌లో రైతుల గొంతును ఎవ్వరూ ఎత్తడం లేదు. అయితే ఇక్కడ మా నిరసనకు ఏ రాజ్యాంగం వర్తిస్తుందో తెలుసుకోవాలనుకుంటున్నాం 101మందితో కూడిన రైతుల జాతా ఎలా దేశ శాంతిభద్రతలకు ముప్పు కలిగిస్తుంది' అని డిఎస్‌పి రజత్‌గులియా ప్రశ్నించారు.

Printed & Published on behalf of M/s Navachethana Vignana Samithi by its president **Palla Venkat Reddy,** Printed at M/s Navachethana Vignana Samithi, 12-1-493/VA, Giriprasad Bhavan, Bandlaguda (Nagole), GSI Post Hyderabad-500068, Telangana State, Published at D.No 1- 6-75, Suravaram Venkataram Reddy Bhavan, Subhashnagar, Mahabubnagar - 509001, Telangana State, RNI TELTEL /2018/76758 **Editor : Makkena Subbarao,** E-mail : editorprajapaksham@gmail.com